అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 18-4-2023
సంపుటి : 9 | సంచిక : 107 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50


సత్యపాల్ మాలిక్ ఆరోపణలపై మోడీ ప్రభుత్వం సమాధానాలివ్వాలి

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్



న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ చేసిన తీవ్రమైన ఆరోపణలపై మోడీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానమిచ్చి, తన నిజాయితీని నిరూపించుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో డిమాండ్ చేసింది. పొలిట్‌బ్యూరో సోమవారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 40మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన పుల్వామా ఘటనపై వచ్చిన ఆరోపణలు మన దేశ భద్రతకు సంబంధించినవి, చాలా తీవ్రమైనవి అని పొలిట్‌బ్యూరో పేర్కొంది. మన జాతీయ భద్రత పరిరక్షణలో లోపాలను ...5లో


ఉపాధి గొంతుపై ఉక్కుపాదం



ఉపాధి కూలీల గొంతుపై కేంద్రంలోని బీజేపీ సర్కారు ఉక్కుపాదం మోపుతున్నది. ఉపాధి హామీ చట్టానికి ఏటేటా నిధుల తగ్గింపు, ఆధార్‌తో అనుసంధానం, వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడం, సౌకర్యాలు కల్పనలో తీవ్ర జాప్యం వంటి చర్యలకు పాల్పడుతూ కూలీలకు పొమ్మనకుండానే పొగపెడుతున్నది. వారు పట్టణాలకు వలసలు పోయేలా చేసి లేబర్ ఆర్మీని సృష్టిస్తున్నది. తక్కువ వేతనాలతో కూలీలు పనులు చేసేలా చేసి కార్పొరేట్లకు లాభాలు గడించి పెడుతున్నది. తాజాగా తెలంగాణలో ఉపాధి హామీ చట్టం అమలు తీరుపై లిబ్‌టెక్ సంస్థ వెల్లడించిన నివేదిక కూడా ఇదే సత్యాన్ని ఘోషిస్తున్నది. ఈ ఏడాది ఐదు లక్షలకుపైగా జాబ్‌కార్డుల తొలగించబడ్డాయి. కూలీలు రూ.678.62 కోట్ల రూపాయలను కోల్పోయారు. దీనిని బట్టే చట్టం ఎలా నిర్వీర్యం అవుతుందో అర్థం చేసుకోవచ్చు.

నరేగాకు కేంద్రం తూట్లు..పేదోళ్లకు పాట్లు

- రాష్ట్రంలో జాబుకార్డుల తొలగింపు ఐదు లక్షలకుపైనే
- 100 రోజుల పనికాదు.. 44.5 రోజులే
- ఈ ఏడాది 17.3 లక్షల మంది పనులకు దూరం
- ఒక్క జాబ్‌కార్డుపై ఏడాది సగటు ఆదాయం రూ. 7,308
- 2020-21లో ఆ ఆదాయం రూ.8,606



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వామపక్షాల ఒత్తిడితో యూపీఏ-1 ప్రభుత్వం అనివార్యంగా గ్రామీణ పేద ప్రజలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగించేలా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. గ్రామీణ వ్యవస్థలోని ఆర్థిక వ్యత్యాసాల్లో కొంతలో కొంతైనా తగ్గించడానికి ఇది ఎంతో దోహదపడింది. వ్యవసాయ పనులు లేని కాలంలో పేదోళ్లకు కొండంత అండగా నిలిచింది. ఇది జగమెరిగిన సత్యం. కానీ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పోతున్నది. తెలంగాణపై మరీ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. మన రాష్ట్రంలో 52.8 లక్షల జాబ్‌కార్డులున్నాయి. ఈ ఏడాది ఐదు లక్షలకుపైగా జాబ్ కార్డులు(8.2 శాతం)తొలగింపబడ్డాయి. ఉపాధి హామీ చట్టం మొదలైనప్పటి నుంచి కార్డులను ఇంత పెద్ద సంఖ్యలో తొలగించడం ఇదే తొలిసారి. 2018-19లో 16వేల కార్డుల తొలగింపే ఇప్పటిదాకా అత్యధికం. ఈ ఏడాది తొలగించిన కార్మికుల సంఖ్య కూడా ఎక్కువే. 17.3 లక్షల మంది కార్మికులను పనులకు దూరం చేసింది. అదే సమయంలో పని కావాలంటూ కొత్తగా చేరింది 1.8 లక్షల మంది కార్మికులే. యావరేజీగా 14.8 శాతం కూలీలు పనులకు దూరం అయ్యారు. జాతీయ సగటు 13.2 శాతం మాత్రమే. ఈ తొలగింపు జాతీయ సమస్యగా ముందుకొచ్చింది. సంగారెడ్డి జిల్లాలో అత్యధిక కూలీలు, జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యల్పంగా పనులకు దూరం అయ్యారు. ఏప్రిల్ 2022 మార్చి 2023 వరకు చూస్తే అన్ని నెలల్లో ఒకలా పనులు దొరకలేదు. రాష్ట్రంలో వ్యవసాయ సీజన్‌లో కాకుండా మిగతా ...5లో

నష్టపోతున్నది ఎస్సీ, ఎస్టీలే ఎక్కువ

పనిదినాలు కోల్పోయిన వారిలో ఎక్కువగా షెడ్యూల్డ్ తెగలే ఉన్నాయి. రాష్ట్రంలో ఎస్టీలకు 2020-21లో 320.64 లక్షల వ్యక్తిగత పనిదినాలు లభించగా..ఆ సంఖ్య ఈ ఏడాదికి 245.02 లక్షలకు తగ్గింది. అంటే 18.7 శాతం పనిదినాలు తగ్గాయి. ఎస్సీలు 2020-21లో 356.97 లక్షల వ్యక్తిగత పనిదినాలు పొందగా..2022-23కి వచ్చేసరికి ఆ సంఖ్య 265.69 లక్షల వ్యక్తిగత పనిదినాలకు పడిపోయింది. సగటున 17.5 పనిదినాలు తగ్గాయి.

ఆధార్ అనుసంధానంతో ఆగమాగం

జనవరిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను తీసుకొచ్చింది. ఇందులో నమోదుకు మార్చి 31కి డెడ్‌లైన్ పెట్టింది. దీనివల్ల 9.2 శాతం కూలీలు ఉపాధి హామీ పనులకు అనర్హులయ్యారు. ఇప్పటిదాకా 59.5 లక్షల మంది యాక్టివ్ వర్కర్లుఉండగా 54 లక్షల మందే ఆధార్ లింకు చేసుకున్నారు. 1.05 కోట్ల రిజష్టర్ వర్కర్ల ఆధారంగా చూస్తే 42.8 లక్షల మంది (40.8 శాతం) అర్హత కోల్పోతున్నారు. జిల్లాల వారీగా అనర్హత పొందిన వారిలో ములుగు, రంగారెడ్డి జిల్లాలు ముందువరుసలో ఉన్నాయి.

బీజేపీ నేతల ద్వేషపూరిత ప్రసంగాలపై

సుప్రీం నోటీసులు

సీపీఐ(ఎం) నేతలు బృందాకరత్, కెఎం తివారీ పిటిషన్‌పై న్యాయస్థానం జోక్యం

- మూడు వారాల్లో స్పందించాలని ఆదేశం



న్యూఢిల్లీ : తీవ్ర ద్వేషపూరిత ప్రసంగాలు చేసిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్, సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ కమిషనర్ ఆఫ్ పోలీసు, ఢిల్లీ ప్రభుత్వంతో పాటు ప్రతివాదులందరికీ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో స్పందన తెలియజేయాలని పేర్కొంది. 2020 ఈశాన్య ఢిల్లీ అల్లర్లకు ముందు బీజేపీ నేతలు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, ఎంపీ పర్వేశ్ వర్మ తదితరులు చేసిన విద్వేషపూరిత ప్రసంగాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బృందాకరత్, కెఎం తివారీ దాఖలు చేయగా, ఆ పిటిషన్‌ను తిరస్కరించిన జూన్ 2022 నాటి ఢిల్లీ హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా 'దేశానికి ద్రోహం చేసిన వారిని కాల్చండి' అని అనురాగ్ ఠాకూర్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యను జస్టిస్ కెఎం జోసెఫ్ హైలైట్ చేశారు. తీవ్రమైన నేరం జరిగిందని పోలీసులు విశ్వసిస్తే కేసు పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ కెఎం జోసెఫ్ అన్నారు. లలితకుమారి కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో ఈ విషయం స్పష్టం చేసినట్టు గుర్తు చేశారు. కేసు దాఖలు చేసి ఉంటే ప్రాథమిక దర్యాప్తును ఏడు రోజుల్లోగా పూర్తి చేయాలని కూడా జస్టిస్ జోసెఫ్ సూచించారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందస్తు అనుమతి అవసరమని మేజిస్ట్రేట్ చేసిన తీర్మానం ప్రాథమికంగా తప్పు అని జస్టిస్ జోసెఫ్ అన్నారు. కేసు నమోదు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)కు రెండుసార్లు లేఖ రాశామని బృందా కరత్ ...5లో

సంక్షోభంలో మణిపూర్ సర్కార్

హస్తినకు చేరిన బీజేపీ రెబల్ ఎమ్మెల్యేలు


ఎన్.బీరేన్ సింగ్

న్యూఢిల్లీ : మణిపూర్‌లో ఎన్.బీరేన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం సంక్షోభంలో పడింది. సుమారు 10-12 మంది పార్టీ ఎమ్మెల్యేలు రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. ముఖ్యమంత్రిని మార్చాలని లేదా కనీసం రాష్ట్ర కేబినెట్‌లో మార్పులు చేయాలని వారు పార్టీ అధినాయకత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అసమ్మతి ఎమ్మెల్యేలలో కుకీ తెగకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు.

కుకీ తెగకు చెందిన తిరుగుబాటుదారులపై పోలీసు చర్యను నిలిపివేస్తూ 2008లో అప్పటి ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదిరింది. అయితే బీరేందర్ సింగ్ ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని గత నెలలో రద్దు చేసింది. దీనిపై కుకీ తెగకు చెందిన స్థానికులు ఆగ్రహంతో ఉన్నారు. తమపై పోలీసులు ఉక్కుపాదం మోపడం వల్ల ప్రతి రోజూ ఇబ్బందులు పడుతూనే ఉన్నామని వారు తమ తెగకు చెందిన ఎమ్మెల్యేల దృష్టికి తెచ్చారు. 'ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా కారణంగా మణిపూర్‌లో, ఈశాన్య ప్రాంతంలో బీజేపీ బలపడింది. అయితే ఇప్పుడు బీజేపీ రాష్ట్ర నాయకత్వం వల్ల మేము ఇబ్బందులు పడుతున్నాం. ఇక్కడి నాయకత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ...5లో

తెలంగాణ చారిత్రక ప్రాశస్త్యం గొప్పది

- సీఎం కేసీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

చారిత్రక వారసత్వ సంపద తెలంగాణ నేల స్వంతమనీ, ఈ గడ్డకున్న ప్రాచీనత, ప్రాశస్త్యాన్ని ప్రపంచం గుర్తించిందని సీఎం కే చంద్రశేఖర్‌రావు అన్నారు. 'వరల్డ్ హెరిటేజ్ డే' సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికున్న ...2లో

తెలంగాణకు 13 జాతీయ అవార్డులు

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు

- 11 గ్రామ పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు అవార్డులు
- అన్నీ తెలంగాణకే వచ్చే స్థాయిలో మన పల్లెలు : మంత్రి ఎర్రబెల్లి

న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 13 జాతీయ అవార్డులు దక్కాయి. 11 గ్రామ పంచాయితీలు, ఒక మండల పరిషత్, ఒక జిల్లా పరిషత్‌లు ఈ అవార్డులను అందుకున్నాయి. సోమవారం నాడిక్కడ విజ్ఞాన్ భవన్‌లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ 'పంచాయితీల ప్రోత్సాహం పై జాతీయ సదస్సు అవార్డుల ప్రదానోత్సవం' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా ...5లో

సీఎం కేసీఆర్ హర్షం

వివరాలు 5లో..



ఆరు గంటల పాటు లీకేజ్ విచారణ

- చంచల్‌గూడ జైలులో ప్రవీణ్, రాజశేఖర్‌లను విచారించిన ఈడీ



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం రేపిన టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులైన ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డిలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు చంచల్‌గూడ జైలులో విచారించారు. ఈ ఇద్దరిని రెండ్రోజుల పాటు చంచల్‌గూడ జైలులో విచారించడానికి నాంపల్లి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో నలుగురు అధికారులతో కూడిన దర్యాప్తు బృందం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో చంచల్‌గూడ జైలుకు చేరుకొని విచారణను ప్రారంభించింది. ఈ సందర్భంగా కోర్టు ఆదేశాల మేరకు ఈ ఇద్దరు నిందితులను విచారించడానికి చంచల్ గూడ జైలులోనే ప్రత్యేక ...5లో

ఆధార్‌తో ఆస్తుల అనుసంధానంపై మీ వైఖరేంటి?

కేంద్రాన్ని ప్రశ్నించిన ఢిల్లీ హైకోర్టు




న్యూఢిల్లీ : పౌరుల స్థిర, చరాస్తులకు సంబంధించిన దస్త్రాలను ఆధార్‌తో అనుసంధానంపై మీ వైఖరేమిటో తెలియచేయాలని కేంద్రాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ, జస్టిస్ యశ్వంత్ వర్మలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ విషయంలో నాలుగు వారాల్లో ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్ర ఆర్థిక, న్యాయ, గృహ-పట్టణ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి శాఖలకు ఆదేశాలు జారీచేసింది. స్థిర, చరాస్తులకు దస్త్రాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలనుకోవడం మంచి అంశమని హైకోర్టు అభిప్రాయప డింది. అవినీతి, నల్లధనం, బినామీ చెల్లింపులను అరికట్టేందుకు ఆధార్‌తో అనుసంధానం చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. అవినీతిని కట్టడి చేయడంతోపాటు బినామీ ఆస్తులను జప్తు చేయడం ప్రభుత్వం ...5లో

మహిళలకే పెద్దపీట..

2,876లో 2,300 కొలువులు వారికే

- జనరల్ కోటాలో 576 పోస్టులు
- గురుకుల జేఎల్, డీఎల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ షురూ
  తుదిగడువు మే 17
- ఆగస్టులో రాతపరీక్షలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు సోమవారం గురుకుల విద్యాలయాల్లో జూనియర్ లెక్చరర్ (జేఎల్), డిగ్రీ లెక్చరర్ (డీఎల్), ఫిజికల్ డైరెక్టర్ (పీడీ), లైబ్రేరియన్ విభాగాల్లో 2,876 పోస్టుల భర్తీకి రెండు నోటిఫికేషన్లను విడుదల చేసింది. వాటిలో మహిళలకే పెద్దపీట వేసింది. మొత్తం గురుకుల జూనియర్, డిగ్రీ కాలేజీల్లో ప్రకటించిన 2,876 కొలువుల్లో వారికే 2,300 (80 శాతం) పోస్టులు కేటాయించడం గమనార్హం. జనరల్ కోటాలో కేవలం 576 (20 శాతం) పోస్టులే ఉన్నాయి. 2008 జేఎల్ పోస్టుల భర్తీకి విడుదల చేసిన నోటిఫికేషన్‌లో మహిళలకే 1,540 కొలువులున్నాయి. అంటే జనరల్ కోటాలో 108 మాత్రమే ఉన్నాయి. 868 డీఎల్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో 760 పోస్టులు మహిళలకే ఉన్నాయి. ఇందులో జనరల్ కోటాలో 108 పోస్టులున్నాయి.

ఈ రెండు నోటిఫికేషన్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సోమవారం నుంచే ప్రారంభమైంది. వాటి సమర్పణకు తుదిగడువు వచ్చేనెల 17వ తేదీ వరకు ఉన్నది. ఆగస్టులో రాతపరీక్షలను నిర్వహించేందుకు తెలంగాణ గురుకుల విద్యాలయాల నియామక బోర్డు ప్రణాళిక రూపొందించింది. ఆ పరీక్షల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్టు వివరించింది. దరఖాస్తు చేసిన అభ్యర్థుల హాల్‌టికెట్లను పరీక్షల నిర్వహణకు వారం రోజుల ముందు వెబ్‌సైట్ అందుబాటులో ఉంచనున్నట్టు బోర్డు వెల్లడించింది. అభ్యర్థులు వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)ను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం నియామక బోర్డు ఈనెల 12 నుంచే ఓటీఆర్‌ను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చింది. అయితే గురుకుల విద్యాలయాల్లో 9,231 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ...2లో



ఐకేపీ వీఓఏల సమ్మె

వేతనం పెంచాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్



నవతెలంగాణ- విలేకరులు

సమస్యలు పరిష్కరించాలని.. వేతనాలు పెంచాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో వీఓఏలు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారు. క్షేత్రస్థాయిలో రోజంతా కష్టపడి పనిచేస్తున్న తమకు రూ.3900 వేతనం ఇవ్వటం దారుణమని, దీంతో కుటుంబం ఎలా గడుస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 20 ఏండ్ల నుంచి గొడ్డు చాకిరీ చేస్తున్న తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్, వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి సిరిశెట్టి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. కౌటాల, పెంచికల్‌పేట్ మండల కేంద్రాల్లోనూ వీఓఏలు సమ్మెలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట.. వీఓఏలు దర్నా చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ...5లో

మహిళలకే పెద్దపీట..

(మొదటిపేజీ తరువాయి)

2,876 పోస్టుల భర్తీకి మరో రెండు నోటిఫికేషన్లను పూర్తిస్థాయి వివరాలతో విడుదల చేసింది. ఇక మిగతా 6,355 పోస్టులకు ఈ నెల 24, 28 తేదీల్లో మరో నోటిఫికేషన్ విడుదల కానుంది.

గురుకుల డిగ్రీ కాలేజీల్లో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు

సబ్జెక్టు	ఎస్సీ	ఎస్టీ	బీసీ	మొత్తం
తెలుగు	07	24	24	55
ఇంగ్లీషు	18	25	26	69
గణితం	11	15	36	62
స్టాటిస్టిక్స్	29	04	25	58
ఫిజిక్స్	05	21	20	46
కెమిస్ట్రీ	08	33	28	69
బోటనీ	07	18	13	38
జువాలజీ	19	23	16	58
కంప్యూటర్ సైన్స్	11	39	49	99
జియోలజీ	0	0	06	06
బయో కెమిస్ట్రీ	0	0	02	02
హిస్టరీ	05	09	14	28
ఎకనామిక్స్	02	07	16	25
పొలిటికల్ సైన్స్	07	06	14	27
కామర్స్	22	17	54	93
జర్నలిజం	01	01	0	02
సైకాలజీ	01	0	05	06
మైక్రో బయోలజీ	0	11	06	17
పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్	0	03	11	14
ఫిజికల్ డైరెక్టర్	12	15	12	39
లైబ్రేరియన్	09	15	12	36
మొత్తం	174	287	407	868

గురుకుల జూనియర్ కాలేజీల్లో భర్తీ చేసే పోస్టుల వివరాలు

సబ్జెక్టు	ఎస్సీ	ఎస్టీ	బీసీ	మైనార్టీ	మొత్తం
తెలుగు	38	25	104	58	225
హిందీ	0	0	20	0	20
ఉర్దూ	0	0	0	50	50
ఇంగ్లీష్	40	26	111	53	230
గణితం	36	28	216	44	324
ఫిజిక్స్	34	27	110	34	205
కెమిస్ట్రీ	35	28	109	35	207
బోటనీ	35	29	107	33	204
జువాలజీ	35	23	108	33	199
హిస్టరీ	0	05	02	0	07
ఎకనామిక్స్	0	12	51	19	87
కామర్స్	0	14	54	19	87
సివిక్స్	0	5	53	16	84
ఫిజికల్ డైరెక్టర్	0	11	23	0	34
లైబ్రేరియన్	0	48	02	0	50
మొత్తం	253	291	1070	394	2008

గురుకులాల వారీగా పోస్టులు

గురుకులం	డీఎల్, పీడీ, లైబ్రేరియన్	జేఎల్, పీడీ లైబ్రేరియన్
బీసీ	407	1,070
ఎస్సీ	174	253
ఎస్టీ	287	291
మైనార్టీ	-	394
మొత్తం	868	2008

కడప ఎంపీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నేడు వాదనలు

నవతెలంగాణ - హైదరాబాద్

వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తాము విచారణ జరుపుతున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఆయన్ను విచారణ చేయాలని రాష్ట్ర హైకోర్టు సీబీఐకి ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం జస్టిస్ సురేందర్ ఎదుట అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. మంగళవారం కూడా వాదనలు జరగనున్నాయి.

పెరిగిన రైల్వే ప్రయాణికులు

- ద.మ.రైల్వే స్థూల ఆదాయం రూ.18973.14 కోట్లు
- 2024 జనవరి నాటికి ఎమ్ఎమ్‌టీస్ రెండోదశ పూర్తి
- సరుకు రవాణాలోనూ రికార్డు : 2022-23 వార్షిక నివేదిక వెల్లడించిన జీఎమ్ అరుణ్‌కుమార్‌జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైళ్లలో ప్రయాణించే ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 12.70 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించగా, 2022-23లో వీరి సంఖ్య 25.50 కోట్లకు పెరిగింది. ఈ విషయాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సోమవారంనాడిక్కడి రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే సాధించిన ఆర్థిక, సాంకేతిక, సామర్థ్య పురోగతిని ఆయన వివరించారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో (2022-23) రూ.18,973.14 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేశామన్నారు. 2018-19లో ఈ ఆదాయం రూ.15,708.88 కోట్లు కాగా, 2021-22లో రూ. 14,266 కోట్లుగా నమోదైందన్నారు. గతేడాది 131.854 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ. 13,051.10 కోట్ల ఆదాయాన్ని గడించారు. కోవిడ్ తర్వాత ప్రయాణీకుల రైళ్ల విభాగంలో వందశాతం మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి ప్రవేశపెట్టినట్టు తెలిపారు. రైల్వే ప్రయాణీకుల నుంచి టిక్కెట్ల ఆదాయం 2022-23లో రూ. 5,140.70 కోట్లు వచ్చింది. 2018-19లో ఈ ఆదాయం రూ. 4,089.78 కోట్లు. అలాగే ఎమ్ఎమ్‌టీఎస్ రెండోదశ పనులు 2024 జనవరి నాటికి పూర్తవుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.1,169 కోట్లు కాగా, దానిలో రాష్ట్ర వాటా రూ.779 కోట్లు, కేంద్రం వాటా రూ.390 కోట్లు ఉందన్నారు. దీనిలో రాష్ట్రవాటా కింద రూ.379 కోట్లు అందాయని వివరించారు. రైలు ప్రయాణీకులు విచారణ, ఇతర సమాచారాల కోసం 139 యూనివర్సల్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలనీ, ఆన్‌లైన్లలోని నెంబర్లకు ఫోన్లు చేసి మోసపోవద్దని హెచ్చరించారు. అలాగే నడుస్తున్న రైళ్లపై రాళ్లు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే నిందితులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి జైళ్లకు పంపుతామన్నారు. రైలు నెట్‌వర్క్ ట్రాక్‌ను 384.42 కి.మీ., జోడించినట్టు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 50.015 కి.మీల కొత్త లైన్లు, 151.486 కి.మీ డబుల్ లైన్లు, 182.915 కి.మీ మూడో లైన్లు రైలు నెట్‌వర్క్ పనులు పూర్తిచేశామని తెలిపారు. 1,016.9 కి.మీ., విద్యుద్దీకరణ చేశామన్నారు. ప్రస్తుతం జోన్ పరిధిలో 1,743.42 రూట్లలో రైలు వేగం 130 కి.మీ.గా ట్రాక్స్‌ను అప్‌గ్రేడ్ చేశామన్నారు. 66 ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లను ప్రారంభించామన్నారు. 2022-23లో ఎలాంటి రైలు ప్రమాదాలు జరగలేదని తెలిపారు. సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ఆర్ ధనుంజయులు , ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ బీ నాగ్య, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కేఆర్కే రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (కన్‌స్ట్రక్షన్) నీరజ్ అగర్వాల్, ప్రిన్సిపాల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పీడీ మిశ్రా, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సీహెచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ చారిత్రక ప్రాశస్త్యం గొప్పది

- సీఎం కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

చారిత్రక ప్రాశస్త్యాన్ని ఆయన స్మరించుకున్నారు. శాతవాహన వంశం నుంచి అసఫ్ జాహీల వరకు సాగిన పాలన తెలంగాణను సుసంపన్నం చేశాయ న్నారు. ఇక్కడి వైవిధ్యభరితమైన నిర్మాణ శైలులు, శిల్పకళలు, ఆయుధాలు, ఆభరణాలు, గుహ చిత్రలేఖనాలు, బొమ్మలు, కట్టడాలు, సంస్కృతీ, సంప్రదా యాలు, ఆచారాలు, భాష, యాసలు, సాహిత్యం, కళలు వారసత్వ సంపదకు ఆలవాలమని వివరించారు. 45 వేల ఏండ్ల క్రితమే తెలంగాణ నేలమీద మానవ సంచారం సాగిందనడానికి నేటి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాలోని పాండవుల గుట్టలో లభ్యమైన ప్రాచీనమానవుని పెయింటింగ్స్ నిదర్శనమని స్పష్టంచేశారు. జైన బౌద్ధ ఆరామాలు, రామప్ప దేవాలయం, వేయిస్తంభాల గుడి, ఓరుగల్లు కోట, భువనగిరి కోట, గోల్కొండ కోట, పాండవుల గుట్ట, పద్మాక్షి గుట్ట, మెదక్ చర్చి, మక్కా మసీదు, చార్మినార్ వంటి ఎన్నో గొప్ప కట్టడాలు, సహజ నిర్మాణాలు తెలంగాణ చారిత్రక, వారసత్వ వైభవాన్ని, వైవిధ్యతను, ప్రత్యేకతను చాటుతున్నాయని తెలిపారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని ప్రసిద్ధ రామప్ప దేవాల యాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేర్చడం తెలంగాణ ప్రజలకు, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాచీన ప్రాంతాల స్థల వివరాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత వారసత్వ సంపదల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. తెలంగాణ చరిత్రను కాపాడుకోవడంలో చైతన్యవంతమైన యువత భాగస్వామ్యం మరింతగా పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

విశిష్టవ్యక్తి బాబాసాహెబ్

- ద.మ.రైల్వేలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారతదేశ చరిత్రలో విశిష్టమైన వ్యక్తుల్లో బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒకరని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. సోమవారం రైల్ నిలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆ కార్యక్రమంలో జైన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త అని కొనియాడారు. విద్య, దాని పరివర్తన శక్తిపై ఆయనకు దృఢ విశ్వాసం ఉండేద న్నారు. కులమత విభజనలను అధిగమించి రాజ్యాంగం ద్వారా దేశాన్ని ఒకే గొడుగు కిందికి తెచ్చేందుకు ఆయన విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జనరల్ మేనేజర్ ఆర్. ధనుంజయులు, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ రాజీవ్ కిషోర్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సీహెచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్

- కేంద్ర సమాచారశాఖ మంత్రి దేవుసిన్ జెసింగ్‌భాయ్ చౌహాన్
- స్పెషల్‌పోస్టల్ కవర్ విడుదల



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందనికేంద్ర సమాచారశాఖ మంత్రి దేవుసిన్ జెసింగ్‌భాయ్ చౌహాన్ తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలోని నందిగామ మండలం కన్హా శాంతివనంలో పద్మభూషన్ అవార్డు గ్రహీత, రామచంద్రామిషన్ అధ్యక్షులు కమలేష్ డి పాటిల్‌తో కలిసి చౌహాన్ 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్' స్పెషల్ కవర్‌ను సోమవారం విడుదల చేశారు.

కన్హా శాంతి వనం గ్రామంలోని సబ్‌పోస్టు ఆఫీసు కు చెందిన 10 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్' పథకం దేశంలోని 1,57 లక్షల పోస్టు ఆఫీసుల్లో అందుబాటులో ఉందని అన్నారు. ఈ పథకంలో రెండేండ్లలో పూర్తవుతుందని, రూ.2లక్షల వరకు అవకాశముందని, 7.5శాతం వడ్డీ చెల్లించబడుతుందని వివరించారు. రామచంద్రా మిషన్ అధ్యక్షులు కమలేష్ డి పాటిల్ మాట్లాడుతూ తమ మిషన్‌లో వితంతువుల కోసం 'దివ్య జనని' కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తల్లి దండ్రులను ఎలా చూసుకోవాలి? పిల్లలను ఎలా పెంచాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ కె.ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్' పథకానికి 1.74 కోట్ల మంది బాలికలు, మహిళలు అర్హులుగా ఉన్నారని తెలిపారు. జూన్ వరకు ప్రతి మేజర్ పోస్టు ఆఫీసులో 200 ఖాతాలు, ఒక్కో బ్రాంచ్ పోస్టు ఆఫీసులో40 ఖాతాలను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ పోస్టు మాస్టర్ జనరల్ డాక్టర్. పి.విద్యాసాగర్‌రెడ్డి, హెడ్ క్వార్టర్ పోస్టు మాస్టర్ జనరల్ టీఎం.శ్రీలత, హెడ్ క్వార్టర్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ కేవి.దేవ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెలలో ఆర్టీసీలోకి ఎలక్ట్రిక్ బస్సులు

- మొత్తం 1,550 బస్సులు
- తొలివిడతలో హైదరాబాద్-విజయవాడ మధ్య 50 బస్సులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీలోకి గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిలో దశల వారీగా 1,550 ఎలక్ట్రిక్ బస్సుల్ని ప్రవేశపెడుతున్నట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వీటిలో తొలివిడతగా మే నెలలో 50 ఎలక్ట్రిక్ బస్సుల్ని హైదరాబాద్-విజయవాడ మధ్య నడుపుతామని చెప్పారు. సోమవారంనాడాయన బస్‌భవన్‌లో కొత్త ఎలక్ట్రిక్ ఏసీ నమూనా బస్సును పరిశీలించారు. బస్సు లోపల కొన్ని మార్పులు చేయాలని నిర్మాణ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితం, కాలుష్య నివారణతో పాటు ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించేందుకు ఈ బస్సులను వాడకంలోకి తీసుకురాబోతున్నామని చెప్పారు. సౌకర్యాల విషయంలో రాజీ పడబోమన్నారు. ఈ బస్సులకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎస్‌ఆర్టీసీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్)కు 550 ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆర్డర్ ఇచ్చింది. అందులో 500 బస్సులను హైదరాబాద్ సిటీలో, 50 బస్సులు విజయవాడ మార్గంలో తిప్పనుంది. ఇవి కాకుండా అశోక్ లేల్యాండ్, జీబీఎం సంస్థల నుంచి మరో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నట్టు సజ్జనార్ తెలిపారు. 12 మీటర్ల పొడవుండే ఎలక్ట్రిక్ ఏసీ బస్సులో 41 సీట్ల సామర్థ్యం ఉంటుంది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 325 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. బస్సులో ప్రతి సీటు వద్ద మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు రీడింగ్ ల్యాంప్ ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టం, ప్రతి సీటు వద్ద పానిక్ బటన్ సదుపాయం



కల్పించారు. వాటిని టీఎస్‌ఆర్టీసీ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు. ప్రతి బస్సులో మూడు సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. వీటిలో నెలరోజుల వరకు రికార్డింగ్ బ్యాకప్ ఉంటుంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు, వెనుక ఎల్‌ఈడీ బోర్డులుంటాయి. అందులో గమ్యస్థానాల వివరాలు కనిపిస్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్) ఏర్పాటు చేస్తారు. అలాగే ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం కూడా బస్సుల్లో ఉంటుంది. కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో) డాక్టర్ వీ రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వినోద్‌కుమార్, మునిశేఖర్, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ (సీఎంఈ) రఘునాథరావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (సీటీఎం) జీవన్ ప్రసాద్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఏజీఎంలు వేణుగోపాల్‌రావు, ఆనంద్ బసోలి తదితరులు పాల్గొన్నారు.

బదిలీల కేసుపై ముందస్తు విచారణ కోరనున్న ప్రభుత్వం

యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీకి విద్యాశాఖ కార్యదర్శి హామీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ బదిలీల కేసుకు సంబంధించి ముందస్తు విచారణను రాష్ట్ర ప్రభుత్వం కోరనున్నట్టు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను సోమవారం హైదరాబాద్‌లో యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, ఎం రవీందర్, బి రామకృష్ణ కలిసి పదోన్నతులు, బదిలీల కోర్టు కేస్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా మౌఖిక ప్రాతినిధ్యం చేస్తూ స్టేను వెకేట్ చేయించడంలో ప్రభుత్వ పక్షాన ప్రయత్నం చేయాలని, ఇంకా కోర్టులో ప్రభుత్వ వాదనలు సమర్థవంతంగా చేసేటట్టు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ ఇంకా తీర్పులో జాప్యమైతే కనీసం పదోన్నతులు ఇవ్వడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని వారు సూచించారు. దానికి విద్యాశాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో ముందస్తు విచారణ కోసం హైకోర్టులో అప్పీల్ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఆ మేరకు ముసాయిదా పత్రం కూడా సిద్ధం చేశామన్నారని తెలిపారు.

ఇంకా వివిధ అప్పీళ్ల గురించి తాము ప్రస్తావించగా, ఆశా వహుల పరస్పర బదిలీలు, పదోన్నతులు ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ పూర్తయ్యాకే చేస్తామన్నారని వివరించారు. మోడల్ స్కూళ్ల కామన్ సీనియార్టీని వారు విధుల్లో చేరిన తేదీని బట్టి నిర్ణయిస్తామని, కేజీబీవీలలో పనిచేస్తున్న పీఈటీల వేతనాలను మిగతా సీఆర్టీల వేతనాలతో సమానంగా వేసవి సెలవుల్లో పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు.

తిరుపతి, షిరిడీ ప్రాంతాలకు టూరిజం బస్సులు

జెండా ఊపి ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో పర్యాటకుల సౌలభ్యం కోసం హైదరాబాద్-తిరుపతి-తిరుమల, హైదరాబాద్-షిరిడీల మధ్య నూతనంగా కొనుగోలు చేసిన ఏసీ స్లీపర్ కోచ్ బస్సులను టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కార్యాలయం ప్రాంగణం నుంచి ఈ బస్సులు బయలు దేరాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం ఎండీ మనోహర్, ఇండియా టూరిజం రీజినల్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, ఓఎస్‌డీ సత్యనారాయణ, రాజలింగం, మల్లికార్జునరాజు, శాంతి, జ్యోతి, ఇబ్రహీం, నాథన్, బాలకష్ణ, రవి నాయక్, నరసింహారావు, సమ్మయ్య, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి మే 1 వరకు

అమరుల సంస్మరణ వారోత్సవాలు

- ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల 24 నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు ప్రజా ఉద్యమ క్షేత్రంలో నేలకొరిగిన అమరుల సంస్మరణ వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంజాబ్‌లోని చండీఘర్‌లో ఈనెల 13 నుంచి ప్రారంభమైన ఎంసీపీఐ(యూ) జాతీయ కమిటీ సమావేశాలు శనివారం ముగిశాయని తెలిపారు. మేడేను ఫాసిజానికి వ్యతిరేకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. వచ్చేనెల తొమ్మిదో తేదీన వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ భీంరెడ్డి నరసింహారెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించామని వివరించారు. మార్క్సిజం, లెనినిజం పునాదిగా భారతదేశంలో ఉన్న ఫ్యూడల్ భూస్వామ్య పెత్తందారీ మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. బుద్ధుడు, పూలే, పెరియార్, సాహుమహరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, నేతాజీ, అల్లూరి వంటి సామాజిక సంస్కర్తలు, విప్లవవీరులందరినీ ఐకాన్‌లుగా గుర్తించాలని, వారి సమిష్టి సిద్ధాంతం ఆచరణలో కొనసాగాలని చారిత్రాత్మక చండీఘడ్ డిక్లరేషన్‌ను ప్రకటించామని వివరించారు. రానున్న కాలంలో బలమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రత్యామ్నాయం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

సంపాదకీయం

'సిగ్గు'కే సిగ్గేసింది!


కొన్నిసార్లు మాటల్ని చూసో, వినో మాటలు కూడా సిగ్గుపడుతూంటాయి. ఆ కోవలోవే మొన్న సంజయుని నోట జాలువారిన కంపుతుంపర్లు! ఆయన అంత "ఆవేదన" చెందడానికి కారణం... "రాజ్యాంగాన్ని తిరగరాస్తా"అన్న వ్యక్తి అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం ఏమిటి? దళిత ద్రోహికి ఇదితగునా? ధర్నా చౌక్ ఎత్తేసి ప్రజాస్వామ్యాన్ని

> కేసీఆర్ ఎన్నికల కోసమే అంబేద్కర్ నామస్మరణ చేస్తున్నాడని బండి సంజయ్ చెప్పేది కాసేపు నిజమేననుకుందాం. ఆ పని మీరూ చేయొచ్చుగా! సామాజిక వ్యవస్థనంతా ధ్వంసం చేసి అంబేద్కర్ విగ్రహాలకు దండలేస్తే చెల్లుబాటు కాదు కాషాయనేతలారా! కీలక పరిశ్రమలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాలన్న అంబేద్కర్ విధానాన్ని తలకిందులుగా అమలు చేస్తున్న బీజేపీ, పోరాడి సాధించుకున్న తెలుగు ప్రజల గౌరవాన్ని, విశాఖ ఉక్కును అదానీ పరం చేసే ప్రయత్నాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి?

ఖూనీ చేసిన కేసీఆర్ ఈ డప్పుకొట్టుకొనుడేంది? వంటి చొప్పదంటు ప్రశ్నలు చాలానే సంధించారు.

బీఆర్ఎస్, బీజేపీల మాటల యుద్ధం అవతలికి వంగి చూస్తే కనపడే విషయాలు కొన్నే! లోపలికి తొంగి చూస్తే మరెన్నో వివరాలు గోచరమవుతాయి. ఇన్నేళ్లుగా అంబేద్కర్ ఊసెత్తని కేసీఆర్ హఠాత్తుగా ఎన్నికలొస్తున్నాయని విగ్రహావిష్కరణ చేశాడని సంజయుల ఆక్రోశం. 125 అడుగుల ఎత్తున విగ్రహం పెట్టాలని 2016లోనే నిర్ణయించినా ఏడేండ్లెందుకు ఆలస్యం అయిందని ప్రజాస్వామిక వాదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలేస్తున్నారు. ఇది సంజయ్‌కు పట్టదు. కేసీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాడని సంజయ్ వెళ్ళగక్కే ఆవేదన. చూడబోతే అసలు దుర్గంతా అదేననేది స్పష్టం. విగ్రహ నిర్మాణమే కాదు, దాని చుట్టూ ఏర్పాటుచేసిన ఆహ్లాదకర వాతావరణం ఆరంభ కోలాహలంతో బహుశా కాషాయ 'బండి'కి పంచరయినట్లుంది!


దయ్యాలు వేదాలు వల్లిస్తూంటే మరి మాటలు సిగ్గుపడవా?! అంబేద్కర్, ఆయన సిద్ధాంతం, ఆయన వేదాంతం కూడా కష్టజీవులందరిదీ! ఆయన్ని దళితుల ప్రతినిధి స్థాయికి 'బండి'వారు తగ్గించడం ఆయన లేకితనానికి నిదర్శనం. అది అంబేద్కర్ మూల సిద్ధాంతానికే వ్యతిరేకం. దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, వివక్ష ఆయన సిద్ధాంతానికి ఇరుసుగా నిలిచాయి. అసలిక్కడ విషయం బండిది, బీజేపీదీ, అంబేద్కర్‌ది కాదు. దళితులు, ఆదివాసీలపై దాడులు దౌర్జన్యాలు విచ్చలవిడిగా సాగుతున్నది బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే! చివరికి ప్రకృతి ఆరాధకులైన తమని 'సర్నా' మతంగా జనాభా లెక్కల్లో పేర్కొనాలనే డిమాండ్‌ను సైతం పరిగణనలోకి తీసుకోనందుకు గిరిజనులు ఉద్యమిస్తున్నారు మధ్యప్రదేశ్‌లో. కోవిడ్-19 సాకుతో 2021లో జరగాల్సిన జనగణనే అటకెక్కించింది బీజేపీ. ఓబీసీల గణన చేయాలని దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు, ఎన్‌డీఏలోని పార్టీలతో సహా డిమాండ్ చేస్తున్నా, తన హిందుత్వ ప్రయోజనాలకు అడ్డుగా నిలుస్తుందన్న ఒకే ఒక్క కారణంతో ఆరెస్సెస్ వద్దంది. బీజేపీ నిరాకరిస్తోంది. ఆ విధంగా 1881 నుండి ప్రతి పదేండ్లకూ కొనసాగుతున్న ప్రక్రియ 140 ఏండ్ల తర్వాత 2021లో బీజేపీ పుణ్యాన ఆగింది. కారణం దేశంలో కష్టజీవుల సంఖ్య తేలుతుంది. తమ వాటా అడుగుతారు. హిందుత్వ క్యాంపెయిన్‌కు తూట్లు పడతాయి. చాతుర్వర్ణ వ్యవస్థ పునరుద్ధరణ ఆకాంక్ష ఆవిరైపోతుంది.



ఇక ప్రజాస్వామ్యం కేసీఆర్ హయాంలో కొడిగట్టిపోతోందన్న బీజేపీ గురివింద నీతుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. మోడీని సవాలు చేసిన వారిని, చివరికి విమర్శించిన వారిని సైతం శంకరగిరి మాన్యాలు పట్టిస్తున్న తీరు, ఆ మూడు ఏజెన్సీలు వెంటాడి, వేధిస్తున్న తీరు దేశ ప్రజలకు నిత్య దృశ్యం. పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో నోరెత్తడానికి లేదు. పత్రికలు విమర్శించడానికి లేదు. ఎడిటర్స్ గిల్డ్ మొత్తుకున్నా సంపాదకులకు సంకెళ్ళు, విమర్శించే విలేకర్లకు 'ఉపా' చట్టం కింద శ్రీకృష్ణజన్మస్థానాలు - ఇదీ నేటి దేశ దృశ్యం. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అనే నీతి నేడు బీజేపీ పాలనలో అమలవుతోంది. రిపోర్టర్స్ వితౌట్ ఫ్రాంటియర్స్ నివేదిక ప్రకారం వాళ్ళు సర్వే చేసిన 180 దేశాల్లో భారత ర్యాంకు 150కి పడిపోయింది. 2017 నుండి ఈ దిగజారుడు కొనసాగుతోంది. భారతదేశంలో "సామాజిక ప్రజాస్వామ్యా"న్ని మాత్రమే గౌరవించాలని డాక్టర్ అంబేద్కర్ కోరారు. రాజకీయ ప్రజాస్వామ్యం విజయం సాధించాలంటే దాని పునాది సామాజిక ప్రజాస్వామ్య భావాల్లో ఉందన్నారు. నేడు హిజాబ్ ధరించవద్దని ముస్లిం బాలికలను ఆదేశించడం, హిందూ దేవాలయాల సమీపంలో ముస్లిం వ్యాపారాలను నిషేధించడం, గో రాజకీయాలు, హలాల్ అజాన్ వంటివి ప్రధానంగా ముస్లిం, దళిత ప్రజానీకాన్ని, పశువులు కాసే అనేక బీసీ వర్గాలను దెబ్బతీస్తున్నాయి. ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న అంశాలే! వీటి గురించి బీజేపీ నేతలు ఏమి సమాధానం చెపుతారు?

ఇక కేసీఆర్ ఎన్నికల కోసమే అంబేద్కర్ నామస్మరణ చేస్తున్నాడని బండి సంజయ్ చెప్పేది కాసేపు నిజమేననుకుందాం. ఆ పని మీరూ చేయొచ్చుగా! సామాజిక వ్యవస్థనంతా ధ్వంసం చేసి అంబేద్కర్ విగ్రహాలకు దండలేస్తే చెల్లుబాటు కాదు కాషాయనేతలారా! కీలక పరిశ్రమలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాలన్న అంబేద్కర్ విధానాన్ని తలకిందులుగా అమలు చేస్తున్న బీజేపీ, పోరాడి సాధించుకున్న తెలుగు ప్రజల గౌరవాన్ని, విశాఖ ఉక్కును అదానీ పరం చేసే ప్రయత్నాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి? దాదాపు ప్రభుత్వరంగ వినాశనం పూర్తయ్యే దశలో 2024 దాకా ఎందుకు? 2023లోనే మేం గెలుస్తున్నామనే బండి సంజయ్ మాటలను ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలంగాణ ప్రజలే తేల్చుకోవాలి!

ద్రవ్యోల్బణం - పెట్టుబడిదారీ వ్యవస్థ



ప్రభాత్ పట్నాయక్

కరెన్సీ విలువ పడిపోతున్నప్పుడు (దానినే ద్రవ్యోల్బణం అంటాం) దానిని అరికట్టడానికి పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థికవ్యవస్థలో మాంద్యాన్ని సృష్టిస్తుంది (అంటే సరుకుల ఉత్పత్తి వృద్ధి చెందే వేగాన్ని తగ్గిస్తుంది). నిజానికి ద్రవ్యోల్బణం ఫలితంగా పెట్టుబడిదారుల లాభాల వాటా పెరుగుతుంది (ద్రవ్యోల్బణం భారాలు అటు వినియోగదారులపైన, ఇటు కార్మికులపైన పడతాయి. వినియోగదారులు ఎక్కువ కరెన్సీ చెల్లించి సరుకులు కొనుక్కోవలసివస్తుంది. కార్మికుల వేతనాల నిజవిలువ పడిపోతుంది. అందువలన పెట్టుబడిదారులకు వచ్చే లాభాలు పెరుగుతాయి). ఒకసారి పెరిగిన లాభాల వాటాను ఆ తర్వాత తగ్గించుకోడానికి పెట్టుబడిదారులు ఎప్పుడూ సిద్ధంగా ఉండరు. ఒకసారి మాంద్యం మొదలైతే అప్పుడు సరుకుల ఉత్పత్తికి అవసరమయ్యే ముడిసరుకులకు డిమాండ్ తగ్గుతుంది. అప్పుడు ఆ ముడిసరుకుల రేట్లు తగ్గిపోతాయి. (వాటిని అమ్మే రైతాంగం దాని ఫలితంగా ఎక్కువ నష్టపోతారు). అప్పుడు ద్రవ్యోల్బణం తగ్గుతుంది. అదే సమయంలో ఆర్థికమాంద్యం నిరుద్యోగాన్ని మరింత పెంచుతుంది. దాని వలన కార్మికులు మెరుగైన జీతాలకోసం బేరసారాలాడే శక్తి కోల్పోతారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ జీతాలను పెంచుకోలేక పోతారు.

ద్రవ్యోల్బణం ఎందుకు కలుగుతుంది? పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో జరిగే ఉత్పత్తిలో వాటాదారులు ముగ్గురు. ఒకరు పెట్టుబడిదారులు, రెండవవారు కార్మికులు, మూడవవారు ముడిసరుకులను అందించే వారు (వారిలో రైతులు ఒక భాగం). జరిగిన ఉత్పత్తి విలువ కన్నా ఈ ముగ్గురూ తమ తమ వాటాలుగా కోరుకునేదాని విలువ ఎక్కువ అయిపోతే అప్పుడు ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. అప్పుడు పెట్టుబడిదారీ వర్గం తన వాటాను తగ్గించుకోకుండా తక్కిన ఇద్దరు వాటాదారులకూ దక్కవలసినదానిని తగ్గించివేసి, తద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తుంది. అలా ఆ ఇద్దరు వాటాదారులకూ దక్కవలసిన వాటాలను తగ్గించే మార్గమే ఆర్థిక మాంద్యం.

> నిజానికి ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా కాలం క్రితం నుండే సంక్షోభంలో ఉంది. 2008లో హౌసింగ్ బుడగ పేలిపోయినప్పటినుంచీ అదే పరిస్థితి. ఒక సంక్షోభంలోనుండి బయట పడడానికి అది తీసుకునే చర్యలు ఆ వ్యవస్థను మరొక రూపంలో ఉండే సంక్షోభంలోకి నెడతాయి. మొదట సంక్షోభం ఆర్థిక మాంద్యం రూపంలో వచ్చింది. దానినుండి బయట పడడానికి చాలా దీర్ఘకాలం పాటు అతి తక్కువ వడ్డీ రేట్లకు రుణాలను అందించారు. దానితోబాటు కరోనా సమయంలో పెద్ద మోతాదులో ద్రవ్యలోటు పెంచి ప్రభుత్వ వ్యయాన్ని పెంచారు. ఇప్పుడు ఆ చర్యల ఫలితంగా ద్రవ్యోల్బణం వచ్చింది.


ప్రస్తుత ద్రవ్యోల్బణానికి బలౌతున్నది కార్మికవర్గమే అని ఒకవైపు ఉదారంగా అంగీకరిస్తున్న ఆర్థికవేత్తలు మరోవైపు కార్మికుల వేతనాలను తగ్గించడం ద్వారానే ఆ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయవచ్చునని సిఫార్సు చేస్తున్నారు! ఇది పెట్టుబడిదారీ వర్గం ముందుకు తెచ్చే వాదన. ఈ ఉదారవాద ఆర్థికవేత్తలు కూడా ఆ పెట్టుబడిదారీ వ్యవస్థకే కట్టుబడివున్నవారు అవడం చేత వారి దృక్పథం కూడా ఆ చట్రం పరిధిలోనే సంచరిస్తోంది. అందుచేత ఎవరైనా ద్రవ్యోల్బణం కారణంగా కార్మికవర్గం నష్టపోతోందని వాపోతున్నారంటే అటువంటివారందరూ కార్మికవర్గానికి అనుకూలంగానే ఉన్నారని అనుకోలేము. ఆ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వారేమి చర్యలను సిఫార్సు చేస్తున్నారనేది ఇక్కడ ముఖ్యం. సంపన్న వర్గాల దగ్గరున్న ఆస్తుల విలువలు ఎట్టిపరిస్థితుల్లోనూ పడిపోకూడదని కోరుకునేవారు కార్మికవర్గం పొందుతున్న వేతనాలను అదుపు చేయడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయవచ్చునని వాదిస్తారు.

కార్మికుల వేతనాలను, ముడిసరుకుల ధరలను తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం పూనుకుంటుందని నేను పైన చెప్పాను. ఆ రెండు తరగతులలో (కార్మికులు, ముడిసరుకుల సరఫరాదారులు) ఎవరైనా ఒక తరగతివారు గనుక తమ రేట్లను తగ్గించడానికి ఒప్పుకోకుండా ప్రతిఘటిస్తే అప్పుడు ఆ రెండో తరగతిమీద మరింత భారాన్ని మోపడానికి పెట్టుబడిదారీ వర్గం పూనుకుంటుంది. ప్రస్తుతం అదే జరుగుతోంది.

చమురు ఉత్పత్తి దేశాలు (ఇందులో ఒపెక్ గా ఒక కూటమిగా ఉన్నవి 13కాగా ఆ కూటమిలో లేనివి రష్యాతో కలుపుకుని మరో 11 దేశాలు ఉన్నాయి) మొత్తం 24 ఇటీవలే, ఏప్రిల్ 2న తమ రోజువారీ ఉత్పత్తిని ఒక మిలియన్ బ్యారెళ్ళమేరకు (10 లక్షల బ్యారెళ్ళ మేరకు) మే ఒకటవ తేదీనుండి తగ్గించాలని, ఈ తగ్గింపు కనీసం ఈ 2023 చివరిదాకా కొనసాగించాలని నిర్ణయించాయి. ఇంతకు ముందే అక్టోబర్ 2022లో ఒపెక్ దేశాలు తమ రోజువారీ ఉత్పత్తిని రెండు మిలియన్ల బ్యారెళ్ళమేరకు తగ్గించాలని నిర్ణయించివున్నాయి. ఇప్పుడు అదనంగా మరో మిలియన్ బ్యారెళ్ళు తగ్గించబోతున్నారు. ఆ విధంగా తగ్గించవద్దని అమెరికా అధ్యక్షుడు బైడెన్ చాలా పెద్ద ఎత్తున రాయబారాలు నడిపాడు. తాను చాలా దేశాలకు స్వయంగా పర్యటించడమే కాక, తన క్యాబినెట్ మంత్రులను చాలా దేశాలకు పంపాడు. అయినా ఉపయోగం లేకపోయింది. తాజా తగ్గింపు విషయంలో కూడా అమెరికా చాలా గట్టిగా వ్యతిరేకించింది. అయినా చమురు దేశాలు తగ్గింపుకే సిద్ధపడ్డారు. అమెరికా పెత్తనం బలహీనపడుతోందనడానికి ఈ పరిణామాలు సంకేతాలు.

ఇంతకూ తమ ఉత్పత్తులను తగ్గించుకోవాలని చమురు ఉత్పత్తి దేశాలు ఎందుకు భావించాయి? ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థికమాంద్యం కారణంగా చమురు ఉత్పత్తులకు డిమాండ్ తగ్గిపోతోంది. దాని ఫలితంగా చమురు ధరలు పడిపోతున్నాయి. ఆ విధంగా తక్కువ ధరలకు చమురును అమ్ముకోవడం కన్నా ఉత్పత్తిని తగ్గించుకుని చమురు ధర పడిపోకుండా చూసుకోవడం మంచిది. చమురుకు డిమాండ్ ఎంతమేరకు తగ్గుతుంటే అంతమేరకు ఉత్పత్తిని గనుక తగ్గించుకుంటే అప్పుడు చమురు ధర పడిపోకుండా స్థిరంగా నిలబడుతుంది. అదే చమురు ఉత్పత్తిని తగ్గించుకోకపోతే అప్పుడు ధర పడిపోయి నష్టం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్‌లో చమురు ఉత్పత్తులకు ఎంత డిమాండ్ ఉందో అంతమేరకే చమురును ఉత్పత్తి చేస్తే అప్పుడు చమురు ధరలు తమ అదుపులో ఉంటాయి. -ఇదే చమురు ఉత్పత్తి దేశాల ఆలోచన. చమురు ఉత్పత్తిపై ఆ విధమైన అదుపును కొనసాగించగలుగుతున్నందువల్లనే చమురు ఉత్పత్తి దేశాలు తాము కావాలనుకున్నప్పుడల్లా చముురు ధరలను పెంచివేయగలుగుతున్నాయి. నిజానికి ఈ దేశాలు తమ చమురు ఉత్పత్తులను తగ్గించుకుంటున్నాయి అన్న వార్త రాగానే, ఇంకా వాస్తవంగా ఉత్పత్తి తగ్గింపు అమలులోకి రానప్పటికీ, ముడిచమురు ధరలు 6శాతం పెరిగిపోయాయి. కొన్ని చముకు ఉత్పత్తి కంపెనీల వాటాల ధరలు కూడా పెరగడం మొదలైంది.

ఎప్పుడైతే చమురు ఉత్పత్తి దేశాలు ఈ విధంగా తమ ఉత్పత్తుల ధరలు పడిపోకుండా చూసుకుంటున్నాయో, అప్పుడు పెట్టుబడిదారీ వర్గం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి చేస్తున్న ప్రయత్నం వెనకపట్టు పడుతుంది. (అంటే ముడి సరుకుల ధరలను, కార్మికుల వేతనాలను తగ్గించడం ద్వారా ఆర్థిక మాంద్యాన్ని పెంచడానికి ప్రయత్నించడం.) ఆ విధంగా జరగకూడదనుకుంటే అప్పుడు పెట్టుబడిదారీ వర్గం చమురు ఉత్పత్తి దారులు మినహా తక్కిన ముడిసరుకుల ఉత్పత్తిదారుల మీద (ప్రధానంగా రైతులమీద), కార్మికులమీద మరింత ఎక్కువగా భారాలను మోపాలి. మరింత ఎక్కువగా వారి వేతనాలకు కోత పెట్టాలి.




అ విధంగా పెట్టుబడిదారీ వర్గం పూనుకుంటేే అప్పుడు కార్మికవర్గం వైపు నుండి ప్రతిఘటన కూడా పెరుగుతుంది. ఒకపక్క ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా, మరోవైపు వేతనాల కుదింపునకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాల్లోకి వస్తారు. ఇప్పటికే యూరప్ ఖండం అంతా కార్మిక పోరాటాల వెల్లువలతో అట్టుడుకుతోంది.

అంతేకాదు. ఆర్థికమాంద్యం ప్రభావం బ్యాంకులమీద ఒత్తిడిని పెంచుతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాలలోని బ్యాంకింగ్ వ్యవస్థమీద ఇప్పటికే పెరుగుతున్న ఒత్తిడి ఫలితంగా రెండు అమెరికన్ బ్యాంకులు మూతబడ్డాయి. ఆర్థికమాంద్యం మరింత పెరిగి, దాని ఫలితంగా బ్యాంకులకు కట్టవలసిన అప్పుల వాయిదాలు కట్టలేనివారి సంఖ్య మరింత పెరిగితే అప్పుడు పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది.

పెట్టుబడిదారీ విధానం పైకి చూసినప్పుడు చాలా సాఫీగా నడుస్తున్న వ్యవస్థలాగా అనిపిస్తుంది. అయితే ఆ వ్యవస్థ ఆ విధంగా కొనసాగాలంటే చాలా నిబంధనలు లేదా షరతులు అమలు కావల్సివుంటుంది. వాటిలో ఏ ఒక్కటి అమలు కాకుండా పోయినా, దాని పర్యవసానంగా గొలుసుకట్టు మాదిరిగా తేడాలు ఒకదానివెంట ఒకటిగా తన్నుకొస్తాయి. అందువలన మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థ మునుగడే ప్రమాదంలో పడిపోతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థమీద అమెరికా నాయకత్వంలో ఉన్న సంపన్న పశ్చిమ దేశాల పెత్తనం కొనసాగడం అనేది అటువంటి షరతులలో ఒకటి. ఇన్నాళ్ళూ ఆ పెత్తనం కొనసాగుతూ వచ్చినందువలన దాని ప్రాధాన్యతను చాలామంది ఆర్థిక విశ్లేషకులు గమనించలేకపోతున్నారు. కాని ఇప్పుడు ఒక్కసారి ఆ పెత్తనాన్ని కాదని ఒక్క దేశం, సౌదీ అరేబియా, చమరు ఉత్పత్తిని తగ్గించుకోడానికే నిర్ణయించుకోగానే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో చూడండి. మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థనే సవాలు చేసే పరిణామాలు తలెత్తుతున్నాయి.

నిజానికి ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా కాలం క్రితం నుండే సంక్షోభంలో ఉంది. 2008లో హౌసింగ్ బుడగ పేలిపోయినప్పటినుంచీ అదే పరిస్థితి. ఒక సంక్షోభంలోనుండి బయట పడడానికి అది తీసుకునే చర్యలు ఆ వ్యవస్థను మరొక రూపంలో ఉండే సంక్షోభంలోకి నెడతాయి. మొదట సంక్షోభం ఆర్థిక మాంద్యం రూపంలో వచ్చింది. దానినుండి బయట పడడానికి చాలా దీర్ఘకాలం పాటు అతి తక్కువ వడ్డీ రేట్లకు రుణాలను అందించారు. దానితోబాటు కరోనా సమయంలో పెద్ద మోతాదులో ద్రవ్యలోటు పెంచి ప్రభుత్వ వ్యయాన్ని పెంచారు. ఇప్పుడు ఆ చర్యల ఫలితంగా ద్రవ్యోల్బణం వచ్చింది. ఇక అమెరికా పెత్తనం ఈ ప్రపంచం మీద కొనసాగించాలనే పంతంతో కొనసాగిస్తున్న ఉక్రెయిన్ యుద్ధం కూడా ద్రవ్యోల్బణానికి తోడైంది. ఇప్పుడు ఆ ద్రవ్యోల్బణం అమెరికా కొనసాగిస్తున్న పెత్తనానికే ఎసరు పెట్టింది. దానికి తోడు కార్మికవర్గం నుండి ప్రతిఘటన కూడా పెరుగుతోంది. ప్రస్తుతం మనం నయా ఉదారవాద పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని కోల్పోయి బీటలు వారడాన్ని చూస్తున్నాం. (స్వేచ్ఛానుసరణ)



నిశ్శబ్ద రక్తస్రావ రుగ్మత 'హీమోఫిలియో'

మనిషి రక్తస్రావ రుగ్మతనే హీమోఫిలియో. కోవిడ్19 హీమోఫిలియోతో బాధపడే వారికి అనేక సమస్యలు సృష్టించింది. సమాజంలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 17ను అంతర్జాతీయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఇది 1969లో ప్రపంచ హిమోఫిలీయో ఫెడరేషన్‌ను ప్రారంభించిన ఫ్రాంక్ స్నాబెల్ పుట్టిన రోజు ఏప్రిల్ 17, 1989నుండి దీన్ని జరుపుతున్నారు. హిమోఫిలియో రుగ్మత ఉన్నట్లు చాలా మందికి తెలియదు. ఈ రుగ్మత అంటూ వ్యాధి కాదు. హిమోఫిలియోతో బాధపడే వారికి చిన్న గాయం అయిన రక్తం గడ్డకట్టక పోవడంతో రక్తస్రావం ఎక్కువగా జరిగి మరణించే ప్రమాదం ఉంటుంది. దీని రుగ్మత రెండు రకాలుగా ఉంటుంది. వీటిలో హిమోఫిలియో -ఏ, హిమోఫిలియో- బి. ఏ రుగ్మత ప్రతి పదివేల మందిలో ఒక్కరికి, బి ప్రతి ఇరవైవేల మందిలో ఒక్కరికి వస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.వీటిలో బి రుగ్మత నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రజలందరినీ ప్రభావితం చేస్తుంది ఈ రుగ్మత కలిగిన వారికి మగపిల్లలు పుడితే ఎక్కువ మంది పుట్టిన బిడ్డకు పరీక్షలు చేయాలని కోరుకుంటున్నారు.



ఎం. అడివయ్య

హిమోఫిలియో రుగ్మతతో బాధపడుతున్న వారిలో 80నుంచి 90శాతం మందికి ఈ వ్యాధి ఉందనే విషయం కూడా తెలియడం లేదు. మధ్య వయస్కులు, వృద్ధులు, గర్భిణులు, గర్భంతో ఉన్న వారు ఈ వ్యాధి భారిన పడే అవ కాశం ఉంది. స్త్రీల కంటే పురుషులలో హిమోఫిలియో రుగ్మత ఎక్కువ. ప్రతి ఐదువేల మంది మగ పిల్లల జనంలో ఒక్కరికి హిమోపిలియో ఉంటుంది. వంశపారంపర్యంగా సంక్ర మించే హిమోఫిలీయో వలన గాయమైతే రక్తం గడ్డ కట్టకపోవడం వలన చిన్న గాయాలైన అధిక రక్త స్రావం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వంశపారంపర్యంగా జన్యులోపాలతో హీమోఫిలియో రుగ్మత సంక్రమిస్తే నివారించడం సాధ్యం కాదు. ప్రస్తుతం నామమాత్రంగా వైద్యం అందుబాటులో ఉంది. మరికొన్ని సందర్భాల్లో మెదడు, కీళ్లలో అంతర్గత రక్త స్రావం జరిగి మరణించే ఆస్కారం ఎక్కువ. కీళ్ళు, కండరాలలో రక్త స్రావం జరిగి నొప్పులు ఏర్పడే అవకాశం ఉంది. హిమోఫిలియో ఉన్న వారికి ఎక్కువగా కీళ్ల వ్యాధులు, రక్త స్రావం జరిగి ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయి. 15-20శాతం మంది హిమోఫిలియో రుగ్మతతో బాధపడుతున్న యాంటిబాడీస్ అభివృద్ధి చేస్తున్నారు. అయితే దీని చికిత్స చాలా కష్టంగా, ఖర్చుతో కూడుకున్నది.

2009లో ఉత్తప్రదేశ్ రాష్ట్రం లక్నోలోని సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరికొన్ని కేంద్రాల్లో యాంటీ హిమోఫిలిక్ కారకాలు అందుబాటులోకి వచ్చిన పర్యవసానంగా హిమోఫిలియో సంరక్షణ మెరుగైనది. ప్రస్తుతం భారత దేశంలో దీని రుగ్మత చికిత్స ప్రారంభదశలోనే ఉంది హిమోఫిలియోతో బాధ పడుతున్న వ్యక్తులకు చికిత్స అందించేందుకు. కొన్ని కేంద్రాలు అక్కడక్కడ ఉన్నప్పటికీ అవి సరిపోవు. చికిత్స కేంద్రాల నిర్వహణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేయవలసిన అవసరం ఉంది. అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో 10-80 శాతం పీడబ్ల్యూహెచ్ ఉందని అంచనా. కానీ మన దేశంలో కేసులు చాలా తక్కువ నమోదు చేస్తు న్నారు. భారత హిమోఫిలియో సమాఖ్య రిపోర్ట్ ప్రకారం మన దేశంలో సుమారు 1.36లక్షల మంది ఉంటారని అంచనా. కానీ 19,690మందే అధికారికంగా నమోదు చేయడం వ్యాధి తీవ్రతను తగ్గించడమే. దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని పాలకులు చెబుతున్నప్పటికీ హిమోఫిలియో రుగ్మత ఉన్నవారికి ఆరోగ్య సంరక్షణ అందించే విఫలమవుతూనే ఉన్నారు. ఈ రోగ నిర్ధారణ, చికిత్సలో మన దేశంలో అవసరమైన పరికరాలు అందుబాటులో లేవు. నిర్ధారణ కోసం చేసే పరీక్ష కోగ్యులేషన్ స్క్రినింగ్ జిల్లా ఆస్పత్రులు మెడికల్ కాలేజీల్లోనూ కనపడవు.

ప్రభుత్వ అధ్యయనం ప్రకారం హిమోఫిలియో రుగ్మతతో బాధపడుతున్న వారి వయస్సు 13-25 సంవత్సరాల లోపు ఉంది. వీరిలో 68-79శాతం మంది వ్యాధి బారిన పడుతున్నారు. ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు మాత్రమే హీమోఫిలియో చికిత్సను ఉచితంగా అందిస్తున్నారు మిగతా రాష్ట్రాల్లో ఎక్కడ కూడా లేదు. ఈ రుగ్మత కలిగిన వారిని గుర్తించేందుకు రెగ్యులర్‌గా స్క్రీనింగ్ చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో హిమోఫిలియో ట్రీట్మెంట్ సెం టర్స్ ఏర్పాటు చేయాలి. రుగ్మతతో బాధపడుతున్న వారికి ఫిజియోథెరపీ, వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కషి చేయాలి. ఆర్థోపెడిక్‌తో పాటు హిమోఫిలియో చికిత్స కోసం అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలి. ఈ రుగ్మత కలిగిన వారిలో రోగనిరోధకశక్తిని పెంచేందుకు ముందస్తు చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలి. తెలంగాణతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ దీనికి ఉచితంగానే చికిత్సను అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉన్నది. లేదంటే నిశ్శబ్దంగా సంక్రమించే ఈ వ్యాధితో ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

సెల్:9490098713

చరిత్రపై తరగని ప్రేమ



కె శాంతారావు

ప్రకృతి ప్రేమికులు ఉన్నట్టే చరిత్ర ప్రేమికులూ ఉంటారు. ఏదేని ఓ వ్యక్తిపైనా, పనిపైనా, అంశంపైనా ప్రేమలో పడ్డామంటే త్రికరణ శుద్ధిగా వాటిలో విలీనమవడమే కదా..! ప్రకృతిని ఎలా మానస్ఫూర్తిగా ప్రేమిస్తూ ఆస్వాదిస్తారో, వాస్తవ చరిత్రను అంతే తీరులో ఆస్వాదిస్తూ అధ్యయనం చేసేవారు కోకొల్లలు.

తేనెటీగలు పుష్పాల నుండి మకరందాన్ని గ్రోలినట్టు చరిత్రకారులు మట్టిపొరల నుండి మట్టి (చరిత్ర) పరిమళాన్ని పసిగడతారు. మానవ రక్త స్వేదంతో కలగలసిన మట్టి పొరలేకదా మానవ చరిత్ర అంటే.

'ప్రజలే చరిత్ర నిర్మాతలు' అని మార్క్స్ - ఏంగెల్స్‌లు పేర్కొంటే, కొనసాగింపుగా డి.డి. కొశాంబి-ప్రజలు తమకు తెలియకుండానే చరిత్రను నిర్మించుకుంటూపోతారని, ఆక్రమంలో వారి సామూహిక జీవన స్వచ్ఛత, ఔదార్యం, సంస్కృతి, శ్రమ అన్నీ కలగలసి నిబిడీకృతమై ఉంటాయని విశదపరుస్తాడు.

సామాజిక పరివర్తనకు సంబంధించిన వాస్తవ సంఘటనలను, విషయాలను, విలువలను, అవిచ్ఛన్నంగా ఒక క్రమం అనుసరించి సంగ్రహంగా రాయడమే చరిత్ర అని కొందరంటే, మానవ ప్రగతి కోసం తెగలు, జాతులు మధ్య నడిచిన శ్రమ ఘర్షణలే చరిత్ర అని మరికొందరు భావిస్తారు.

క్రీ.పూ. పాతికవేల సంవత్సరాల ముందున్న కాలాన్ని పాతరాతి యుగం అని, అప్పటి నుండి క్రీ.పూ. పదివేల సంవత్సరాల వరకు కొత్తరాతి యుగం అని చరిత్రకారులు వర్గీకరించారు. క్రీ.పూ. 3500 సంవత్సరాల నుండి చారిత్రక యుగం ప్రారంభమైనట్టు తెలిపారు.

క్రీ.పూ. 3500-1750 సంవత్సరాల ప్రాంతంలో భారతగడ్డపై విలసిల్లిన గొప్ప నాగరికత సింధు నాగరికత. అప్పటికి ఆర్యుల ప్రవేశం జరగలేదు. సింధు నాగరికతగా భాసిల్లిన ప్రాంతాలు హరప్పా- మొహంజదారోలు ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నాయి. దాదాపు వందేండ్ల క్రితం 1920లో ఈ నాగరికత చిహ్నాలు బయల్పడ్డాయి. అప్పటి నుండి ప్రపంచం, భారతదేశాన్ని మరో (నాగరిక) దృష్టికోణంతో చూడటం ప్రారంభించింది.

మానవుడు తన కల్పనాశక్తితో ప్రకృతిలో లేని అనేక అపూర్వ విషయాలను సృష్టించడం నాగరికత అయితే, వివిధ రంగాల్లో మానవుడు సాధించే విజయాలే నాగరిక చరిత్ర అవుతుంది. ఈ కోణంలోనే సర్వమానవాళి ఆశయాలకు, కళలకు భారతదేశం కాణాచివంటిదని ప్రముఖ చరిత్రకారులు రోమరోలా కితాబు ఇస్తారు. కానీ ఇప్పుడు బిజెపీ ప్రభుత్వం చరిత్ర పాఠ్యాంశాల్లో విద్వేష విషబీజాలు నాటేందుకు పూనుకున్నది. క్రమబద్ధీకరణ పేరుతో కోట్లాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నది. కలుషితమైన ఈ మైండ్ గేమ్‌కు ఎస్‌సి ఇఆర్‌టిని (జాతీయ విద్యా పరిశోధక శిక్షణా మండలిని) వేదికగా చేసుకున్నది.

హిందు-ముస్లింల ఐక్యత కోసం మహాత్మాగాంధీ తదితరులు చేసిన గొప్ప కృషి, ఉద్భవించిన సామరస్య ఉద్యమాలు, ఆర్ఎస్ఎస్ శక్తులకు మింగుడుపడటం లేదు. అందుకే ఏకపక్షంగా తొలగించింది.



ఆర్ఎస్ఎస్ కార్యకర్త నాథూరాం గాడ్సే, గాంధీజిని హత్యచేసిన విషయం జగద్విదితం. అప్పుడు ఆర్ఎస్ఎస్ కొంత కాలం నిషేధమైంది కూడా. ఇదంతా చరిత్ర. ఈ చరిత్రను చెరిపేయాలని బీజేపీ ఇప్పుడు భావిస్తున్నది. అందుకే ఈ తొలగింపు అని రొమిల్లాథాపర్ వంటి చరిత్రకారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోమని డిమాండ్ చేస్తున్నారు.

అలాగే మొఘలు చక్రవర్తి అక్బర్ పరిపాలనా కాలంలో, నాడు విలసిల్లిన పరమత సహనం శిఖరాయమానంగా నిలచింది. దీనినీ తొలగించింది. 2002 గుజరాత్ అల్లర్లు, నక్సలైట్ల ఆవిర్భాం మొదలైన చారిత్రక సంఘటనలన్నింటినీ క్రమబద్ధీకరణ పేరుతో తొలగించడం ఎలా సమంజసం? అని చరిత్రకారులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాదు, భారత్‌ను ఆర్యుల జన్మస్థలిగా చిత్రీకరించడానికి ఆర్ఎస్ఎస్ పూనుకుంటున్నది. పురాణ, ఇతిహాస కావ్యాల్లోని కల్పిత ఘట్టాలను వాస్తవ చరిత్రగా నిర్ధారించాలని తలపోస్తున్నది. కాగా, భారత్‌లో ఇస్లాం మతం ప్రవేశించిన తర్వాతనే వర్ణవ్యవస్థ మొదలైందని కట్టుకథలు అల్లుతున్నది. చరిత్రను ఇలా బరితెగించి బహిరంగంగా వక్రీకరించడానికి సిద్ధమయింది గనుకనే అవి పాఠ్యాంశాలుగా పుస్తకాల్లోకి వస్తున్నాయి.

ఈ మొత్తం వక్రీకరణను హిస్టరీ కాంగ్రెస్ ఖండించింది కూడా. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్న భారత్‌లో వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన చరిత్ర అధ్యాపకులు, చరిత్రకారులు దాదాపు 250మంది ఏండ్ల తరబడి శ్రమకోర్చి రూపొందించిన ఈ చరిత్ర పాఠాలను అకస్మాత్తుగా ఓ చిన్న ఆదేశంతో ఎస్‌సిఇఆర్‌టి తొలగించడం, వక్రీకరించడం నిరంకుశత్వానికి పరాకాష్ట. అభం శుభం తెలియని పసిహృదయాలపై విద్వేష విషబీజాలు నాటే హక్కు వీరికెవరిచ్చారని హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కేశవట్ వెలథుట్ ప్రశ్నించారు.

అయితే కేంద్రంలోని బీజేపీ పాలనా విధానాలు పరిశీలించిన వారికి ఈ మార్పులు - చేర్పులు అనూహ్యం కాదు. భవిష్యత్‌లో జరగబోయే ప్రమాదాల పట్ల భయాందోళనలు తప్ప. ఆర్ఎస్ఎస్ వెనకుండి బీజేపీని నడిపిస్తున్నది కదా.

సమత, సత్యం కోరుకోనివారే మతోన్మాదానికి, యుద్ధోన్మాదానికి మాటమాటకీ తెరతీస్తూ ఉంటారు. జనం అప్రమత్తంగా ఉంటూ ఆ దుర్మార్గాన్ని ఎదుర్కొవలసిందే.

మన పొరుగునున్న పాకిస్థాన్ ప్రస్తుతం ఘోరమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నది. అజ్ఞానం, ఆకలి కోరల్లో నలిగిపోతూ వెనుకబాటు చీకటి కూపంలోకి జారిపోతున్నది. దీనికి ప్రధానకారణం భారత్‌పై అక్కడి పాలకులు రగిలించిన విద్వేష పాఠలే కీలకం అనేది శాస్త్రజ్ఞుల అభిప్రాయం. విద్వేష ఉన్మాద పాఠాలను మనం కూడా పాకిస్థాన్ పాలకులులాగా మన పిల్లల తలకెక్కిస్తే మనకి కూడా ఆ చీకటి కాలం ఎంతో దూరంలో లేదు అని వారు ఆందోళన పడుతున్నారు.

మానవాళి శాంతికి, సమానత్వానికి, సామరస్యానికి దోహదపడే ఘటనలను గుణపాఠాలుగా చరిత్ర ఎప్పటికప్పుడు ఎత్తిపడుతుంది. అలాగాక కక్షతో విద్వేష విషబీజాలను పాఠాలుగా నూరిపోస్తే ఎవరైనా చరిత్రహీనులుగానే మిగిలిపోతారు. చరిత్ర హీనులకు చరిత్ర ప్రేమికులకు నిరంతరం ఘర్షణ జరుగుతూనే ఉంటుంది. ఇది చారిత్రక సత్యం.

సెల్:9959745723

ప్రసవం తర్వాత..?

గర్భం ధరించినప్పటి నుంచి ప్రసవం అయేంత వరకు గర్భంలో బిడ్డ ఎదుగుదలను బట్టి పొట్ట ఎత్తు పెరుగుతూ వస్తుంది. అయితే ప్రసవానంతరం పొట్ట తిరిగి మామూలు స్థితిలోకి వస్తుంది. కానీ చాలామందికి ప్రసవం అయిన తర్వాత కూడా పొట్ట కాస్త ఎత్తుగానే కనిపిస్తుంటుంది. దీనివల్ల కొంతమంది ఇబ్బంది పడుతుంటారు. అయితే ఈ సమస్యను కొన్ని సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం...

ఉదయాన్నే పరగడుపున గోరువెచ్చటి నీళ్ల తాగడం మంచిది. దీనికి ఒక చెంచా నిమ్మరసం, అరచెంచా తేనె.. కూడా కలిపితే ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని భోజనానికి ముందు కూడా తాగవచ్చు. ఈ మిశ్రమాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొద్ది రోజుల్లోనే చక్కటి ఫలితం కనిపిస్తుంది. అలాగే రెండు లీటర్ల నీటిలో రెండు మూడు లవంగాలు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క వేసి పది నిమిషాల పాటు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని వరుసగా 40 రోజుల పాటు తాగడం వల్ల పొట్ట తగ్గి నాజూగ్గా తయారయ్యే అవకాశం ఉంటుంది. ఇదే పద్ధతిని లవంగాలు, దాల్చిన చెక్క ముక్కకు బదులుగా బార్లీ, వాము.. చెంచా చొప్పున వేసి కూడా ప్రయత్నించవచ్చు. అలాగే రోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకోవాలి.

మంచి ఆహారం తీసుకోండి

పండ్లలో ముఖ్యంగా యాపిల్ మంచిది. ఆహారం ద్వారా వచ్చే కొవ్వుల్ని శరీరం గ్రహించకుండా చేయడంతో పాటు జీవక్రియల్ని ఇవి వేగవంతం చేస్తాయి. ఫలితంగా పొట్ట తగ్గి నాజూగ్గా తయారయ్యే అవకాశం ఉంటుంది. అలాగే ఆయా సీజన్లలో లభించే తాజా పండ్లు, కాయగూరల్ని సైతం ఆహారంలో భాగం చేసుకోవాలి. పొట్ట తగ్గడం కోసమైనా లేదంటే మామూలుగానైనా.. మీకు నచ్చిన ఆహారం, మీకు నచ్చిన సమయంలో తీసుకోవడం, డైటింగ్ చేయడం అస్సలు మంచిది కాదు. ఎందుకంటే ఈ ప్రభావం మీరు పాలిచ్చే మీ బిడ్డపై పడే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం మీకు, మీ బిడ్డకు శ్రేయస్కరం కాదు. కాబట్టి ముందు డాక్టర్‌ను సంప్రదించి వారి సలహా మేరకే ఎలాంటి ఆహారం తీసుకోవాలో నిర్ణయించుకోవడం ఉత్తమం.



డబ్బా పాలు వద్దు...

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలు పట్టడం వల్ల కూడా సమస్యను తగ్గించుకోవచ్చు. తల్లి ప్రతిరోజూ బిడ్డకు పాలివ్వడం వల్ల రోజుకు శరీరంలో 500 క్యాలరీల దాకా ఖర్చవుతాయి. కాబట్టి పాలివ్వడం కూడా ప్రసవానంతరం పొట్ట తగ్గించుకోవడానికి ఒక మార్గం.

ఒత్తిడి దరిచేరకుండా...

ఈ సమయంలో మానసిక ఒత్తిడి, ఆందోళనలు ఎదురవడం సహజం. దీనివల్ల పొట్ట తగ్గడానికి బదులుగా మరింత పెరిగే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి ఎలాంటి ఒత్తిడిని దరిచేరనీయకుండా ప్రశాంతంగా ఉండడం మేలు. ఇందుకోసం మీ చిన్నారి పడుకున్నప్పుడే మీరూ విశ్రాంతి తీసుకోవడం, మీకు నచ్చిన పనులు అంటే పుస్తకాలు చదవడం, సంగీతం వినడం లాంటివి చేయడం మంచిది. అలాగే సిజేరియన్, నార్మల్.. వీటిలో మీకు ఏ పద్ధతిలో ప్రసవం జరిగినా ఆరు నెలల వరకు బరువులెత్తడం, త్వరగా పొట్ట తగ్గాలని మీకున్న బలాన్నంతా ఉపయోగించి కఠినమైన వ్యాయామాలు చేయడం అస్సలు మంచిది కాదు. పిల్లల్ని స్ట్రోలర్‌లో కూర్చోబెట్టుకుని దాన్ని తోసుకుంటూ దగ్గర్లో ఉండే పార్కుకు వెళ్లండి. ఇలా చేయడం వల్ల మీ శరీరానికి వ్యాయామం అందడంతో పాటు మనసుకు ఆహ్లాదంగానూ ఉంటుంది. ప్రసవానంతర ఒత్తిడి, ఆందోళనలకు ఈ ప్రక్రియ చక్కటి పరిష్కారం చూపుతుంది.





ఆరాటపడొద్దు

డెలివరీ తర్వాత త్వరగా పొట్ట తగ్గించుకోవాలని మనలో చాలామంది ఆరాటపడడం సహజం. ఈ క్రమంలోనే ఇంట్లో ఎక్సర్‌సైజ్ చేయడం, జిమ్‌లో చేరడం వంటివి చేస్తుంటారు. కానీ సుఖ ప్రసవమైనా, సిజేరియన్ అయినా కొన్నాళ్ల పాటు శరీరాన్ని కష్టపెట్టద్దంటున్నారు నిపుణులు. కాబట్టి డెలివరీ తర్వాత పొట్ట తగ్గించుకునే విషయంలో, తిరిగి పూర్వపు శరీరాకృతిని పొందే విషయంలో ఎప్పుడు వ్యాయామం మొదలుపెట్టాలి? ఎలాంటి వ్యాయామాలు చేయాలి? ఎంతసేపు చేయాలి? వంటి విషయాలన్నీ సంబంధిత నిపుణులను సంప్రదించాకే మొదలుపెట్టడం ఆరోగ్యానికి మంచిది.

తిన్నవెంటనే కూర్చోవద్దు

భోజనం చేసిన తర్వాత చాలామంది కూర్చోవడమో లేక పడుకోవడమో చేస్తుంటారు. మరి ప్రసవానంతరం కూడా ఇలాగే చేస్తే మీ పొట్ట తగ్గడమేమో గానీ మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి భోజనం తర్వాత దాదాపు పావు గంట అయినా అటూ ఇటూ నడవాలి. ఇది ఆరోగ్యానికి, పొట్ట తగ్గడానికి.. రెండింటికీ మంచిది. మీ బేబీని ఎత్తుకొని నడిస్తే మరీ మంచిది. అలాగే వీటన్నింటితో పాటు డాక్టర్ సూచించిన ప్రకారం పోస్ట్ ప్రెగ్నెన్సీ బెల్ట్ పెట్టుకోవడం లేదంటే ఇంట్లో ఉండే చున్నీనే నడుం చుట్టూ కాస్త గట్టిగా బిగించుకోవడం.. వంటివి చేసినా కొన్ని రోజుల్లోనే పొట్ట తగ్గిపోయే అవకాశం ఉంటుంది.

పొదుపు చేయాల్సిందే...

యుక్త వయసులో పెండ్లి, పిల్లలు, ఇంటి బాధ్యతల కారణంగా ఉద్యోగాన్ని పక్కన పెట్టేస్తాం. ఇక పొదుపు ఎక్కడ వీలవుతుంది. కానీ మనకంటూ ప్రత్యేకంగా పొదుపు చాలా ముఖ్యం. అయితే చాలా మంది సగం వయసు అయిపోయింది ఇక పొదుపు ఏం చేస్తాం అనుకుంటారు. కానీ మీరు 40ల్లోకి వచ్చాక పొదుపు చేయాలనుకున్నా మంచి ఆలోచనే అంటున్నారు ఆర్థిక నిపుణులు. దానికి కొన్ని పద్ధతులు పాటించమంటున్నారు.



- ఇప్పుడు పెట్టుబడి పెట్టేందుకు చాలానే అవకాశాలున్నాయి. మార్కెట్ గురించి తెలియజేసే వీడియోలు చూడండి. అనుభవజ్ఞుల సలహా తీసుకోండి. వాటి గురించి పూర్తి అవగాహన వచ్చాక కొద్ది మొత్తంలో మార్కెట్లో పెట్టుబడిగా పెట్టండి.
- అత్యవసరానికి కొంత డబ్బును తీసి ప్రతి నెలా పక్కన పెట్టుకోండి. ఇది తప్పనిసరిగా చేయాల్సిన పొదుపు. ఎందుకంటే అత్యవసరంగా ఏమైనా అవసరమైతే అప్పటి కప్పుడు అప్పు చేయాల్సి వస్తుంది. అలా కాకుండా అందుబాటులో నగదు ఉంటే ఇబ్బంది ఉండదు.
- ఇంతకు ముందు తీసుకున్న రుణాలు, క్రెడిట్‌కార్డు, లోన్‌లు తీర్చేయాలి. లేకపోతే మీరు పొదుపు మీద దృష్టి పెట్టలేరు. ఈ వయసులో పొదుపు చేయాలే కానీ అప్పులు కాదని గుర్తుంచుకోండి.
- జీవిత బీమా తప్పనిసరిగా తీసుకోండి. కుటుంబీకులకు ఆసరాగా ఉంటుంది. అనవసరపు ఖర్చులను దాటవేయండి. అత్యవసరం అనుకున్న వాటికి మాత్రమే ఖర్చు చేయండి. వీకెండ్ ఏమైనా ప్లానింగ్ చేయాల్సి వస్తే నెల ప్రారంభంలోనే దీని గురించి ప్రణాళిక వేసుకుంటే సరి.

గాలిని శుభ్రం చేసుకుందాం

పీల్చే గాలిలో కూడా నాణ్యత కరువవుతోంది. దీంతో గాలిని శుభ్రం చేయడానికి కొంతమంది ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్‌ని ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే వేలకు వేలు డబ్బులు పోసి దాన్ని కొనే అవసరం లేకుండానే మన ఇంట్లో ఉండే కొన్ని పదార్థాలతోనే ఇంటి గాలిని శుద్ధి చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఆ చిట్కాలు ఏంటో చూద్దాం...

- తాజా వేపాకులు, అరటీస్పూన్ పసుపు.. ఈ రెండింటినీ ఒక బౌల్‌లో తీసుకొని అందులో నిండా నీళ్ల పోసి ఓసారి కలుపుకోవాలి. అంతే.. ఈ బౌల్‌ని గదిలో ఓ మూలన లేదా టేబుల్‌పై ఉంచితే ఆ గదిలోని గాలి ఇట్టే శుభ్రపడుతుంది. అంతేకాదు.. ఈ మిశ్రమంతో చేతుల్ని కూడా శానిటైజ్ చేసుకోవచ్చు. వేపాకుల్ని సహజసిద్ధమైన ఎయిర్ ఫిల్టర్స్‌గా పిలుస్తారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్.. వంటి ఎన్నో గుణాలు ఈ ఆకుల్లో ఉన్నాయి. వీటి ఉపరితలం గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌తో పాటు ఇతర కాలుష్య కారకాలను, దుమ్ము-ధూళిని ఆకర్షించే గుణాన్ని కలిగి ఉంటుంది. తద్వారా గాలి శుభ్రపడుతుంది. ఇక పసుపులోని యాంటీ ఆక్సిడెంట్లు శ్వాసకోశ సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుంచి మనల్ని కాపాడతాయి.
- గదిలోని గాలి పరిశుభ్రంగా ఉండాలంటే సరైన వెంటిలేషన్ ఉండడం తప్పనిసరి. లేదంటే ఆ గదిలోని తేమ అక్కడి గాలిని కలుషితం చేస్తుంది.
- కిచెన్‌లో వెలువడే ఘాటైన వాసనల్ని బయటికి పంపించేయడానికి ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ని అమర్చుకోవాలి. ఇది ఇంట్లోని కలుషితమైన గాలిని కూడా బయటికి పంపించడంలో సహకరిస్తుంది.
- చాలామంది ఇంట్లో సువాసన కోసం సెంటెడ్ క్యాండిల్స్‌ని వినియోగిస్తుంటారు. అయితే వీటిలోని రసాయనాల వల్ల గాలి మరింత కలుషితమవుతుంది. అందుకే వీటికి బదులుగా బీస్‌వ్యాక్స్ క్యాండిల్స్‌ని ఉపయోగించడం ఉత్తమం. ఇవి నెమ్మదిగా కరగడంతో పాటు వీటి నుంచి ఎలాంటి పొగ వెలువడదు. అలాగే ఇంట్లోని గాలిని శుద్ధి చేయడానికీ ఇవి చక్కగా ఉపయోగపడతాయి.
- సాల్ట్ ల్యాంప్స్ కూడా సహజసిద్ధమైన ఎయిర్ ప్యూరిఫయర్స్‌గా ఉపయోగపడతాయి. ఇవి ఇంట్లోని గాలిలో ఉండే విషపదార్థాలను ఆకర్షించి.. గాలిని శుద్ధి చేస్తాయి.
- వెదురు కర్రలను మండించగా తయారైన బొగ్గుని కూడా న్యాచురల్ ఎయిర్ ప్యూరిఫయర్‌గా పిలుస్తారు. ఇది ఎలాంటి వాసనను వెదజల్లదు.. సరికదా గాల్లోని విషపదార్థాలను, కాలుష్య కారకాలను, బ్యాక్టీరియా, వైరస్‌లను ఆకర్షించే గుణం దీనికి చాలా ఎక్కువ.
- ఇక ఇంట్లోని గాలిని శుద్ధి చేసుకోవడానికి ఇండోర్ ప్లాంట్స్ కూడా చక్కగా దోహదం చేస్తాయి. ముఖ్యంగా కలబంద, తులసి, బోస్టన్ ఫెర్న్, మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్, రబ్బర్ మొక్కలు, పీస్ లిల్లీ, చామంతి.. వంటి మొక్కల కుండీలను ఆయా గదుల్లో అమర్చడం వల్ల అక్కడి గాలి శుద్ధవుతుంది. గాలిలోని వివిధ సూక్ష్మక్రిములను పారదోలే శక్తి అత్యవసర నూనెలకు ఉందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. అందుకే రోజ్‌మేరీ, టీట్రీ, నిమ్మ, లవంగం, గ్రేప్ ఫ్రూట్.. వంటి అత్యవసర నూనెల్లో ఏదో ఒకదాన్ని కొన్ని కాటన్ బాల్స్‌పై వేసి ఆయా గదుల్లో అక్కడక్కడా అమర్చుకోవడం వల్ల అక్కడి గాలి శుభ్రపడుతుంది.



తెలంగాణకు 13 జాతీయ అవార్డులు

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం తొమ్మిది కేటగిరిల్లో మొత్తం 46 జాతీయ అవార్డులను ప్రకటించగా, 13 అవార్డులను తెలంగాణ సొంతం చేసుకుంది. ఇందులో ఎనిమిది దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు, ఐదు నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తమ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు ఉన్నాయి. ఈ అవార్డులను రాష్ట్రపతి ముర్ము, కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్‌ల చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు అందుకున్నారు. అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పల్లె ప్రగతి అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అత్యధిక అవార్డులు సాధించిన తెలంగాణను భారత రాష్ట్రపతి అభినందించారు.

ఈ పంచాయితీలకు అవార్డులు సొంతం

నానాజీ దేశ్ ముఖ్ పురస్కారాల్లో ఉత్తమ జిల్లా పంచాయితీ విభాగంలో రెండో స్థానంలో నిలిచిన ములుగు పంచాయితీకి రూ.3 కోట్ల నగదు పురస్కారం వరించింది. అలాగే ఉత్తమ బ్లాక్ పంచాయితీ కోటాలో రెండో స్థానంలో చోటు దక్కించుకున్న కరీంనగర్ కు రూ. 1.75 కోట్ల నగదు బహుమతి దక్కింది. ప్రత్యేక కేటాగిరిలో మూడో స్థానంలో నిలిచిన ముక్రా పంచాయితీ(ఇచ్చోడ, ఆదిలాబాద్) రూ. 50 లక్షలు, సీఎస్‌పీపీ కేటాగిరిలో రెండో స్థానంలో నిలిచిన కంబా గ్రామ పంచాయితీ (నందిగామ, రంగారెడ్డి) రూ. 75 లక్షలు అందుకున్నాయి. దీంతో పాటూ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల్లో, ఆరోగ్య పంచాయితీ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గౌతమ్ పూర్ గ్రామ పంచాయితీ, తగినంత నీరు కలిగిన గ్రామ పంచాయితీ విభాగంలో జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామ పంచాయితీ, సామాజిక భద్రత విభాగంలో మహబూబ్ నగర్ జిల్లాలోని కొంగట్ పల్లి, మహిళా స్నేహపూర్వక విభాగంలో సూర్యాపేట జిల్లాలోని ఏపూర్‌కు మొదటి స్థానం దక్కింది.

అగ్రస్థానంలో నిలిచిన ఈ గ్రామపంచాయితీలకు రూ.1 కోటి నగదు పురస్కారం దక్కింది. అలాగే పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి పంచాయితీ విభాగంలో జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన మండొడ్డి గ్రామ పంచాయతీ, పంచాయితీ విత్ గుడ్ గవర్నెన్స్ విభాగంలో వికారాబాద్ జిల్లాలోని చీమల్దారి గ్రామ పంచాయతీకి రెండో స్థానం వరించింది. ఈ పంచాయితీలకు రూ. 75 లక్షలు ప్రోత్సాహకం లభించింది. పచ్చదనం, పరిశుభ్రత విభాగంలో పెద్దపల్లి జిల్లాలోని సుల్తాన్ పురికి మూడో స్థానం దక్కగా, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట గ్రామ పంచాయతీ కూడా మూడో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో నిలిచిన ఈ పంచాయితీలు రూ. 50 లక్షలు అందుకున్నాయి. ఎర్రవల్లి (సిద్దిపేట) గ్రామ పంచాయితీకి సర్టిఫికేట్ దక్కింది. కాగా మొత్తం 13 పంచాయితీలకు కలిపి 12.5 కోట్లు దక్కాయి.

అన్ని అవార్డులు తెలంగాణకే వచ్చే స్థాయిలో మన పల్లెలు : ఎర్రబెల్లి

కేంద్రం ప్రకటించిన 45కు 45 అవార్డులు తెలంగాణకే వచ్చే స్థాయిలో తెలంగాణ పల్లెలు ఉన్నాయని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. అవార్డుల ప్రదానోత్సవం తరువాత తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ పల్లె ముఖచిత్రం మారడంలో మిషన్ భగీరథ కీలక పాత్ర పోషించిందన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ పనితనాన్ని గుర్తించినందుకు అభినందనలని అన్నారు. నాలుగేండ్ల క్రితం కేసీఆర్ పంచాయతీ రాజ్ కొత్త చట్టం తీసుకొచ్చి, ప్రణాళిక ప్రకారం గ్రామాలను అభివృద్ధి బాట పట్టించారని చెప్పారు. అలాగే గ్రామాల అభివృద్ధిలో కేంద్రం గైడ్ లైన్స్‌ను తూచా తప్పకుండా పాటిస్తున్నట్టు వివరించారు. కానీ, మిషన్ భగీరథకు రూ. 19వేల కోట్లు ఇవ్వాలని నిటి ఆయోగ్ చెప్పినా రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గుజరాత్‌కు ఇచ్చినట్టే తెలంగాణ మిషన్ భగీరథకూ నిధులు ఇవ్వాలని కేంద్రానికి, రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. అవార్డులు ఇస్తూనే రాష్ట్రానికి ఇవ్వల్సిన నిధులను తగ్గిస్తున్నారు, తగ్గించవద్దంటు విన్నపించినట్టు చెప్పారు.

రూ. 907 కోట్లు మెటీరియల్ కంపోనెంట్ నిధులు రిలీజ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పనిదినాలు పెంచడంతోపాటు, పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని తెలంగాణ సర్కార్ కోరుతుందని చెప్పారు. పంటలు పెరిగాయి, కూలీలు దొరక్క రైతులు ఇబ్బందులు బాధలు పడుతున్నారన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నా. ఉపాధి హామీ కూలీలకు ఆన్‌లైన్ హాజరు పెట్టడం దారుణమనీ, కూలీల పనిని గంట గంటకు వీడియో పెట్టాలనడం విచారకరమని చెప్పారు. ఇది కూలీలను అవమనపరచడమే అని అన్నారు.

సీఎం కేసీఆర్ హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పచ్చదనం, పరిశుభ్రత తో పాటు పలు అభివృద్ధి ఇతివృత్తాలు (థీం) విభాగాల్లో తెలంగాణ పంచాయతీలు దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలవటం, ఆ సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులను అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 46 ఉత్తమ అవార్డుల్లో 13 అవార్డులను తెలంగాణ రాష్ట్రమే కైవసం చేసుకోవడం మనందరికీ గర్వకారణమని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలు ఈ అవార్డుల కోసం పోటీ పడగా అందులో కేవలం 46 గ్రామాలు మాత్రమే అవార్డులు దక్కించుకున్నాయి. ఇందులోంచి 13 అవార్డులు తెలంగాణకే వచ్చాయి. అంటే ప్రకటించిన మొత్తం జాతీయ అవార్డుల్లో 30 శాతం తెలంగాణ రాష్ట్రమే కైవసం చేసుకున్నది. ఈ 13 ర్యాంకుల్లోంచి కూడా 4 ఫస్టు ర్యాంకులు తెలంగాణకే రావడం గొప్పవిషయం." అని సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును., కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మెన్లు, పంచాయితీరాజ్ శాఖ అధికారులకు కేసీఆర్ ఈ సందర్భంగా అభినందించారు. పల్లె ప్రగతి సహా అనేక కార్యక్రమాల ద్వారా దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి కార్యాచరణకు ఈ అవార్డులు సాక్ష్యంగా నిలిచాయని సీఎం అభిప్రాయపడ్డారు. పంచాయతీల అభివృద్ధిలో రాష్ట్రం ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులు గెలుచుకున్న స్ఫూర్తితో ముమ్ముందు కూడా తమ కృషి కొనసాగుతుందని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు.

సత్యపాల్ మాలిక్ ఆరోపణలపై మోడీ ప్రభుత్వం సమాధానాలివ్వాలి !

(మొదటిపేజీ తరువాయి)

ఎంతమాత్రం విస్మరించడానికి వీల్లేదని తెలిపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, 35ఏ అధికరణలు రద్దు చేసిన తీరు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని విభజించిన వైనంపై వచ్చిన ఆరోపణలూ అంతే తీవ్రమైనవి. ఈ అంశాలపై మోడీ ప్రభుత్వం మౌనం పాటించడం మన జాతీయ భద్రతకు, మన దేశ సమైక్యత, సమగ్రతలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మన దేశ భద్రతా ప్రయోజనాలు, రాజ్యాంగ పవిత్రతను దృష్టిలో వుంచుకుని మోడీ ప్రభుత్వం ఈ ఆరోపణలన్నింటికీ జవాబివ్వాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

ఐకేపీ వీఓఏల సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నటరాజన్‌కు వినతిపత్రం అందజేశారు. అక్కడి నుంచి డీఆర్డీఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఏపీడీ చరణ్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు.

ఐకేపీ వీఓఏలు నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కేంద్రంలో సమ్మె చేపట్టారు. ఈ సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారాబోయిన శ్రీనివాస్ ప్రారంభించారు. డిండి మండలంలో నిర్వహించిన వీఓఏల సమ్మెలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కేతావత్ శరత్ కుమార్ పాల్గొన్నారు. మర్రిగూడలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. నాంపల్లిలో తహసిల్దార్ కార్యాలయం ముందు సమ్మెలో కూర్చున్నారు. దామరచర్ల, చండూరులో సమ్మె నిర్వహించారు.

ఐకేపీ, వీవోఏల సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట ఐకేపీ విఓఏ ఉద్యోగులు సమ్మె ప్రారంభించారు. జడ్చర్ల మండల కేంద్రంలో సమ్మె చేశారు.

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం ఆగదని సంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి జి.సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంగారెడ్డి డీఆర్డీఏ ఆఫీసు ఎదుట వీవోఏలు సమ్మె చేశారు. తూప్రాన్ మండల కేంద్రంలో వీవోఏల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు.

ఆధార్‌తో ఆస్తుల అనుసంధానంపై మీ వైఖరేంటి?

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యత అంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'ఉగ్రవాదం, నక్సలిజం, గ్యాంబ్లింగ్, మనీలాండరింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పెద్ద నోట్లతో బినామీ చెల్లింపులు సాగుతున్నాయి. ఫలితంగా నిత్యవసర వస్తువులతోపాటు ప్రధాన ఆస్తులైనటువంటి రియల్ ఎస్టేట్, బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. స్థిర, చరాస్తులను ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల వీటన్నింటినీ అరికట్టవచ్చు. ప్రభుత్వం ఆధార్‌తో ఆస్తులను అనుసంధానిస్తే.. వార్షిక ఆదాయంలో రెండుశాతం వృద్ధి చెందుతుంది. నల్లధనం, బినామీ చెల్లింపుల ఆధిపత్యంతో కొనసాగుతున్న ఎన్నికలను ఇది ప్రక్షాళన చేస్తుంది' అని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

సంక్షోభంలో మణిపూర్ సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరించడం లేదు. నిరంకుశంగా ప్రవర్తిస్తోంది. 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం లభించాలని మేము కోరుకుంటున్నాం' అని పేరు చెప్పడానికి ఇష్టపడని తిరుగుబాటు ఎమ్మెల్యే ఒకరు తెలిపారు.

ఇదిలావుండగా మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే కరమ్ శ్యామ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రికి పంపారు. తనకు ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పలేదని, ఈ పదవి అలంకారప్రాయంగా ఉందని ఆయన చెప్పారు.

ఆరు గంటల పాటు లీకేజ్ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

గదిని జైలు అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 11.30 నుంచి సాయంత్రం 5.40 గంటల వరకు దాదాపు ఆరు గంటల పాటు ఈడీ అధికారులు విచారించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ పీఏ అయిన ప్రవీణ్ కుమార్‌ను, ఇదే విభాగంలో కంప్యూటర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసిన రాజశేఖర్‌రెడ్డిలను మొదట వేర్వేరుగా, తర్వాత కొద్ది సేపు ఇద్దరిని కలిపి ఈడీ అధికారులు విచారించినట్టు తెలిసింది. ముఖ్యంగా, టీఎస్‌పీఎస్సీ పరీక్షా పత్రాన్ని కంప్యూటర్ నుంచి తస్కరించడానికి ఈ ఇద్దరు అనుసరించిన మార్గాల పైనే ఈడీ అధికారులు ప్రధానంగా దృష్టి సారించి ప్రశ్నించినట్టు తెలిసింది. ముఖ్యంగా, ఉన్నతాధికారులు అత్యంత రహస్యంగా కంప్యూటర్లలో నిక్షిప్తం చేసిన ఈ ప్రశ్నాపత్రాలను మూడో కంటికి తెలియకుండా సెక్యూరిటీ పాస్‌వర్డ్‌లను ఏర్పాటు చేస్తారనీ, అటువంటి సెక్యూరిటీ పాస్‌వర్డ్‌లు మీ చేతికి ఎలా వచ్చిందని ఇద్దరు నిందితులను ఈడీ అధికారులు నిలదీసినట్టు సమాచారం. ఇందుకు తెర వెనక ఎవరైనా ఉన్నతాధికారి సహకరించారా? లేక యుక్తిగా మీరే పాస్‌వర్డ్‌ను సాధించారా? అనే కోణంలో ప్రవీణ్, రాజశేఖర్‌లను ఈడీ అధికారులు గుచ్చిగుచ్చి ప్రశ్నలు సంధించినట్టు తెలిసింది. చేతికి చిక్కిన ప్రశ్నాపత్రాన్ని ఎంత మందికి లీక్ చేశారు? తద్వారా ఒక్కొక్కరి నుంచి తీసుకున్న సొమ్మెంత?, మూకుమ్మడిగా విక్రయించారా? లేదా వేర్వేరుగా విక్రయించారా? ఇందులో విదేశీ అభ్యర్థులకు ఎంత మందికి విక్రయించారు? తదితర కోణంలో అధికారులు ప్రశ్నలను సంధించారని సమాచారం. అలాగే, విదేశీ అభ్యర్థుల నుంచి ఏ మార్గాన వీరి చేతికి భారీ మొత్తంలో డబ్బులు చేరాయి? అని కూడా ఈడీ అధికారులు ఆరా తీసినట్టు తెలిసింది. ఇదే క్రమంలో మంగళవారం కూడా ఈ ఇద్దరు నిందితులను విచారించనున్నట్టు సమాచారం.

ఉపాధి గొంతుపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

రోజుల్లోనే పనులకు వెళ్లటం వల్ల ఈ వ్యత్యాసం కనిపిస్తున్నది. 2022 మే లో అత్యధికంగా కూలీలకు 432.03 లక్షల పనిదినాలు కల్పించారు. జనవరిలో అతితక్కువగా 12.63 లక్షల పనిదినాలే దక్కాయి. వంద రోజుల పని ఎక్కువ పూర్తి చేసిన జిల్లా సంగారెడ్డి. తక్కువ కుటుంబాలకు వంద రోజుల పని దొరికింది కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో. రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా కూలీలకు 44.54 రోజుల పనిదినాలు మాత్రమే దొరికాయి. 2022-23లో 100 రోజులు పని పూర్తి చేసిన కుటుంబాలు జాతీయస్థాయిలో 16.7 శాతంగా ఉంటే..రాష్ట్ర స్థాయిలో 19.1 శాతం ఉంది. ఇది ఒక రకంగా రికార్డు. అయితే, 2020-21తో పోలిస్తే 2022-23లో జాబ్‌కార్డులకు పనిదినాల కల్పన భారీగా తగ్గింది. 2020-21లో మహిళలు 19.18 కోట్ల పనిదినాలు(మొత్తం పనిదినాల్లో 58.1 శాతం) పూర్తి చేస్తే...ఈ ఏడాది 2022-23కి చూసుకుంటే 59.2 శాతానికి పెరిగింది. పురుషుల సంఖ్య తగ్గింది. నరేగాలో మహిళల క్రియాశీల పాత్ర పెరుగుతున్నది. కారణమేమిటని విశ్లేషిస్తే అరకొరగా పనులు లభించడం, నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెట్టడం వంటి అంశాలతో పురుషులు క్రమంగా 'ఉపాధి'కి దూరమై వేరే పనులు వెతుక్కుంటున్నారు.

ఈ ఏడాది కూలీలు నష్టపోయింది రూ.678.62 కోట్లపైనే

2020-21లో ఉపాధి హామీ చట్టం ద్వారా ఒక జాబ్‌కార్డుపై కుటుంబానికి సగటున రూ.8,606 లభించింది. 2022-23కి వచ్చే సరికి ఆ ఆదాయం రూ.7,308కి పడిపోయింది. అంటే రెండేండ్లలో సగటు ఆదాయం 1298 రూపాయలు తగ్గింది. 2021-22లో 31.11 లక్షల జాబ్ కార్డుల ద్వారా కూలీలు పని చేయగా..2022-23కి ఆ సంఖ్య 27.35 లక్షలకు పడిపోయింది. 2020-21లో ఒక కుటుంబం సగటున 50.77 రోజుల పనిని పొందింతే..ఈ ఏడాది అది 44.54 రోజులకు తగ్గింది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు 237 వేతనం నిర్ణయించగా...సగటున రూ.169.51 కూలి దక్కింది. 2022-23కి వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వం రూ.257గా నిర్ణయించింది. కూలీలకు సగటున దక్కిందేమో రూ.164.33 మాత్రమే. రోజువారీ వేతనాన్ని రూ.20 పెంచినట్టు కేంద్రం గొప్పలకు పోతున్నప్పటికీ వాస్తవంగా కూలీలకు దక్కుతున్నది మాత్రం ఏటేటా పడిపోతున్నది. రెండేండ్ల కిందటితో పోల్చి చూసినా సగటు వేతనం ఐదు రూపాయలు తగ్గటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి ఏటేటా నిధులు తగ్గిస్తూ పోవటం వల్ల కూలీల కోసం ఇచ్చే వేతనాలూ తగ్గుతున్నాయి. 2020-21లో కూలీలు మొత్తం రూ.2,677.46 కోట్లు పొందగా ఆ మొత్తం ఈ ఏడాది వచ్చేసరికి రూ.1998.84 కోట్లకు తగ్గింది. అంటే ఈ ఏడాది తెలంగాణ కూలీలు నష్టపోయింది అక్షరాలా..678.62 కోట్ల రూపాయలు. జాబ్‌కార్డులు, వర్కర్ల తొలగింపు, ఆధార్ అనుసంధానం వంటి అంశాలు ఉపాధి కూలీలపై చాలా ప్రభావం చూపాయి. వేతనాలు సకాలంలో అందక కొందరు పనులకు వెళ్లటం మానేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

బీజేపీ నేతల ద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీం నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ అగర్వాల్ తెలిపారు. కేసు నమోదు చేసే ముందు ముందస్తు అనుమతి తీసుకోవాలన్న మేజిస్ట్రేట్ తీర్మానం తప్పు, విద్వేషపూరిత ప్రసంగాలు గుర్తిస్తే వెంటనే కేసు నమోదు చేయాలని సుప్రీంకోర్టు స్వయంగా ఆదేశించిందని ఆయన వాదించారు. ప్రసంగాలు చేసిన రెండు, మూడు రోజుల్లోనే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) నిరసనకారులపై ఒక వ్యక్తి కాల్పులు జరపడంతో 'గోలీ మారో' ప్రసంగం నిజమైన చర్యగా మారిందని సీనియర్ న్యాయవాది వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు ఢిల్లీ పోలీసులతో సహా ప్రతివాదులందరికి వివరణ తెలపాలని ఆదేశించింది.

నవతెలంగాణ

బిజినెస్

మార్కెట్లకు ఐటీ షేర్ల దెబ్బ

- 9 రోజుల లాభాలకు తెర
- సెన్సెక్స్ 520 పాయింట్ల పతనం



ముంబయి : వరుసగా తొమ్మిది రోజుల పాటు లాభాల పరంపరను సాగించిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలు చవి చూశాయి. ఐటీ షేర్లు కుప్పకూలడంతో సూచీల పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఉదయం నుంచే నష్టాల్లో సాగిన బీఎస్ఇ సెన్సెక్స్ తుదకు 520 పాయింట్లు పతనమై 59,911కు పడిపోయింది. ఇంతక్రితం తొమ్మిది సెషన్లలో ఈ సూచీ 2,816 పాయింట్లు రాణించింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 121 పాయింట్లు కోల్పోయి 17.707 వద్ద ముగిసింది. సెనెక్స్-30లో ఇన్ఫోసిస్ ఏకంగా 9.4 శాతం పతనమయ్యింది. ఓ దశలో ఆ కంపెనీ షేరు బీఎస్ఇలో 12.21 శాతం నష్టపోయి రూ.1,219 వద్ద ముగిసి.. 52 వారాల కని ష్టాన్ని తాకింది. ఒక్క పూటలోనే కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.73,000 కోట్లు కోల్పోయింది.

2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ ఫలితాలు అంచనాలను చేరకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, విప్రో, టీసీఎస్ సూచీలు 2-5 శాతం వరకు నష్టపోయాయి. ఎల్అండ్‌టీ, ఎన్‌టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ సూచీలు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం ప్రతికూలతలో ప్రారంభమైన సూచీలకు ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. వరుస లాభాల నేపథ్యంలోనూ మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. నిఫ్టీలో ఐటి రంగం సూచీ 4.71 శాతం నష్టపోయింది. ఫైనాన్సియల్ సర్వీసెస్, ఫార్మా, హెల్త్‌కేర్ సూచీలు స్వల్పంగా విలువ కోల్పోయాయి. మార్కెట్లు భారీ నష్టాలు చవి చూడకుండా ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు 3.13 శాతం, రియాల్టీ 1 శాతం, ఎఫ్ఎంసీజీ 1.03 శాతం చొప్పున పెరిగి కొంత మద్దతును అందించాయి. బీఎస్ఇ మిడ్‌క్యాప్ 0.5 శాతం, స్మాల్ క్యాప్ 0.2 శాతం చొప్పున పెరిగాయి.

మారుతీ సుజుకి నుంచి కొత్త మినీ ట్రక్కు



న్యూఢిల్లీ: దేశంలోనే అతి పెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి కొత్తగా తేలిక పాటి వాణిజ్య వాహనం విభాగం లో సూపర్ క్యారీని విడుదల చేసింది. ఈ పెట్రోల్ ఇంజిన్ మినీ ట్రక్కు ప్రారంభ ధరను రూ.5.15 లక్షలుగా నిర్ణయించింది. సిఎన్‌జి వేరియంట్ ధరను రూ.6.15 లక్షలుగా పేర్కొంది. 1.2 లీటర్ ఇంజిన్‌లో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను అందిస్తుంది. ఈ మినీ ట్రక్కు ఆ సంస్థ 370 అవుట్‌లెట్‌లలో లభిస్తుందని తెలిపింది.

తగ్గిన టోకు ద్రవ్యోల్బణం సూచీ

న్యూఢిల్లీ : దేశంలో టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యూపీఐ) ఎట్టకేలకు ఊరటనిచ్చింది. ప్రస్తుత ఏడాది మార్చిలో 1.34 శాతానికి తగ్గి 29 నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం ఫిబ్రవరిలో ఇది 3.85 శాతంగా చోటు చేసుకుంది. ముఖ్యంగా తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడంతో గత నెలలో ద్రవ్యోల్బణం దిగివచ్చిందని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. 2022 మార్చిలో డబ్ల్యూపీఐ ఏకంగా 14.63 శాతం గరిష్ట స్థాయికి ఎగిసింది. 2020 నవంబర్ నుంచి వరుసగా 18 మాసాల పాటు రెండంకెల స్థాయిలోనే కొనసాగుతూ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. గడిచిన ఆరు మాసాల నుంచి ఒక్క అంకె స్థాయిలో నమోదవుతోంది. కానీ.. టెక్నికల్‌గా తగ్గుతున్నట్లు కనబడుతున్నప్పటికీ .. ఇప్పటికే పెరిగి ఉన్న ధరల పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నేడు భారత్‌లో తొలి ఆపిల్ స్టోర్ ప్రారంభం



ముంబయి : దిగ్గజ టెక్ ఉత్పత్తుల కంపెనీ ఆపిల్ భారత మార్కెట్‌పై ప్రధాన దృష్టి పెట్టింది. దేశంలో తన తొలి సొంత స్టోర్‌ను ముంబయిలో ఏర్పాటు చేస్తుంది. మంగళవారం దీన్ని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 20న ఢిల్లీలో తన రెండో స్టోర్ తెరవనుంది. ఆపిల్ ఎప్పటి నుంచో భారత్‌లో తమ ఉత్పత్తులను విక్రయిస్తోంది. రిటైల్ స్టోర్‌లో కస్టమర్లు ఆపిల్ ఉత్పత్తులను సందర్శించడానికి కొనుగోలు చేయడానికి వీలుంటుంది. ఈ రిటైల్ స్టోర్‌లో పనిచేసే 100 కంటే ఎక్కువ మంది సిబ్బంది ఉండటంతో పాటుగా.. వారు ఏకంగా 20కి పైగా భాషల్లో వినియోగదారులకు సేవలందించనున్నారు. దేశవ్యాప్తంగా వేలాది ఉద్యోగాల సృష్టికి కట్టుబడి ఉన్నామని ఆ సంస్థ పేర్కొంది.

నీట్ విద్యార్థుల కోసం అలెన్ సూపర్ యాప్



హైదరాబాద్ : నీట్-పిజి, ఐఎన్ఐ-సెట్, ఎఫ్ఎంజిఇ విద్యార్థుల కోసం సూపర్ యాప్ ను ఆవిష్కరించినట్లు మెడికల్ కోచింగ్ సంస్థ అలెన్ ఓ ప్రకటన లో తెలిపింది. ఈ యాప్ విస్తృత శ్రేణిలో వినూత్న ఫీచర్లను, వనరులను అందిస్తుందని పేర్కొంది. పిజి మెడికల్ విద్యార్థులు తమ విద్యా, నైపుణ్య లక్ష్యాలను సులభంగా సాధించేలా ఇది తోడ్పాటునందిస్తుందని పేర్కొంది.

అదానీ ఎఫ్‌పిఒ వివరాలు లేవు

- ఆర్‌టిఐకి సెబీ సమాధానం



ముంబయి: అదానీ కంపెనీలకు ప్రభుత్వ రంగ రెగ్యులేటరీ సంస్థలు వత్తాసు పలుకుతున్నాయని మరోసారి రుజువయ్యింది. దీనికి నిదర్శనం.. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పిఒ) చందాదారుల వివరాలు లేవని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) చెప్పడమే. అదానీ ఎఫ్‌పిఒలో పాల్గొన్న చందాదారుల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద ప్రసంజిత్ బోస్ అనే వ్యక్తి జనవరి 31, ఫిబ్రవరి 8న రెండు సార్లు సెబీకి దరఖాస్తు చేసుకున్నారు.

ఆ సమాచారాన్ని ఇవ్వడానికి చీఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (సిపిఐఒ) నిరాకరించారు. సెబీ వద్ద దానికి సంబంధించిన సమాచారం లేదని తెలిపారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఎఫ్‌పిఒకు మూడు రోజుల ముందు అమెరికన్ హిండెన్‌బర్గ్ సంస్థ అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక అక్రమాలకు పాల్పడుతుందని నివేదిక విడుదల చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఎఫ్‌పిఒను అదానీ గ్రూపు ముందుకు తీసుకెళ్లినప్పటికీ.. తర్వాత రద్దు చేసుకుంది.

టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ పిటిషన్ కొట్టివేత

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. తన ఎన్నికను సవాల్ చేస్తూ వైసిపి అభ్యర్థి మోదుగల వేణుగోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయాలంటూ గల్లా జయదేవ్ తొలుత ఏపి హైకోర్టును ఆశ్రయించారు. మెరిట్స్‌పై విచారణ చేస్తామంటూ ఏపి హైకోర్టు గల్లా జయదేవ్ పిటిషన్ కొట్టివేసింది. దీంతో జయదేవ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జెకె మహేశ్వరిలతో కూడిన ధర్మాసనం విచారించింది. హైకోర్టులో విచారణ ఎదుర్కోవాలని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

గళం విప్పిన యువత

నిరుద్యోగంపై పోరుబాట

- నిర్బంధాలు ఇంకెన్నాళ్లని నిలదీత
- 115 సంఘాలతో 'సంయుక్త యువమోర్చా' ఏర్పాటు



న్యూఢిల్లీ : దేశాన్ని పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యపై పోరాడేందుకు యువత నడుం బిగించింది. ఇందుకోసం దేశం నలుమూలల నుండి యువజన ప్రతినిధులు రాజధాని ఢిల్లీకి చేరుకొని 'సంయుక్త యువమోర్చ'ను ఏర్పాటు చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు గళం విప్పారు. నిరుద్యోగం రూపంలో సంవత్సరాల తరబడి జరుగుతున్న దోపిడీని ప్రతిఘటించేందుకే తామంతా ఏకమయ్యామని వారు ప్రకటించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ వయోపరిమితిని దాటుతున్నామని, చివరికి విధిలేని పరిస్థితుల్లో చిన్నాచితకా పనులు చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

'మా కలలను నిజం చేసుకోవాలంటే, మాకు ఉజ్వల భవిష్యత్తు లభించాలంటే ఉద్యమాన్ని ప్రారంభించడం మినహా మరో దారి లేదు' అని యువమోర్చా భేటీలో తీర్మానాన్ని ఆమోదించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 115 యువజన సంఘాలు, స్వతంత్ర సంస్థలు ఈ సమావేశానికి హాజరయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక మొదలుకొని ఉత్తరాదిన ఉన్న పంజాబ్, జమ్మూ, ఉత్తరాఖండ్, రాజస్థాన్ వరకూ... యువజన ప్రతినిధులు ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు.

గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగ సమస్యపై యువత అనేక ఆందోళనలు, నిరసనలు నిర్వహిస్తోంది. సంవత్సరం పొడవునా ఆందోళనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. సంవత్సరాల తరబడి ఉద్యోగ నియామక పరీక్షల కోసం సన్నద్ధమవుతుంటే చివరి క్షణంలో పరీక్షా పత్రాలు లీక్ అవుతూ యువత ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. దీనిపై ఆగ్రహావేశాలతో యువత రోడ్ల పైకి వస్తుంటే పోలీసులు లాఠీలు రుచి చూపిస్తున్నారు. కేసులు పెడుతూ అరెస్ట్ చేస్తున్నారు. ఒక్క పేపర్ లీకేజీల కారణంగానే ఉత్తరప్రదేశ్ లో 22 లక్షల మంది అభ్యర్థులు నష్టపోయారు. ఖాళీల భర్తీలో చూపిస్తున్న అలసత్వంపై ఆ రాష్ట్రంలో 2021లో ఉద్యోగార్థులు ఆరు నెలల పాటు నిరసనలు నిర్వహించారు. 2020 అక్టోబర్‌లో అలహాబాద్‌లో ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులలో ఐదారుగురిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో విద్యార్థులు పెద్దఎత్తున వీధుల్లోకి వచ్చారు. పేపర్ లీకేజీలపై నిరసన తెలుపుతూ బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆగ్రహించిన పోలీసులు వేలాది మంది విద్యార్థులపై లాఠీఛార్జీ చేశారు. దారుణమైన విషయమేమంటే వారిపై దోపిడీ, హత్యాయత్నం కేసులు పెట్టారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇలాంటి నిరసనలు జరుగుతున్నప్పటికీ ఆశించిన ఫలితం మాత్రం పెద్దగా కన్పించడం లేదు. ఈ నేపథ్యంలోనే యువజన సంఘాలన్నీ సంఘటితమై, పోరాడాలని నిర్ణయించాయి. పైన చెప్పినవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. దేశంలో సమస్య తీవ్రత మరింత అధికంగా ఉంది.

యువమోర్చా డిమాండ్లు ఇవీ...

ఢిల్లీకి చెందిన యువ హల్లా బోల్ (వైహెచ్‌బీ) ఆహ్వానం మేరకు జరిగిన ఈ సమావేశానికి వంద మందికి పైగా ప్రతినిధులు హాజరై తీర్మానంపై సంతకాలు చేశారు. ఉద్యోగ హక్కుకు చట్టబద్ధత కల్పించాలని, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ నిస్పక్షపాతంగా, కాలపరిమితికి లోబడి భర్తీ చేయాలని తీర్మానంలో డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీలో కాంట్రాక్ట్ పద్ధతికి స్వస్తి చెప్పాలని తీర్మానించారు. వివిధ రాష్ట్రాలలో సమస్యలపై పనిచేస్తున్న యువజన సంఘాలను ఏకీకృతం చేసి, రాజకీయ దిశానిర్దేశం చేయడమే తమ ఉద్దేశమని వైహెచ్‌బీ ప్రతినిధి అనుపమ్ తెలిపారు. దేశ రాజకీయ విధానాలే ప్రస్తుత పరిస్థితికి కారణమని చెప్పారు. యువతకు న్యాయ సహాయం అందించేందుకు 100 జిల్లాలలో న్యాయ బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 'ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించలేదన్న విషయం మాకు తెలుసు. అయితే ఉద్యోగాన్ని సంపాదించేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలి. కనీస వేతనం అయినా ఇవ్వాలి. పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలి' అని కర్ణాటకకు చెందిన సరోవర్ కోరారు.

ఒక్కొక్కరిది ఒక్కో కథ...

ఉత్తరప్రదేశ్‌కు చెందిన రజత్ సింగ్ ఉపాధ్యాయ నియామక పరీక్షకు హాజరవ్వాలని ఆశించాడు. అయితే అతనిపై ఎన్నో నిర్బంధాలు...ఎఫ్ఐఆర్‌లు. అయినా వెనుకంజ వేయకుండా యువత కోసం పోరాడుతున్నాడు. పేపర్ లీకేజీలకు కారణమైన వారిని వదిలిపెట్టబోమని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బీరాలు పలికారు. 2019లో రాష్ట్రంలో 69 వేల టీచర్ పోస్టుల భర్తీ కోసం జరిగిన పరీక్షల్లో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయి. దీనిపై 2021 డిసెంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు జరిగాయి. ఉద్యమం ఉధృతం కావడం, ఎన్నికలు సమీపిస్తుండడంతో 17 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం నమ్మబలికింది. అయితే ఎన్నికలు పూర్తయి, బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆ మాటే మరిచింది. పైగా యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నాడని ఆరోపిస్తూ రజత్ సింగ్‌పై కేసు పెట్టి అరెస్ట్ చేసింది. పంజాబ్‌కు చెందిన అమన్‌దీప్ కౌర్‌ది మరో కథ. ఉపాధ్యాయ పోస్టు కోసం ఎంతో కష్టపడి చదివితే చివరికి ఆ ఖాళీలు రద్దయ్యాయి. దీనిపై న్యాయస్థానంలో కేసులు కూడా నడిచాయి. కోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చినా, కాంగ్రెస్ ప్రభుత్వం పోయి ఆమ్‌ఆద్మీ సర్కారు వచ్చినా ఫలితం మాత్రం శూన్యం. మరో కేడర్‌కు సంబంధించి పరీక్ష నిర్వహించి, ఫలితాలు సైతం ప్రకటించారు. నియామక ఉత్తర్వులు వచ్చినా, ఉద్యోగంలో చేరే తేదీని అందులో ఇవ్వ లేదు. అటు మరో ఉద్యోగానికి వెళ్లలేక, ఇటు ఎంపికైన ఉద్యోగం లో చేరలేక...రెంటికీ చెడ్డ రేవడిలా కౌర్ పరిస్థితి తయారైంది.

మైనారిటీ కమిషన్ల ఏర్పాటులో అలసత్వం

10 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో లేవు

న్యూఢిల్లీ : మైనారిటీ కమిషన్ల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. పది రాష్ట్రాలు, జమ్మూకాశ్మీర్ సహా ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఇప్పటివరకూ మైనారిటీ కమిషన్లు ఏర్పాటు కాలేదు. కమిషన్ల ఏర్పాటుపై జాతీయ మైనారిటీల కమిషన్ ఛైర్మన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పురా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పలు దఫాలుగా లేఖలు రాశారు. అయితే ఇప్పటి వరకూ 17 రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతం మాత్రమే మైనారిటీ కమిషన్లను ఏర్పాటు చేశాయి. కొన్ని రాష్ట్రాల్లో కమిషన్లు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమేనని అధికారులు తెలిపారు. గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఒడిసా, గోవా, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో మైనారిటీ కమిషన్లు లేవు. అలాగే కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్మూకాశ్మీర్, లఢక్, చండీఘర్, అండమాన్ నికోబార్ దీవులు, డామన్ దయ్యూ, దాద్రానగర్ హవేలి, లక్షద్వీప్, పుదుచ్చేరిలో కూడా మైనారిటీ కమిషన్లు ఏర్పాటు కాలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మిగిలిన రాష్ట్రాలలో మాత్రం వీటిని ఏర్పాటు చేశారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో మైనారిటీలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో ఇక్బాల్ సింగ్ ప్రస్తావించారు. రాష్ట్రాల స్థాయిలో వారి సమస్యలు పరిష్కారం కావాలంటే కమిషన్ల ఏర్పాటు అవసరమని ఆయన తెలిపారు.

గుడుంబా, గంజాయి, డ్రగ్స్‌పై నిరంతరం నిఘా పెట్టాలి

కొత్త ఎక్సైజ్ స్టేషన్ల గెజిట్ విడుదల చేయాలి :మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గుడుంబా, గంజాయి, డ్రగ్స్‌పై అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్ అదేశించారు. రాష్ట్రాన్ని గుడుంబా, గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్, ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పనితీరుపై కమిషనర్ సర్ఫరాజ్‌అహ్మద్, ఉన్నతాధికారులతో మంత్రి సోమవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమో దించిన నూతన ఎక్సైజ్ స్టేషన్ల ఏర్పాటుపై తక్షణం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వ హిస్తూ ఇటీవల ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు పొందిన అధికారులకు తక్షణం పోస్టింగులను ఇవ్వాలని ఆదేశించారు. డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఎంపికైన సబ్ ఇన్‌స్పెక్టర్‌ల సర్వీసును క్రమబద్దీకరించాలని అదేశించారు. నిర్మాణ దశలో ఆగిపోయిన ఎక్సైజ్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ టూరిజం మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, డిప్యూటీ కమిషనర్‌లు డేవిడ్ రవికాంత్, దత్తరాజుగౌడ్, సహాయ కమిషనర్ చంద్రయ్య, డీపీఈఓలు సత్యనారాయణ, రవీంద్రరావు, విజయభాస్కర్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

'సమ్మర్ స్పోర్ట్స్ మీట్' ఆవిష్కరణ

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో 7హెచ్‌స్పోర్ట్స్ సంస్థ వ్యవస్థాపకులు వెంకటేష్ అధ్వర్యంలో 'సమ్మర్ స్పోర్ట్స్ మీట్' వాల్ పోస్టర్, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్ టోర్నమెంట్ పోస్టర్లను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో బాడ్మింటన్, క్రికెట్, స్విమ్మింగ్, స్కేటింగ్, టేబుల్ టెన్నిస్ మొత్తం 5 క్రీడల్లో 10 ఏండ్ల వయస్సు నుంచి 17 ఏండ్ల వయస్సులోపు వారు ఎవరైనా పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ టోర్నమెంట్‌ని ఏప్రిల్, మే, జూన్‌లలో నిర్వహించ బోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కోశాధికారి, ఉప్పల్ ప్రాంతీయ రవాణాధికారి పుల్లెంల రవీందర్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

హీమోఫిలియో రుగ్మతకు ఉచితంగా చికిత్సనందించాలి

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శన



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హిమోఫిలియో రుగ్మత కలిగిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్సనందించాలనీ, జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రుల్లో ప్రత్యేక వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేష్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ హిమోఫిలియా డే సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం దగ్గర ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో అవగాహన దినోత్సవాన్ని ప్లకార్డులు పట్టుకుని నిర్వహించినట్టు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో హీమోఫిలియో వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి ఏడాది ఏప్రిల్ 17న అంతర్జాతీయ హిమోఫిలియో అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. 1969లో ప్రపంచ హిమోపిలీయో ఫెడరేషన్‌ను ప్రారంభించిన ఫ్రాంక్ స్నాబెల్ పుట్టిన రోజు ఏప్రిల్ 17ను, 1989నుంచి అంతర్జాతీయ హైమోపిలియో డే గా జరుపుతున్నారని తెలిపారు. హిమోఫిలియో రుగ్మత ఉన్నట్టు చాలా మందికి తెలియదనీ, ఇది అంటూ వ్యాధి కాదని పేర్కొన్నారు. హీమోఫిలియో చికిత్స కేంద్రాల నిర్వహణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే దశరథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికళ, నాయకులు నందు, కవిత, చిట్టెమ్మ, శిరీష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో ఓపీఎస్ అమలు

ఏప్రిల్ 1 నుంచే వర్తింపు

- సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖుకు ఎన్ఎంఓపీఎస్ కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హిమాచల్ ప్రదేశ్‌లో ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపీఎస్) పునరుద్ధరించబడింది. ఓపీఎస్‌ను అమలు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈనెల ఒకటో తేదీ నుంచి దాన్ని వర్తింపచేస్తున్నట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఓట్ ఫర్ ఓపీఎస్ కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాత పెన్షన్ అందుకుంటున్నారని, ఈ సందర్భంగా వారికి నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ శుభాకాంక్షలు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖుకు కృతజ్ఞతలు ప్రకటించారు. అనంతరం స్థితప్రజ్ఞ, తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో 2003, మే 15 నుంచి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) అమలవు తున్నదని వివరించారు. దానికింద నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకి 1972 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ అమలు చేయుటకు 1,36,000 మంది ఉద్యోగ, ఉపాధ్యా యులకు పాత పెన్షన్ పునరుద్ధరిస్తూ హిమాచల్ ప్రదేశ్‌లో మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మే ఒకటి 2023 నుంచి అక్కడ పూర్తిస్థాయిలో విధివిధానాలతో కూడిన ఓపీఎస్‌కి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిందని పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఎన్‌పీఎస్ కోసం 10 శాతం నిలిపివేయబడుతుందని వివరించారు. ఓపీఎస్ అమలు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులం దరికీ జీపీఎఫ్ ఖాతాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇప్పటివరకు రిటైర్ అయిన వారికి కూడా ఓపిఎస్ ప్రయోజనాలు పునరుద్ధరించబడతాయని క్యాబినెట్ ప్రకటించిందని పేర్కొన్నారు. మిగతా రాష్ట్రాలు కూడా ఓపీఎస్ అమలు చేసి సీపీఎస్ ముక్త్ భారత్ కావాలని కోరారు.

అడవుల విస్తరణలో తెలంగాణనే టాఫ్

- వన్యప్రాణుల సంరక్షణలోనూ భేష్
- నిటిఆయోగ్ నివేదిక అదే చెప్పింది : బోయినపల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అడవుల విస్తరణలో దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో ఉందనీ, వన్యప్రాణుల సంరక్షణలోనూ భేష్‌గా ఉందని నిటి ఆయోగ్ చెప్పిన విషయాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రస్తావించారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. బీజేపీ పాలిత, ఇతర రాష్ట్రాల్లోని కాంపా నిధుల వినియోగంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివేదికలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కరోనా కాలంలోనూ (2019-20, 2020-21, 2021-22) పెద్ద ఎత్తున కాంపా నిధులు వినియో గించుకున్న రాష్ట్రం తెలంగాణనే అని తెలిపారు. ఐఎస్ ఎఫ్ఆర్ నివేదిక ప్రకారం 2015-2021 కాలంలో తెలం గాణ రాష్ట్రంలో 7.7 శాతం అడవుల విస్తీర్ణం పెరిగిందనీ, 2019-2021 కాలంలో 3.07 శాతం అడవుల విస్తీర్ణం పెరిగిందని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో నీటి లభ్యత పెరిగిందనీ, గిరిజనులకు, మహిళలకు ఉపాధి అవకాశా లు పెరిగాయని వివరించారు. కాంపా నిధుల విని యోగం తెలంగాణలో బాగుందని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రులు పలుమార్లు గుర్తుచేసిన విషయాన్ని ప్రస్తావించారు.

చైనా నుంచి పెరిగిన దిగుమతులు

- తగ్గిపోయిన ఎగుమతులు

న్యూఢిల్లీ : 2022-23లో చైనా నుంచి దిగుమతులు 4.16శాతం పెరిగాయి. అదే సమయంలో చైనాకు ఎగుమతులు 28శాతం తగ్గిపోయాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం చైనా నుంచి దిగుమతులు 98.51 బిలియన్ డాలర్లకు చేరగా అక్కడికి ఎగుమతులు 15.32 బిలియన్ డాలర్లకు తగ్గాయి. 2021-22తో పోలిస్తే వాణిజ్య లోటు రికార్డు స్థాయికి పెరిగింది. 2021-22లో 72.91 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ లోటు 22-23కు 83.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఎగుమతులు తగ్గిన నేపథ్యంలో చైనాతో భారత ద్వైపాక్షిక వాణిజ్యం 1.5శాతం తగ్గిపోయింది (115.42 బిలియన్ డాలర్ల నుంచి 113.83 బిలియన్ డాలర్లకు). భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్యానికి సంబంధించి గడచిన ఆర్థిక సంవత్సరంలో అమెరికా అతి పెద్ద భాగస్వామిగా నిలిచింది. ఆ దేశంతో 128.55 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరిగింది. అయితే ద్వైపాక్షిక వాణిజ్యానికి సంబంధించి భారత్, చైనాలు వెల్లడించిన గణాంకాలలో కొంత వ్యత్యాసం కన్పిస్తోంది. సుంకాలు తగ్గించుకునేందుకు భారత దిగుమతిదారులు ఇన్వాయిస్‌ను తక్కువ చేసి చూపడం వల్లనే ఈ తేడా కన్పిస్తోందని వాణిజ్య నిపుణులు అంటున్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే మరో ఉద్యమమే : జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర సచివాలయం ప్రారంభించనున్న ఈ నెల 30వ తేదీ లోపు తమ సమస్యలను పరిష్కరించకుంటే మరో పోరాటానికి సన్నద్ధం అవుతామని వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. సోమవారం హైదరాబాద్‌లో వీఆర్ఏ జేఏసీ సమావేశం చైర్మెన్ ఎమ్.రాజయ్య అధ్యక్షతన జరిగింది. అందులో కో-చైర్మెన్ రమేశ్ బహదూర్, సెక్రటరీ జనరల్ ఎస్‌కే దాదేమియా, కన్వీనర్లు వంగూరు రాములు, ఎస్.గోవింద్, షేక్ మొహమ్మద్ రఫీ, వెంకటేశ్ యాదవ్, కావలి మాధవ్ నాయుడు, షేక్ అజీజ్, పి.రాజయ్య, వి.ఉమా మహేశ్వర్‌రావు, డి.రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి కేటీఆర్ నాలుగుసార్లు జేఏసీతో చర్చలు జరిపి తమ పోరాటం న్యాయమైనదని చెప్పారన్నారు. తనను నమ్మి సమ్మె విరమించాలని చెప్పి ఇప్పటి వరకూ సమస్యల్ని పరిష్కరించకపోవడం దారుణమని విమర్శించారు.

మా పార్టీపై తీవ్ర నిర్బంధం

- వైఎస్ఆర్‌టీపీ నేత గట్టు రామచందర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైఎస్ఆర్‌టీపీపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని మోపుతున్నదని ఆ పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యులు గట్టు రామచందర్‌రావు ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ దీక్షలకు న్యాయస్థానం ద్వారా అనుమతి కోరతామన్నారు. వాటిని ఆపేదే లేదని తెలిపారు. అందుకోసం అఖిల పక్ష పార్టీల మద్దతు తీసుకుంటాన్నామనీ, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. దీక్షకు 39 ప్రజా సంఘాల మద్దతు తెలిపాయని వివరించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిర్మల్ జిల్లా జెడ్పీటీసీ ఫోరమ్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, సారంగాపూర్ జెడ్పీటీసీ పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం జూబ్లిహిల్స్‌లోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో రాజేశ్వర్ రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.

స్థానిక సంస్థల ప్రతినిధుల సమస్యలపై పోరాటం

- రాజీవ్ గాంధీపంచాయతీ రాజ్ సంఘటన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్థానిక సంస్థల ప్రతినిధుల సమస్యలపై పోరాటం చేయాలని టీపీసీసీ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ నిర్ణయించింది. సోమవారం ఇందిరాభవన్‌లో సంఘటన్ చైర్మెన్ రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ లోపభూయిష్టంగా మారిందనీ, సర్పంచ్‌లు నిధులు లేక అల్లాడిపోతున్నారనీ, చేసిన పనులకు డబ్బుల్లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

మార్గమధ్యంలో రాహుల్‌తో...

కర్ణాటకలో ఎన్నికల ప్రచారం ముగించుకుని ఢిల్లీ వెళ్తూ మార్గమధ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, నదీమ్ జావిద్ లు కలిశారు.

సత్యాగ్రహ దీక్షకు తరలిరండి :మల్లు రవి

మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో పేపర్ల లీకేజీకి వ్యతిరేకంగా, సీబీఐతో విచారణ జరిపించాలనే డిమాండ్‌తో నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షకు యువత తరలి రావాలని టీపీసీసీ సీనియర్ నాయకులు మల్లు రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి పిలుపునిచ్చారు.

కరీంనగర్ నుండే బీసీ నియోజక వర్గ కమిటీల నిర్మాణం: దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా, పూర్తిస్థాయి నియోజక వర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్టు బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 18 ,19 తేదీల్లో కరీంనగర్ టౌన్, ఇతర నియోజక వర్గాల్లో తమ బృందం పర్యటిస్తుందని తెలిపారు. నియోజకవర్గ, బ్లాక్ కమిటీలను వేస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూముల్లో.. గుడిసెలు వేసుకొన్న పేదలకు పట్టాలివ్వాలి

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి :
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్

- మండుటెండలో భారీ ప్రదర్శన, కలెక్టరేట్ ఎదుట ధర్నా
- అదనపు కలెక్టర్‌కు దరఖాస్తులు, మెమోరాండం



నవతెలంగాణ-పాల్వంచ

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇంటి స్థలానికి పట్టాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వందలాది మంది పేదలు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలోని కేఎస్ఎం బంక్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు దరఖాస్తులు, వినతిపత్రాలు అందజేశారు. ఈ ర్యాలీ, ధర్నాకు జిల్లా వ్యాప్తంగా నిరుపేదలు వందల సంఖ్యలో మండుటెండలో చంటి పిల్లలతో సహా తరలివచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పేదలు ఎండకు ఎండి, వానలకు తడిసి, చలిలో కూడా.. విష పురుగుల మధ్య జీవనం సాగిస్తున్నారని, మంచినీరు, కరెంట్ లేకపోయినా ఇంటి స్థలం కోసం అనేక బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో వివిధ రకాల కూలి పనుల కోసం అనేక మండలాల నుంచి వచ్చిన పేదలు ఇంటి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

చుంచుపల్లి మండలంలో సర్వే నెంబర్ 137/1.. 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో 500 గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని, ఇల్లందు మండలం బాలాజీ నగర్‌లో సర్వే నెంబర్ 506లో 30 గుడిసెలు, సీఎస్పీ బస్తీలో సర్వే నెంబర్ 627లో 200 గుడిసెలు, సుజాత నగర్ మండలంలో పాత అంజనాపురం గ్రామంలో 200 గుడిసెలు, రాఘవాపురం గ్రామంలో 40 గుడిసెలు, కాసాని లక్ష్మీనగర్‌లో 40 గుడిసెలు, పాల్వంచ మండలంలో సర్వే నెంబర్ 444 పాలకోయతండా ప్రియదర్శిని కాలనీల్లో 130 కుటుంబాలు నివసిస్తున్నారని తెలిపారు. వీరందరికీ వెంటనే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శెట్టి వినోద, జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్, జిల్లా నాయకులు దొడ్డ రవికుమార్, భూక్య రమేష్, సందకూరి లక్ష్మి, గండమాల భాస్కర్, సోలం నాగరత్నం, కోటా బాలకృష్ణ, జబ్బ సంధ్యారాణి, భారతమ్మ, ప్రేమ్ కుమార్, సిద్దెల రాములు, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభకు అభినందనలు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నాచారం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ ప్రాంగణం నామకరణంతో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభ జనగామలో జరుపుకోవడం అభినందనీయమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని నెమరు వేసుకోవడం మంచి విషయమన్నారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభ వాల్ పోస్టర్‌ను సోమవారం హైదరాబాద్ హబ్సిగూడలోని ఓ ప్రయివేటు కార్యక్రమంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆధునీకరణ ఉపాధి కల్పన కోసం రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులకు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేసినట్టు తెలిపారు. వృత్తిదారులకు సబ్సిడీలు అందజేసి బతుకు భరోసా కల్పించారని చెప్పారు. ఉద్యమాల ఖిల్లా జనగామ జిల్లాలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభ ఈనెల 29, 30 తేదీల్లో జరుపుకోవడం అభినందనీయమన్నారు. మహాసభ విజయవంతం కోసం తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం నిర్వహిస్తూ అనేక విజయాలు సాధించిన రజక వృత్తిదారుల సంఘానికి ప్రజలు అండగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, అధ్యక్షులు నరేష్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్, నాయకులు మదర్, ఐలయ్య, రంగన్న, రమేష్ పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడింది టీడీపీనే

ఎన్టీఆర్‌భవన్ ఇఫ్తార్‌లో చంద్రబాబు



నవతెలంగాణ - హైదరాబాద్

తెలుగుదేశం తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో సోమ వారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆహ్వానం మేరకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎప్పుడు చూసినా మత ఘర్షణలతో కర్ఫ్యూ వాతావరణంతో ఉండే హైదరాబాద్‌లో మత సామరస్యాన్ని నెలకొల్పిన ఘనత టీడీపీకే దక్కిందని ఆయన అన్నారు. కర్ఫ్యూ సిటీని వ్యాక్సిన్ కేంద్రంగా మార్చేశామని వ్యాఖ్యానించారు. టీడీపీ పాలనకు ముందు, తరువాత హైదరాబాద్‌ను చూడాలని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం హయాంలో 14 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా అమలు చేసినట్టు గుర్తు చేశారు. అంతకుమునుపు హజ్ యాత్రకు ముస్లింలు వెళ్లాలంటే ముంబయి వెళ్లాల్సి వచ్చేదనీ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లోని అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌజ్‌ను నిర్మించి ఇక్కడి నుంచే వెళ్లటానికి నేరుగా విమానాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని ఏర్పాటు చేశామనీ, ముస్లింలకు రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, దుకాన్ మకాన్లు పెట్టడం, షాదీఖానాలు ఏర్పాటు చేయటం, మసీదులకు ఆర్థిక సహాయం వంటివి చేసినట్టు చెప్పారు.

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో మంచి పనులు చేసినవారికి అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలతో ముస్లింలు పవిత్రలవుతున్నారని ఆయన అన్నారు. క్రమశిక్షణ, ధాతత్వం, ధార్మికతల కలయికగా రంజాన్ మాసం నిర్వహించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బక్కని నర్సింహులు, రాష్ట్ర పార్టీ సమన్వయ కర్త కంభంపాటి రామ్మోహన్ రావు, జాతీయ కమిటీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ అధికార ప్రతినిధి టి. జ్యోత్స్న, ఉపాధ్యక్షులు అలీ మస్కతీ, వాసిరెడ్డి రామ నాథం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు కనగల సాంబశివరావు, రవీంద్ర చారి, కార్యదర్శిలు షేక్‌బాబా ఖాదర్, సాయితులసి, తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయరామ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రవీందర్, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్, ఆరీఫ్, అజ్మీర రాజునాయక్, బండారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పైగా ప్యాలెస్ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బేగంపేటలోని పైగా ప్యాలెస్‌ను రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా స్వాధీనం చేసుకున్నది. హైదరాబాద్ బేగంపేటలోని చిరాన్ పోర్ట్‌లేన్‌లోని పైగా ప్యాలెస్‌లో గతంలో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఉండేది. ప్రస్తుతం కాన్సులేట్ జనరల్ అక్కడ్నుంచి తరలి వెళ్లడంతో ప్రభుత్వం దీన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, యూఎస్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

సంక్షేమమే సగం బలం

- సిద్దిపేట అభివృద్ధి తెరిచిన పుస్తకం
- కాళేశ్వరం నీళ్లతోనే కల్పతరువు
- సిద్దిపేట జిల్లాకు అర్బన్ మండలం హైటెక్ సిటీ : మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ - సిద్దిపేట అర్బన్

ప్రజల సంక్షేమమే పాలకులకు సగం బలమని ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో వచ్చిన కాళేశ్వరం నీళ్ల పుణ్యమా అని నేడు నియోజకవర్గ స్థాయిలో కష్టాలు పోయి కల్పతరువు వచ్చిందన్నారు. నియోజకవర్గస్థాయిలో నాడు రూ.30 కోట్ల పంట పండితే.. నేడు రూ.300 కోట్ల పంట పండుతుందన్నారు.

జిల్లావ్యాప్తంగా యాసంగిలో రూ.1,500 కోట్ల పంట కొనుగోలు చేయనున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు విలువ, గౌరవం పెరిగిందని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధి తెరిచిన పుస్తకమని, కేసీఆర్ పథకాలు అందని ఇండ్లు ఉన్నాయా అని అన్నారు. నాడు ట్యాంకర్లతో నీళ్లు పోసుకుని బతుకమ్మలు వేసే వాళ్లమని, కనీసం చేపలు బతకడానికి కూడా నీళ్లు ఉండేవి కావని, నేడు ఎండాకాలంలోనూ చెరువులు మత్తడి దూకుతూ నిండుకుండలా కనిపిస్తున్నా యన్నారు. సిద్దిపేట సర్కార్ దవాఖానలో అన్ని రకాల పరికరాలతో కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. జిల్లాకు అర్బన్ మండలం హైటెక్ సిటీగా మారిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. నంది ఎల్లయ్య ఐదు సార్లు గెలిచి రైలు తీసుకురాలేదని, కేసీఆర్ కృషితో సిద్దిపేటకు రైలు వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డప్పు చప్పుళ్లతో కోలాటాలతో తరలివచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ చీఫ్ వెంకటేశ్వరరావు, జెడ్పీ చైర్మెన్ రోజాశర్మ, సుడా చైర్మెన్ రవీందర్ రెడ్డి, ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్‌రావు, కార్యదర్శి రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుపాకుల బాల్ రంగం, ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ అర్బన్ మండల శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, స్థానిక ప్రజాప్రతినిధులు, మిట్టపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జేపీ యాదవ్, పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ దారుణ హత్య

యాక్సిడెంట్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నం

- ప్రధాన నిందితుడు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- ఐదుగురుపై కేసు నమోదు చేసిన పోలీసులు
- భూ లావాదేవీలు, ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం
- జాతీయ రహదారిపై కుటుంబీకులు, కాంగ్రెస్ నాయకుల ధర్నా
- కేసు వివరాలు వెల్లడించిన డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ కుషాల్కర్


హత్యకు గురైన కరుణాకర్‌రెడ్డి (ఫైల్), ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కుటుంబీకులు,

నవతెలంగాణ-కొత్తూరు

యువకుడిని కిడ్నాప్ చేసి, దారుణంగా చావబాది హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు పరారీలో ఉన్నారు. నిందితుల కోసం పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ కుషాల్కర్, సీఐ బాలరాజు సోమవారం మీడియాకు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మామిడి కరుణాకర్ రెడ్డి (29) కొత్తూరు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్‌గా పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. కొంతకాలంగా కొత్తూరు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డికి, ఇతని మధ్య గొడవలు కొనసాగుతున్నాయి. గతంలో మృతుడు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ ప్రధాన అనుచరుడిగా ఉండేవాడు. ఆ సమయంలో ఎంపీపీ చేసిన భూ అక్రమాలు, ఆర్థిక లావాదేవీలు మృతునికి పూర్తిస్థాయిలో తెలియడంతో అవి ఎక్కడ బయటపడతాయోననే నేపంతోనే హత్య చేసినట్టు తెలుస్తోంది. ఆదివారం సాయంత్రం చికెన్ తీసుకురావడానికి తన మామ శ్రీధర్ రెడ్డితో కలిసి కారులో కరుణాకర్‌రెడ్డి బయలుదేరారు. శ్రీధర్ రెడ్డి తన బంధువును మామిడిపల్లిలో దించి తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా తీగాపూర్ సమీపంలోని బ్రిడ్జ్ వద్ద నిందితులు పిన్నింటి విక్రం రెడ్డి, పిన్నింటి విష్ణువర్ధన్ రెడ్డి, ఆరిఫ్, చిట్టేడి అరుణ్ కుమార్ రెడ్డి స్కార్పియో వాహనంతో వీరిని అడ్డుకున్నారు. నిందితులు.. శ్రీధర్‌రెడ్డిని కొట్టి ఎవరికైనా చెప్తే 'నిన్ను చంపేస్తాం' అంటూ బెదిరించి అతని ఫోన్‌ను బద్దలు కొట్టారు. అనంతరం కరుణాకర్ రెడ్డిని బలవంతంగా ఈడ్చుకొని తమ వాహనంలో ఎక్కించుకొని చేగురు వైపు వెళ్లిపోయారు. ఈ క్రమంలో అతన్ని తీవ్రంగా కొట్టి చంపినట్టు తెలుస్తోంది. అనంతరం గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి.. శంషాబాద్ వద్ద ప్రమాదం జరిగిందంటూ ఎమర్జెన్సీ వార్డులో కరుణాకర్‌రెడ్డిని అడ్మిట్ చేసి, పరారయ్యారు. కాగా, రాత్రి 10 గంటల సమయంలో కాంటినెంటల్ హాస్పిటల్ నుంచి పోలీసులకు ఫోన్ రాగా.. వారు శవాన్ని చూసి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహం కరుణాకర్ రెడ్డిదేనని అతని బంధువులు ధృవీకరించారు. హాస్పటల్ సీసీఫుటేజ్ ఆధారంగా కిడ్నాప్ చేసిన వ్యక్తులే అక్కడ సీసీ టీవీ ఫుటేజ్‌లో ఉన్నట్టు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, తమ కుమారుని మృతి వార్త తెలుసుకున్న ఆ కన్నతల్లి గుండె బరువైంది. ఆమె తెల్లవార్లు తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట రోధిస్తూ కూర్చుంది. కనిపించిన ప్రతి ఒక్కరిని కాళ్లు పట్టుకొని తనకు న్యాయం చేయాలని, తన కొడుకును చంపిన వారిని జైలుకు పంపి తగిన శిక్ష పడేలా చేయాలని రోధిస్తుండటంతో అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడిపెట్టించింది. ఆమెతో పాటు మల్లాపూర్ గ్రామస్తులూ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని నిందితులను అరెస్టు చేసేంత వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకూర్చున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కొత్తూరు పాత జాతీయ రహదారిపై మృతుని తల్లితో కలిసి ధర్నా చేపట్టారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

29న చలో హైదరాబాద్ : సీఐటీయూ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలనీ, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు ప్రకటించారు. ఆ రోజు లేబర్ కమిషనరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హమాలీల చలో హైదరాబాద్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపాలస్వామి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కార్యదర్శులు రాగుల రమేష్, ముత్యంరావు, బలరామ్, విఠల్, రాజయ్య, తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులకు మాదిరిగానే హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ గోదాముల్లో పని చేస్తున్న సివిల్ సప్లరు, జీసీసీ, బేవరేజెస్, ఎఫ్‌సీఐ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐఎల్ఓ తీర్మానం ప్రకారం 50 కేజీల బరువులను నిషేధించాలన్నారు. హమాలీలందరికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కుల కల్పించాలని కోరారు. ఐకేపీ హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. 55 ఏండ్లు పైబడిన హమాలీలకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.

విద్యుత్ ఉద్యోగుల ఫిట్‌మెంట్ సమీక్షించాలి

- 7 శాతం పెంపుతో 90శాతం ఉద్యోగులకు నష్టం
- భవిష్యత్ పోరాటాలకు సిద్ధంకండి : టీఎస్‌యూఈఈయూ రాష్ట్ర కమిటీ పిలుపు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఉద్యోగులకు యాజమాన్యం ప్రకటించిన ఏడు శాతం ఫిట్‌మెంట్ నిర్ణయాన్ని పునఃస్సమీక్షించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నిర్ణయం వల్ల 90 శాతం మంది ఉద్యోగులకు నష్టం జరుగుతుందని స్పష్టంచేసింది. సోమవారం నాడిక్కడ జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఈశ్వరరావు, వీ గోవర్థన్, సీఐటీయూ కార్యదర్శులు భూపాల్, జే వెంకటేష్, టీఎస్-ఎస్పీడీసీఎల్ అధ్యక్షులు ఎస్ చంద్రారెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, కే సత్యం, ఎమ్ ప్రసాద్, రాష్ట్ర నాయకులు జే బస్వరాజ్, జే ప్రసాద్‌రాజుతో పాటు ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. యాజమాన్య నిర్ణయం వల్ల సర్వీసు తక్కువగా ఉన్న ఆర్టిజన్లు, జేఎల్ఎమ్, ఏఎల్ఎమ్ ఎల్డీసీ, యూడీసీలకు నష్టం జరుగుతుందని రాష్ట్ర కమిటీ తెలిపింది.

ఉద్యోగులకు పెద్ద ఎత్తున నష్టం కలిగిస్తూ, అన్యాయానికి గురిచేస్తున్న యాజమాన్య నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ నిర్ణయాన్ని సవరించాలని కోరుతూ కలిసివచ్చే కార్మిక సంఘాలతో ఆమోదయోగ్యమైన వేతన సవరణ, ఆర్టిజన్ కన్వర్షన్, సమాన సర్వీస్-రూల్స్, 6,500 మంది అన్‌మ్యాన్డ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీనికోసం అవసరమైన కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

450 స్కీములను వివరించేలా అన్ని గ్రామాలకు ప్రచార రథాలు

- తెలంగాణలో సాధ్యమైన ఈ పథకాల అమలు మహారాష్ట్రలో సాధ్యం కాదా?: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో సాధ్యమయ్యే పథకాలు మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కావని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 450 స్కీములపై మహారాష్ట్రలోని పలు గ్రామాల్లో ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఔరంగాబాద్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు కేవలం ఓట్లు, సీట్ల రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణకు కేసీఆర్ పాలన స్వర్ణయుగమని అభివర్ణించారు.

రైతుబంధు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ధాన్యం సేకరణ, రైతుబీమా, రైతు వేదికల నిర్మాణం, మిషన్ కాకతీయ, వ్యవసాయ యాంత్రీకరణ, రాయితీపై విత్తనాల సరఫరా, సబ్సిడీకి సూక్ష్మ సేద్యం పరికరాల పంపిణీ, గురుకుల పాఠశాలలు, కళాశాలల నిర్వహణ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం, కిశోర బాలికలకు హెల్త్ కిట్లు, వందకు పైగా డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు తదితర వాటితో కేసీఆర్ పాలనలో మార్పు వచ్చిందని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 24న ఔరంగాబాద్‌లో జరిగే సభ ద్వారా కేసీఆర్ వీటిని నివేదించనున్నారనీ, ఈ సందర్భంగా ప్రతీ పల్లె గులాబీమయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి బీబీ పాటిల్, ఐడీసీ చైర్మెన్ వేణుగోపాలాచారి, బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర కిసాన్ సమితి అధ్యక్షుడు మాణిక్ కదం, మాజీ ఎమ్మెల్యే శంకరన్న ధోంగే, యువ నాయకులు అంకిత్, శివాంక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హీమోఫిలియో వ్యాధిపై అవగాహన

- ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్



నవతెలంగాణ-కాప్రా

హీమోఫిలియో వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ హీమోఫిలియో దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కాప్రాలో ఎన్పీఆర్డీ అధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోవిడ్ 19 హీమోఫిలియోతో బాధపడే వారికి అనేక సమస్యలు తెచ్చిపెట్టిందన్నారు. హీమోఫిలియోతో బాధపడే వారికి చిన్న గాయం అయినా రక్తం గడ్డకట్టకపోవడంతో రక్తస్రావం ఎక్కువగా జరిగి మరణించే ప్రమాదం ఉందన్నారు. హీమోఫిలియో-ఏ ప్రతి 10,000 మందిలో ఒక్కరికి, హీమోఫిలియో-బీ ప్రతి 20,000 మందిలో ఒక్కరికి వస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయని తెలిపారు. హీమోఫిలియో-ఏ కంటే హీమోఫిలియో-బీ నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. స్త్రీల కంటే పురుషులలో ఇది ఎక్కువగా ఉంటుందన్నారు.

దేశంలో హీమోఫిలియో ఉన్న వారికి ఆరోగ్య సంరక్షణ అందించడంలో కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. హీమోఫిలియో రోగ నిర్ధారణ, చికిత్సకు మన దేశంలో అవసరమైన పరికరాలు అందుబాటులో లేవన్నారు. కావునా ఈ వ్యాధి చికిత్స కోసం అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుల్లో రోగనిరోధక శక్తిని పెంచేందుకు ముందస్తు చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణతోపాటు మిగతా రాష్ట్రాల్లో ఉచితంగానే చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, మోతి బాయి, చందు లాల్, మంగియా పాల్గొన్నారు.

గ్రీన్‌చాలెంజ్‌లో మొక్కలు నాటిన మేడే రాజీవ్‌సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంపీ సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను స్వీకరించి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టానని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని నాచారంలో ఉన్న తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి, ఉద్యోగులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ సంతోష్ కుమార్ చేపట్టిన మహోద్యమంలో భాగంగా తమ వంతుగా మొక్కలు నాటి మద్దతు తెలియజేస్తున్నాయని వివరించారు. ఆయన తలపెట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ గొప్ప ఉద్యమంలా దేశవ్యాప్తంగా సాగుతున్నదని చెప్పారు. వృక్షో రక్షతి రక్షిత: అని పెద్దలన్నారని, ఇప్పుడు మనం చెట్లను రక్షిస్తేనే రానున్న రోజుల్లో అవి మనల్ని రక్షిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఈ చాలెంజ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హెచ్‌పీఎస్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ బ్రాంచీలో 2023-24వ సంవత్సరానికి ఒకటో తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశానికి షెడ్యూల్ కులాల బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ కోటాలో జిల్లాకు రెండు సీట్లు మాత్రమే కేటాయించినట్టు ఆయన తెలిపారు. నాంపల్లిలోని ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయం, చంద్ర విహార్ భవనంలోని ఎనిమిదో అంతస్తులో దరఖాస్తులు ఫారాములు లభిస్తాయని, పూర్తిచేసిన దరఖాస్తులను మే 1వ తేదీ సాయంత్రం 5గంటల లోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2017 జనవరి 1 నుంచి 2017 డిసెంబర్ 31లోపు జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. రెండు లక్షలకు మించ రాదని చెప్పారు. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, నివాస, పుట్టిన తేదీ ధ్రువీ కరణ, ఆధార్ జిరాక్స్ పత్రాలను జత చేయాలని చెప్పారు. డ్రా తేదీని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కార్యాలయంలో సంప్రదించాలని, అర్హులైన విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

'వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా'



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాల్టీ 22 వ వార్డు అభివద్దే ధ్యేయంగా పనిచేస్తానని కౌన్సిలర్ కోసిక ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాల్టీ కమ్మగూడ 22వ వార్డు పరిధిలోని టీచర్స్ కాలనీ రోడ్ నెంబర్ 2లో రూ.5 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీ చైర్ పర్సన్ మల్ రెడ్డి, అనూరాధ రాంరెడ్డి సహకారంతో తన వార్డును అన్ని విధాలా అభివద్ధి చేస్తానని ధీమా వ్యక్తంచేశారు. గడిచిన మూడేండ్ల కాలంలో తన వార్డు ఎన్నో విధాలుగా అభివద్ధి చేశానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చెరువు సుందరీకరణ పనులు త్వరితగతిన చేయాలి

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- మీర్‌పేట్‌లో మంత్రాల చెరువు సందర్శన



నవతెలంగాణ - మీర్‌పేట్

మంత్రాల చెరువు సుందరికరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువును సందర్శించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. చెరువులను కబ్జాదారుల నుండి కాపాడటం కోసం చెరువులలో మురుగు కలువకుండా కాపాడేందుకు చెరువులను సుందరీకరణ చేస్తున్నట్టు తెలిపారు. స్థానిక ప్రజల అవసరాల కోసం మంత్రాల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, లైటింగ్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్కులు దాదాపు 3కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తు న్నట్లు పేర్కొన్నారు. పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ గోపీనాథ్, బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, రామిడి రాం రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి లక్ష్మీ 18నెలల కూతురు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రి ఖర్చుల కోసం స్థానిక కార్పొరేటర్ బైగళ్ల బాలమణి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఆస్పత్రిలో వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని సంబంధించిన ఎల్‌ఓసిని మంత్రి సబితా ఇంద్రారెడ్డి బాధితురాలు లక్ష్మీకి అందజేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి లక్ష్మీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బైగళ్ల ఓం ప్రకాష్, సహదేవ్, జలిగం జంగయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసం ఉండి ఇఫ్తార్ విందులు నిర్వహిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం జల్ పల్లిలో జల్‌పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్, రిప్రజెంట్ వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్ లు





ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం ఉపవాస దీక్షల విరమణలో పాల్గొని, వారికి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని మతాలకు, కులాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తున్నారని, దసరా పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ, క్రిస్మస్ సందర్భంగా కానుకలు, రంజాన్‌కు తోఫా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మజర్ అలీ, నాయకులు సావుద్ అవల్లి, కె. లక్ష్మీనారాయణ, జల్‌పల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ఎక్బాల్ బిన్ ఖలీఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, మున్సిపల్ ఉపాధ్యక్షులు దూడలశ్రీనివాస్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం కార్మిక విభాగం అధ్యక్షులు జీ. దామో దర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అఫ్జల్, ఉపాధ్యక్షులు ఎండి సాదిక్, బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కెమూరి నిరంజన్ నేత, మీడియా ఇన్‌చార్జీ,మాజీ ఆర్మీ మెన్ వాసుబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నం రాజేష్, 16వ వార్డు అధ్యక్షులు నాగేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దూడల సుధాకర్ గౌడ్, సూరెడ్డి సత్తి రెడ్డి, బర్కత్ అలీ, కొంగర సుభాష్, అనుష్ గౌడ్, మన్నన్ భాయ్ ,మైనార్టీ యూత్ నాయకులు హుస్సేన్, ఇంద్రిస్, సామ్ ఖాన్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే పేదరికం పెరుగుతుంది

- సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రాత్లావత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

బీజేపి కో హటావో ..దేశ్ కో బచావో. అంటూ సీపిఐ ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో సీపీఐ సిటీ కార్యవర్గ సభ్యులు రాత్లావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.... దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మరింత పేదరికం పెరుగుతుందని, నిరుపేదల పరిస్థితి దారుణంగా ఉంటుందని అన్నారు. దేశంలో బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఎలక్షన్ సమయంలో విదేశాలలో ఉన్న నల్ల ధనాన్ని తెస్తానని, ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని, సంవత్సరానికీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతులకు అన్ని విధాల సహకరిస్తామనీ, మహిళలకు జనాభా ప్రాతిపదికన చట్ట సభలలో చోటు కల్పిస్తామనీ దేశ జీడిపి పెంచుతామనీ రకరకాల మాటలు చెప్పి గద్దె నెక్కిన తర్వాత మతాల పేరిట, కులాల పేరిట దళితులపై, మైనారిటీలపై అనేక దాడులు చేస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం వస్తే నిరుపేదలు మళ్లీ అడవుల పాలయ్యే అవకాశం ఉందని వివరించారు ఈ కార్యక్రమంలో షేక్ మహమూద్ సీపిఐ ఐ.ఎస్.సదన్ డివిజన్ కార్యదర్శి అమీన, రాజు, దశరథ్, అజయ్, రేష్మ, అజీం, పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

జనవాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు



నవతెలంగాణ- ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లో సర్వే నెంబర్ 130,131 ఇంటిపై సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నందుకు కాలనీ వాసులు నిరసన తెలిపారు. సమస్యను మునిసిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే ఆయన స్పందించి మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టవర్ వల్ల తమ కాలనీ వాసులకు చుట్టు పక్కల ప్రజలకు ముఖ్యంగా చిన్నపిల్లలకు, గర్భిణులకు పర్యావరణానికి రేడియేషన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని కలెక్టర్‌తో విన్నవించుకున్నారు. అదేవిధంగా ఈ టవర్‌కు దగ్గరగా ఉర్దూ మీడియం పాఠశాల అంగన్వాడి సెంటర్ ఉన్నందున ఇట్టి సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకూడదని కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లో జనవాసాల మధ్య ఎలాంటి సెల్ టవర్లు నిర్మించకుండా ప్రజల ఆరోగ్యం పర్యావరణాన్ని ముప్పు వాటిల్లకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మీనా గౌడ్ , జగదీష్ , వేణు కాలని వాసులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలను తరిమికొట్టాలి

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-హైదరాబాద్

మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకునే మతతత్వ పార్టీలకు చివరిగీతం పాడాలని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. డివిజన్‌లోని బ్యాంక్ కాలనీ లోగల 'దర్గా షా హజ్రత్ మదీనా। జవిడ్ భాయ్ వారి ఆధ్వర్యంలోనిర్వహించిన 'ఇఫ్తార్ తోఫా', 'ఇఫ్తార్ విందు' కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ సర్వమత ఔన్నత్యాన్ని తెలిపే విధంగా ప్రతీ పండగలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. హిందువులకు బతుకమ్మ పండుగకు, క్రిస్టియన్లకు క్రిస్మస్ పండుగకు, ముస్లింలకు రంజాన్ పండుగకు నూతన వస్త్రాలను ప్రభుత్వం తరుపున కానుకగా ఇస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, దర్గా అధ్యక్షులు జావిద్ భాయ్, ఏక్ మినర్ మస్జిద్ అధ్యక్షులు కాజా మొయినుద్దీన్, మాకడూమ్, సబర్ పాషా, ఫరూక్, బాబా భాయ్, బజార్ జగన్నాథ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



రామంతపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హైదరాబాద్

రామంతపూర్ డివిజన్‌లో కోటి ఐదు లక్షల రూపాయలతో స్ట్రాంగ్ వాటర్, సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదయ్య హోటల్ నుంచి వివేక్‌నగర్ వరకు స్ట్రాంగ్ వాటర్ పనులతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందనితెలిపారు. అభివద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల తావు లేకుండా అభివద్ధి చేస్తామని వారు పేర్కొన్నారు. డీసీ అరుణకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేత, బీజేపీ నాయకులు అశోక్ రాజా, అరుణ, బాలమణి, ఉపేందర్ జగదీష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కారించాలని కార్పొరేటర్‌కు వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలోని తిరుమల నగర్ కాలనీ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం 26వ డివిజన్ కార్పొరేటర్ రామిడి కవిత రాంరెడ్డికి తిరుమల నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఫేస్ -2 కాలనీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి రాఘవేందర్ రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు, కృష్ణ వాటర్ పైపులైన్ నిర్మాణ పనులు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కాలనీలో కుక్కల బెడద అధికమైందన్నారు. రోడ్డు నెంబర్ 15 శివాలయం వరకు బిటి రోడ్డు పూర్తి చేయాలని కోరారు. కాలనీలో అంతర్గత రహదారులను పూర్తి చేసి కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యల పరిష్కారం కోసం మం త్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కారించనున్నట్టు హామీ ఇచ్చారు.

పోచారంలో దోమల నివారణకు చర్యలు : చైర్మెన్ కొండల్‌రెడ్డి



నవతెలంగాణ- పోచారం

పోచారం మున్సిపాలిటీలో దోమల నివారణకు తగిన చర్యలు తీసుకున్నట్టు మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడాలో వార్డ్ కమిటీ మీటింగ్ జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని వార్డులో పారిశుద్ధ్యం, దోమల నివారణ, తదితర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమిషనర్ సురేష్ కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గొంగల్లా బాలేష్ వివిధ కాలనీల ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు



'గొప్పగా జరుపుకొనే పండుగల్లో రంజాన్ ఒకటి'

- ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, బలాల

నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో కుల మతాలకతీతంగా ముస్లిం సోదరులకు అత్యంత గొప్పగా జరుపుకొనే పండుగల్లో రంజాన్ పండుగ ఒకటని, ఈ పండుగ వచ్చిందంటే రాష్ట్రంలో ప్రత్యేక సందడి నెలకొంటుందని చంద్రాయన్ గుట్ట ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, బలాల అన్నారు. నియోజకవర్గంలో ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ప్రత్యేక నమాజ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు తమ పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో సంతోషంగా నిర్వహించుకుంటున్నారని గుర్తు చేశారు క్రిస్మస్‌కు దుస్తులు, రంజాన్‌కు దుస్తులు అందజేసి ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నామన్నారు. బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ ఒలంపియాడ్ పరీక్షల్లో లార్డ్స్ విద్యార్థుల సత్తా



నవతెలంగాణ-మీర్‌పేట్

ఐఐటీ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయిలో జరిగిన పరీక్షల్లో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లెల్లగూడ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు జరిగిన పరీక్షల్లో కేవలం లార్డ్స్ హై స్కూల్ జిల్లెల్లగూడ నుంచి 44 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. తమ బ్రాంచ్ నుంచి మొత్తం 73 మంది ఈ పరీక్షల్లో పాల్గొనగా 44 మంది స్టేట్ ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో 23 మంది మొదటి స్థానం, 11 మంది రెండో స్థానం, 10 మంది మూడో స్థానం సాధించారని ఆయన చెప్పారు. ఐఐటీ ఒలంపియాడ్ పేరుతో విద్యార్థుల్లో దాగిఉన్న టాలెంట్ ను వెలికి తీస్తున్న ఈ అభ్యాస్ చైర్మెన్ ను విద్యాసంస్థలను, విద్యార్థుల తల్లిదండ్రులను ముఖ్య అతిథులు ప్రశంసించారు. లార్డ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీలత, అనురాధ, ప్రిన్సిపల్ సతీష్ కుమార్, పలు బ్రాంచ్ ల ప్రిన్సిపాళ్ళు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శారదానగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం

శారదానగర్‌లో చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలిచి వాహనదారులకు, కాలనీ వాసులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దాంతో రోడ్ల మరమ్మతులు మొదలుపెట్టారు. వాటిని సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో లెవెల్ సరి చూసుకుంటూ రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వీలైనంత త్వరగా సిసి రోడ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర తేజ, భాజపా డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి , నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, అరుణ్, లక్ష్మణ్ , శారద నగర్ కాలనీ సంక్షేమ సంఘం తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా పరిష్కరించాలి



నవతెలంగాణ- ఘట్కేసర్

గ్రామంలోని కొన్ని కాలనీలలో నీళ్ల సమస్యలు లేకుండా చూడాలని సర్పంచ్ ఏనుగు కావేరి మచందర్ రెడ్డి అన్నారు. ఔషపూర్ గ్రామ పంచాయితీలోని గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నీళ్లకి సంభందించి ఈ ఈ నర్సింహ్మలు గ్రామాన్ని పరిశీలించారు గ్రామంలో సమస్యలపై ప్రజలతో చర్చించారు. నీళ్ల లేని కాలనీలో నీళ్ళ అందించే విధంగా చూడాలని అధికారులను సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో ముఖ్యంగా కేపాల్ దగ్గర నూతనంగా ఏర్పడినటువంటి గోల్డెన్ వ్యాలీ కాలనీలో నివాసం ఉండేవారికి నీళ్ళ సరఫరా చేయవలసిందిగా సర్పంచ ఈఈని కోరారు. డీఈఈ మహేందర్, ఏఈఈలు రాహుల్, హరిణి, పంచాయతీ కార్యదర్శి సునీత, నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం



నవతెలంగాణ-నాగోల్

మండుతున్న ఎండలకు వేసవితాపంతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ నిర్వాహకులను అభినందించారు. సోమవారం నాగోలు చౌరస్తాలో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవికాలం చలివేంద్ర ప్రారంభ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ ఎండలకు వడదెబ్బ తగిలే ప్రమాదాలు లేకపోలేదని దానికి సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తూ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ ,శ్యామల రెడ్డి ,రమేషు ,విటల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



ఉగాది జాతీయ బంగారు నంది అవార్డు అందుకున్న కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-హైదరాబాద్

డివిజన్ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తూ ఉత్తమ సేవలందించిన చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతకు వాలూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంగారు నంది అవార్డును ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజల అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, రెట్టింపు ఉత్సాహంతో పనులు నిర్వహిస్తానని చెప్పారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికే చలి వేంద్రం ప్రారంభించటం జరిగిందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం బడంగ్‌పేట్‌లో సీ పీ ఎస్ ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులకు, ఇతరులకు చలి వేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాసరెడ్డి, బండారి మనోహర్, నాయకులు ఎర్ర జైహింద్, పెద్దబావి సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్,ఐ ఎన్ టి యు సీ ప్రధాన కార్యదర్శి భరత్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త డెట్టాల్ లిక్విడ్ హ్యాండ్ వాష్

నవతెలంగాణ-హైదరాబాద్

క్రిములనుండి సంరక్షణను ఇచ్చే, భారత దేశపు అత్యంత విశ్వసనీయ బ్రాండ్ ఇచ్చే డెట్టాల్, 99.99శాతం క్రిముల నుండి సంరక్షణ హామీతో పాటుగా తేమను కాపాడే సుగుణాన్ని కూడా అందించేట్లుగా తన ఒరిజినల్ లిక్విడ్ హ్యాండ్ వాష్ ను రీఫార్ములేట్ చేసింది. ఈ ఉత్పత్తిని విడుదల చేసే సందర్భంగా రెకిట్ దక్షిణ ఆసియా - ఆరోగ్యం అండ్ పోషణ ప్రాంతీయ మార్కెటింగ్ డైరెక్టర్ దిలేన్ గాంధీ మాట్లాడుతూ... డెట్టాల్ లిక్విడ్ హ్యాండ్ వాష్, భారతదేశంలో లిక్విడ్ హ్యాండ్ వాష్ విభాగంలో అగ్రగామి అన్నారు. గత 30 ఏండ్లుగా మేము, పలు రకాల వ్యాధులను తగ్గించగలిగే చేతుల పారిశుధ్యానికి సంబంధించిన మంచి అలవాట్లను పెంపొందించే ఆశయంతో పనిచేస్తూ వచ్చామన్నారు. తమ కార్యక్రమంలో భాగంగా తాము పలు క్యాంపెయిన్లను నిర్వహించామన్నారు. ఈ ఏడాది తాము తమ ఫ్లాగ్‌షిప్ డెట్టాల్ లిక్విడ్ హ్యాండ్ వాష్ ఉత్పత్తి పై ఒక అతి పెద్ద రీఫార్ములేషన్ ను విడుదల చేస్తున్నామన్నారు.

అధిక ఇంటి పన్నులను తగ్గించాలి

- మంత్రికి న్యూ గాయత్రీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల వినతి



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధిక ఇంటి పన్ను సమస్యలను వెంటనే పరిష్కరించాలని న్యూ గాయత్రీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సీరూర్ బాలరాజ్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలో నెలకొన్న అధిక ఇంటి పన్నులు, నల్ల బిల్లులు తదితర సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కాలనీవాసులు మంత్రిని కోరామన్నారు. గత కొంతకాలంగా కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీవాసులు అధిక ఇంటి పన్ను సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మంత్రికి వివరించారు. అనేక పర్యాయాలు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. తక్షణమే పరిష్కారం అయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాలని విజ్ఞప్తి చేశామన్నారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారం రోజుల్లో ప్రత్యేకంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించి అధికంగా వస్తున్న ఇంటి పన్నులను సవరించే విధంగా తీర్మానం చేస్తూ అధికారులను, కార్పొరేటర్లను ఆదేశిస్తామన్నారు. మూడు కాలనీలకు అనుసంధానంగా ఉన్న రోడ్డుకు 43 లక్షల రూపాయలతో నూతన రోడ్డును మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అందుకు కాలనీవాసులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో న్యూ గాయత్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు, శరత్ బాబు, కుమార్, వీర రాజు, విజయ్ కుమార్ ఉన్నారు.

ఘనంగా రఘుమారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుమా రెడ్డి జన్మదినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సాయిరాం నగర్ కాలనీ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ మహిళావర్కింగ్ ప్రెసిడెంట్ గోకుల సరోజ, మహిళ నాయకులతో ప్రెసిడెంట్ రాజిరెడ్డి, మహిళా అధ్యక్షులు రోజా రెడ్డి, విజయలక్ష్మి, రమా దేవి, లక్ష్మి, ఇందిరమ్మ, రాధిక, విజేత, వసంత, ఉష ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేకును ఆయనతో కట్ చేయించి తినిపించారు. రఘుమారెడ్డి మాట్లాడుతూ అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం తరుణంలో కేసీఆర్ లాంటి నాయకత్వం దేశవ్యాప్తంగా ఎంతైనా అవసరమని ఆయన వివరించారు.

వికలాంగులకు బస్సు పాస్‌ల పంపిణీ



నవతెలంగాణ - ఘట్కేసర్

కొర్రెముల గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ ఓరుగంటి. వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో టీఎస్ఆర్టీసీ సహకారంతో గ్రామంలోని వికలాంగులకు ఉచితంగా బస్సు పాసులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల రాజు , వార్డ్ సభ్యులు దెయ్యాల ఆంజనేయులు, టీఎస్ ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్‌లు నరేందర్ గౌడ్ , జయప్రకాశ్ పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- కార్పొరేటర్ కొత్తపల్లి మీనా



నవతెలంగాణ- నేరేడ్ మెట్

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాను ఆదివారం అమ్ముగూడ లోని మసీద్ లో పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ముఖ్య మంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాం క్షలు తెలిపారు. మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, మసీదు పెద్దలు, చెన్నా రెడ్డి, శివ, మహేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీతో పేదల జీవితాల్లో ఆనందం

- కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీవో 58 పేదల్లో జీవితాంతం ఆనందం నింపిందని కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని తహసీల్దార్ మీటింగ్ హాల్ వద్ద 22వ డివజన్‌కు చెందిన లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ 24వ డివిజన్ కార్పొరేటర్ గొడుగు వేణు ముదిరాజ్ తో కలసి లావణ్య సతీష్ గౌడ్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలు అందజేసి భరోసా కల్పించిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని... తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ సమస్యలపై ఫిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యా నాయక్, డీఆర్‌డీఏ పద్మజారాణి తో కలిసి 83 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం కంటి వెలుగు రెండో విడతలో భాగంగా దమ్మాయిగూడ పురపాలక సం ఘం పరిధి 11వ వార్డు మారుతి నగర్‌లోని గణేష్ మండపం వద్ద ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని దమ్మాయిగూడ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో కంటి వెలుగులు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మొత్తం 102 మందికి కంటి పరీక్షలు చేసి, 32 మందికి (20 మందికి రీడింగ్ అద్దాలు, 12 మందికి పర్మినెంట్ అద్దాలు) అందజేశారు. 9 మంది కి కంటి పరీక్షల ఆపరేషన్ నిమిత్తం తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్వామి, కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో వడగండ్ల వాన



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతోంది. భానుడి భగభగను తట్టుకోలేక జనం విలవిల్లాడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తి పోతున్నారు. ఈ క్రమంలో సోమవారం భాగ్యనగరంలో ఒక్కసారిగా వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. నగరం లోని పలుచోట్ల తేలికపాటి వర్షంతో పాటు వడగళ్లు కురిశా యి. నాంపల్లి, హైకోర్టు ప్రాంతాల్లో వడగళ్ల వానపడింది. చంచల్‌గూడ, సైదాబాద్, చంపాపేట, గోషామహల్, బేగంబజార్, బహదూర్‌పురా, కోఠి, అబిడ్స్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్ ప్రాంతాల్లో ఈదురుగాలులతో వడగళ్ల వాన కురిసింది. లక్డీకాపూల్, ఖైరతాబాద్, బేగంబజార్, సుల్తాన్‌బజార్‌తో పాటు పలు ప్రాంతాల్లో వడగళ్లు కురిశాయి.

నగరాన్ని మేఘాలు కమ్మేయడంతో పాటు ఈదురు గాలులు, వడగళ్ల వాన కురిసింది. వడగళ్ల వానతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎండ వేడితో జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి కాగా, సాయంత్రం ఒక్కసా రిగా ఈదురుగాలులతో వర్షం కురవడంతో వేడి నుంచి ఉపశమనం పొందారు. మరో వైపు రాగల రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

జలమండలి అవుట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలి

- ముఖ్యమంత్రికి అవుట్సోర్సింగ్ కార్మికుల లేఖ



నవతెలంగాణ-నాచారం

జలమండలి అవుట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ సీఎం కేసీఆర్ కు అవుట్సోర్సింగ్ కార్మికు లు లేఖ రాశారు. అవుట్సోర్సింగ్ కార్మికుల సంఘం నాయకు డు డి బాబు మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మెట్రో వాటర్ వర్క్స్ విభాగంలో సుమారు 4000 మంది జలమండలి అవుట్సోర్సింగ్ కార్మికులుగా విధులు నిర్వహి స్తూ కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. మెట్రో వాటర్ వర్క్స్ కాంట్రాక్ట్ , అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఆర్ఎస్ కేవీ) అనుబంధంగా కొనసాగుతున్న కార్మికుల మన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జలమండలి అవుట్సోర్సింగ్ కార్మికులకు రూ.11000 వేతనం ఇచ్చి ఆదుకున్నారు సీఎం కేసీఆర్ అన్నారు. అయితే తాము చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తూ గరంలో బతకడం కష్టంగా ఉందని కార్మికులు పోస్ట్ కార్డు రాసి... పోస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. జలమండలి అవుట్సో ర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి జీవో నెంబర్ 14ను సాధించు కోవడం జరిగిందని గుర్తు చేశారు. గత రెండేండ్లుగా కార్మికులకు వేతనాలు పెంచాలని అనేక పద్ధతిలో కషి చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ పట్ల ప్రభుత్వం స్పందిం చకపోతే. ఈ నెల 20వ తేదీ అనంతరం కార్మికులు ఐక్యంగా ఆందోళన, పోరాటాలు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని మెట్రో వాటర్ వర్క్స్ కాంట్రాక్ట్, అవుట్సో ర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నారాయణ తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అంగీ కారంతో, ఎండి సహకారంతో జలమండలి అవుట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని సీఎంను కోరారు.

రూ 2 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ -నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలిలో పలు ప్రాంతాల్లో సోమవారం రూ 2 కోట్ల అంచనా వ్యయంతో పలు కాలనీలలో చేపడుతున్న అభివద్ధి పనులకు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఆఫీసర్స్ కాలనీ,లక్ష్మి నగర్, క్రియేటివ్ నగర్,గాయత్రీ నగర్,అండల్ నగర్, జోహార్ నగర్,షఫీ నగర్,హనుమాన్ నగర్ శంకరయ్య కాలనీ లలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు అలాగే మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని బండ చెరువు, ఆర్ కె పురం చెరువులను సోమవారం ఎమ్మెల్యే హన్మంత రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికా రులతో కలిసి పరిశీలించారు. బండ చెరువు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బంది అవుతుందని గుర్రపు డెక్క తొలగించాలని బండ చెరువు డిసిల్టింగ్ చేయాలని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, చెరువు సుందరీకరణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు పూడిక తీత, సుందరీకరణ, దోమల సమస్యలపై దష్టి సారించాలని కోరారు. కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, ప్రేమ్ కుమార్,డిసి రాజు,ఈ ఈ లక్ష్మన్,ప్రాజెక్ట్ సీఈ సురేష్,ఎస్ ఈ బాస్కర్ రెడ్డి,డీఈ పవన్, వాటర్ వర్క్ జీఎం సునీల్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



నవతెలంగాణ-నాచారం

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ నిలుస్తుందని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. సోమవారం బాబా నగర్ లోని నూరు గౌసియా మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మైనారిటీ సోదరుల ఒక్కపొద్దు దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత భేదాలను పక్కనపెట్టి హిందూ, ముస్లిం బాయ్ బాయ్ కలిసి మెలిసి ఇఫ్తార్ విందు లు నిర్వహించడం ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా సుమారు 700 మందికి ఇఫ్తార్ విందును నూరు గౌసియా మసీద్ ప్రెసిడెంట్ మహమ్మద్ జబ్బార్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి తోఫిక్ సాహెబ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మైనారిటీ సోదరులు ఆజాం, జిలాని, అక్రమ్, ఆలీ, సమీర్, జునాద్, జిలాని, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చి గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, జహంగీర్, బాలమణి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారి పండుగలకు సమప్రాధాన్యత ఇస్తుందని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆదేశాల మేరకు వారు అంబేద్కర్ నగర్ మజీద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందజేస్తున్న బట్టలను పంపిణి చేసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ హయాం లో పేదలు పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఈ సమయంలో నూతన దుస్తులను తన కానుకగా సీఎం కేసీఆర్ అందజేస్తున్నారన్నారు. రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు మోసిన్, బాస్కర్, ముత్యాలు, అమత, జానధర్, ప్రబన్, స్వప్న, ప్రబన్, ప్రబన్, కల్పన తదితరులు పాల్గొన్నారు



కాప్రా : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలోని మసీదులో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. అనం తరం కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని మతాలకు ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. మైనారిటీ అధ్యక్షులు అలీముద్దిన్, సెక్రటరీ నిసార్ అహ్మద్ గోరి, మహ్మద్ షకీల్, దండెం నరేందర్, ముస్లిం సోదరి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులకు బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ సిరి గార్డెన్స్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాసం ఆచరి స్తున్న ముస్లిం సోదరులకు ఖజ్జూరాలు, పండ్లు తినిపించి దీక్షను విరమింపజేశారు. అనంతరం వారితో పాటు మాజీ మేయర్ రామ్మోహన్,కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ నమాజును ఆచరించి దువా చేశారు. రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని తాను ఎప్పుడూ కోరుకుంటానని అన్నారు. హెూంమంత్రి మహమూద్ ఆలీ, ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,మేయర్ విజయ లక్ష్మి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ,చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దిన్, కార్పొరేటర్లు గీత ప్రవీణ్ ,దేవేందర్ రెడ్డి ,స్వర్ణ రాజ్ ,మాజీ కార్పొరేటర్ అంజయ్య ,గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు ,హన్మంతు రెడ్డి ,గోపు సరస్వతి సదానంద్ పావని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ప్రగతి పనుల్లో అలసత్వం ప్రదర్శించరాదు

- జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రగతి పనుల్లో అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, ప్రధాన రహదారి పనులు త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు మేయర్ మేకల కావ్య సూచించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిల ఆదేశాల మేరకు 20రోజుల్లో రోడ్డు పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని, లేని పక్షంలో అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివద్ధి పనుల కోసం మంత్రి కేటీఆర్ రూ.30కోట్లు మంజూరు చేస్తామడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్‌ను అందంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఐర్‌డీసీఎల్ డీఈఈ, మున్సిపల్ డీఈ మురళి, ఏఈ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ....

కార్పొరేషన్ లోని పలు డివిజన్లలో లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను సోమవారం మేయర్ పంపిణీ చేశారు. తహశీల్దార్ అనిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మి నసింహ్మా స్వామి ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

చీర్యాల లక్ష్మీ నసింహ స్వామి పంచదశ (15వ) వార్షిక బ్రహ్మోత్సవాలు యాదాద్రి ప్రధాన అర్చకులు నల్లంధీఘళ్ లక్ష్మీ నరసింహ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా శతఘటాభిషేకం, మహా పూర్ణాహుతి, చక్రస్నానంతో సోమవారం ముగిసాయి. బ్రహ్మోత్స వాలు చివరి రోజు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ స్వామి వారిని దర్శించుకున్నారు. చీర్యాల లక్ష్మీ నసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల మూడురోజులు నిత్య అన్నదాన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పారిశుధ్య కార్మికులు, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్, వైద్య బందం, మీడియా బ్రహ్మోత్సవా విజయవంతానికి సహకరించినందుకు ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ, ధర్మకర్త శ్రీహరి గౌడ్‌లు ధన్యవాదాలు తెలిపారు.



జమ్మిగడ్డలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కాప్రా

ఏ. ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డలోని మద్దూరు స్వరూప గార్డెన్స్‌లో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగాఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, గగన్ కుమార్, విఠలాచారి, సిద్ధమోశలు పాల్గొన్నారు.

48 ఏండ్ల రైతుకు సరికొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్



నవతెలంగాణ-బేగంపేట్

కత్రిమ ఊపిరితిత్తులపై ఉన్న 48 ఏండ్ల రైతుకు సరికొత్త జీవితాన్ని యశోద హాస్పిటల్స్ వైద్యులు కల్పించారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్. హరి కిషన్ గోనుగుంట్ల ఈ విషయాన్ని వెల్లడించారు. 'జయశంకర్ భుపాలపల్లి జిల్లా, పోచంపల్లి గ్రామానికి చెందిన కట్ల నరసింహ రెడ్డి అనే 48 ఏండ్ల సాధారణ రైతు, గత నెలలో కరోనా వైరస్ బారిన పడి సాధారణ జ్వరం, దగ్గుతో స్థానిక ఆసుపత్రిలో చేరాడు. అక్కడ సాధారణ కోవిడ్ చికిత్స ప్రారంభించినప్పటికి దురదష్టవశాత్తు అతని ఆరోగ్య పరిస్థితి క్రమంగా క్షీణించింది. రోజులు గడిచేకొద్దీ అతని పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ సపోర్టుతో సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌కు తీసుకురావడం జరిగింది. తీవ్ర కోవిడ్ వ్యాధి బారినపడి అత్యంత విషమపరిస్థితిలో ఉన్న అతన్ని మార్చి 7న యశోద అత్యవసర విభాగానికి రాగానే అతన్ని కాపాడటానికి అతనికి వెంటిలేటర్ సపోర్టుతో పాటు అదనపు కార్పోరియల్ ఊపిరితిత్తుల మద్దతు (ఈసీఎంఓ) ఆర్టిఫిసియల్ లంగ్స్ (కత్రిమ ఊపిరితిత్తులు) అవసరమని స్పష్టమైంది. అదే విషయాన్ని పేషెంట్ కుటుంబసభ్యులకు వైద్యులు వివరించి వారి ఆమోదంతో 'ఎక్మోపై వైద్యం అందించారు. కరోనా రోగులలో ముఖ్యంగా రోగి ఊపిరితిత్తులలో ఉండే వైరస్ తీవ్రతను బట్టి రోగి ఆరోగ్య పరిస్థితి అంచనా వేస్తారు. సాధారణంగా కరోనా చికిత్సలో అత్యంత కీలకమైన సమయం 4-6 వారాలు, తరువాత ఎక్మో మీద ఆధారపడి ఉంటుంది. కొంతమందిలో ఊపిరితిత్తుల మార్పిడి అవసరం కూడా ఉంటుంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని నిపుణులైన ఆస్పత్రి క్రిటికల్ కేర్ బందం, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ లు అతని అవసరాలకు అనుగుణంగా అతనికి తగిన చికిత్స అందించారు. అతను యశోద హాస్పిటల్‌కు రావడానికి ముందు కరోనా కారణంగా అతని ఊపిరితిత్తులకు విస్తతమైన నష్టం జరిగింది. అధిక ఆక్సిజన్ అవసరాలతో అతని అనారోగ్యం క్లిష్టమైన దశలో వెంటిలేటర్ పై ఆధారపడి ఉన్నాడు. ముఖ్యంగా ఈ చికిత్స సమయంలో అతడికి వెంటిలేషన్, ప్రోనింగ్, ప్రారంభ ట్రాకియోస్టోమీ, మార్గదర్శక-ఆధారిత అత్యాధునిక వైద్యంతో పాటు ఇంట్యూబేషన్ మరియు మెకానికల్ వెంటిలేషన్ అవసరమయ్యాయి. వారం రోజుల చికిత్స ముగిసే సమయానికి ఆస్పత్రి వారు అతనిని "వెంటిలేటర్, ఎక్మో" నుండి విజయవంతంగా బయటికితేగాలిగం. ఆక్సిజన్ సపోర్ట్ కూడా లేకుండా సంతోషంగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేయగలిగాం' అని తెలిపారు.

బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి విజయం

నవతెలంగాణ-కాప్రా

జేఎన్ఎన్‌యూఆర్ఎం (ఐ జి కే కాలనీ) వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ముత్యాలు అత్యధిక మెజార్టీతో అఖండ విజయం సాధించారు. ఈ విజయం పట్ల చర్లపల్లి డివిజ న్ కార్పొరేటర్ బొం తు శ్రీదేవి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముత్యాలు మాట్లాడుతూ ఈ విజయం కార్పొరేటర్ చేసిన అభివృద్ధిని వల్లేనన్నారు. ఇక ముందు కూడా కార్పొరేటర్ మన కాలనీపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేస్తారని తెలిపారు. విజయానికి సహకరించిన కార్పొరేటర్‌కు బీఆర్ ఎస్ నాయకులు బొడిగె ప్రభు గౌడ్‌కి, ఓటర్ల కు, బీఆర్ ఎస్ నాయకులు గోపీకి, వెంకటరెడ్డికి, నజీర్‌కు, కొండల్‌కు, కష్ణకు, సత్యమ్మకు ధన్యవాద ములు తెలిపారు. కార్పొరేటర్ ముత్యాలును, అతని విజయానికి సహకరించిన వారందరినీ శాలువతో సత్కరించారు.డివిజన్ ఇన్‌చార్జి నాగిళ్ల బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, రాజు గౌడ్ ,నరసింహ వంశిరాజ్ , ధనంజయ్ గౌడ్,మురళి గౌడ్ ,బాలరాజ్ గేట్స్, రెహమాన్ తదితరులు ఉన్నారు.



PUBLIC NOTICE

The general public hereby informed that of **MIRIYARKAR SANDHYA W/O.MIRIYARKAR SAMPATH LAL** aged about 26 years, Occ. House Wife, R/o.House No.5-59, Devar Yamzal Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri Dist., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to MIRIYARKAR SANDHYA W/O.MIRIYARKAR SAMPATH LAL and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of the House No.5-59 (PTIN No. 1231100731) having builtup area of 1044.45 Sq.ft (RC) together with the land admeasuring 211.11 Sq.Yds., situated at Devar Yamzal Village, under Thumkunta Municipality, Shamirpet Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by:
NORTH: House No. 5-59/1 of Pandula Sujatha, **SOUTH**: House No.5-60 of Hanumanth, **EAST**: Road, **WEST**: Neighbours Land.

R. VENKATESHWAR RAO B.A. LLB..
Advocate, & Panel Advocate of
SHRIRAM FINANCE LTD.,
5-3-29, Near Ramalayam Temple,
Kukatpally, Hyderabad-72
Cell:9391093566/ 8519985749
Email Id:
Venkateshwarraoadv@gmail.com

PUBLIC NOTICE

The general public are hereby informed that our client **Sri. M. Krishnam Raju, S/o. Masampalli Ramulu, age 41 Years, Occ: Business, R/o. H.No. 2-2-1103/9, Golnaka, Vegetable Market, Nallakunta, Hyderabad, Telangana** intends to purchase the part of the property i.e. Eastern Portion bearing Municipal No. 2-2-1093/82/22, (PTIN No. 1090229700) admeasuring 100 Sq.yards or 83.6 Sq.meters out of 200 Sq.yards or equivalent to 167.20 Sq.meters situated at Vinayaka Nagar, Golnaka, Amberpet, Hyderabad, Telangana State from its lawful owner Smt. V. Shanthamma, W/o. Varadala Satyanarayana, aged about 52 Years, Occ: Housewife, R/o. H.No. 2-2-1093/82/22, Vinayak Nagar, Golnaka, Amberpet, Hyderabad, Telangana State who is holding title of the same.

Therefore, the general public are hereby informed that any person or persons including Banks and Financial Institutions having any kind of objection, right, claim or interest or title by way of Mortgage or pledge or in any other manner in respect of the above said property, such person shall contact the undersigned within 15 days from the date of publication of this notice, along with documentary evidence in person, otherwise our client shall proceed with the sale transaction and get the sale deed registered as per law in his favour and any claim or objection thereafter shall be deemed to have been waived.

Sd/-
P. VIJAY HINDHU,
Advocate,
High Court of Telangana
H.NO. 2-2-1103/9, Seethaladevi Temple,
Veg. market, Golnaka, Amberpet,
Hyderabad-500013
Telangana State, Cell: 9985545506

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
I.A. No. 2625 OF 2022
IN
O.S. No. 598 OF 2022

Between :-
Harivillu Resorts,
Having its registered office at
Plot no. 714/40 Feet Road, Pipeline Road, Gopal Nagar, Hyder Nagar,
Kukatpally. Telangana
Represented by its Managing Partner
P. Gangdhar Rao

P. Gangdhar Rao, S/o
Aged 52 years, Occ Business,
R/o Flat no. 201. H.no. 16-2-100/763 and 764, Swarnamukhi Apartment, Gopal Nagar, Pipeline Road, Hyder Nagar, Hyderabad, Telangana 500072
.....PETITIONERS

AND

Aadab Newspaper
Having its office at,
#501C. 5th Floor, V.V. Vintage Bowlevard, Raj Bhavan Road, Somajiguda, above Coffee Day Building,
Hyderabad, Telangana 500082
Rep. by its General Manager

Praja Jyothi Newspaper
Having its office at
Srinivasa Calony, Bhagat Singh nagar,
Sri Venkateshwara Colony,
Saroornagar, Telangana 500035
Rep. by its General Manager
....RESPONDENTS

Please take notice that the above named Petitioner had filed the above Interim Application for ex-parte ad-interim temporary injunction restraining the Respondents from making publications against the Petitioner and the Hon'ble Court has posted the above said matter to 09.06.2023 for your appearance Please be present before the above-named court on **09.06.2023 at 10.30 AM** either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.

(BY ORDER OF COURT)
ANINDITAA'S CHANDER
Advocate
Allied Law Offices, Flat 303-A,
Kamalapuri Colony, Phase II,
Yousufguda, Hyderabad- 500073

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. No. 598 OF 2022

Between :-
Harivillu Resorts,
Having its registered office at
Plot no. 714/40 Feet Road, Pipeline Road, Gopal Nagar, Hyder Nagar,
Kukatpally. Telangana
Represented by its Managing Partner
P. Gangdhar Rao

P. Gangdhar Rao, S/o
Aged 52 years, Occ Business,
R/o Flat no. 201. H.no. 16-2-100/763 and 764, Swarnamukhi Apartment, Gopal Nagar, Pipeline Road, Hyder Nagar, Hyderabad, Telangana 500072
..... PLAINTIFFS

AND

Aadab Newspaper
Having its office at,
#501C. 5th Floor, V.V. Vintage Bowlevard, Raj Bhavan Road, Somajiguda, above Coffee Day Building,
Hyderabad, Telangana 500082
Rep. by its General Manager

Praja Jyothi Newspaper
Having its office at
Srinivasa Calony, Bhagat Singh nagar,
Sri Venkateshwara Colony,
Saroornagar, Telangana 500035
Rep. by its General Manager
..... DEFENDANTS

Please take notice that the above named Plaintiff had filed the above suit for Declaration, Injunction, Darmages and Compensation against you the Defendant's and the same was registered as OS. No. 598 of 2022 and the Hon ble Court has posted the above said matter to 09.06.2023 for your appearance. Please be present before the above-named court on **09.06.2023 at 10.30 AM** either in person or through your advocate, failing which the manter shall be decided in your absence and based upon merits.

(BY ORDER OF COURT)
ANINDITAA'S CHANDER
Advocate
Allied Law Offices, Flat 303-A,
Kamalapuri Colony, Phase II,
Yousufguda, Hyderabad- 500073

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RAJENDRANAGAR, RANGA REDDY DISTRICT, AT: UPPARPALY
O.S.NO. 45 OF 2021

BETWEEN:-
MONRA SUNITHA and three others
.....PLAINTIFF

AND

The Tahsildhar, Rajendranagar Mandal, Hyderabad
All concerned
.....DEFENDANT

PUBLIC NOTICE

TO,
All concerned

Please take notice that the above Suit is filed by the plaintiffs for Declaring the plaintiffs as legal heirs of late Monra Yadagiri who is the husband of plaintiff no. 1 and father of plaintiff no. 2 to 4.. The Hon'ble Court posted the above suit on 02-05-2023 for appearance interested persons in this regard at 10:30 A.M. If any persons do not appear in person or through their counsel on the said date, the case will be heard and determined in their absence.

(BY THE ORDER OF THE COURT)
BOYENI SRINIVAS
ADVOCATE
O/o. H.No.9-1-43/53/17/c, Prashanth Nagar, Langar House, Hyderabad.
Email: srinivas.boyeni@gmail.com

పేకాట స్థావరంపై దాడి.. 8 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-ముషీరాబాద్



రాంనగర్‌లోని ఓ హెయిర్ కటింగ్ షాపులో కొంతమంది యువకులు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ముషీరాబాద్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 8 సెల్ ఫోన్లు, రూ.28,200 నగదు, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ వివరాల ప్రకారం స్వప్న హెయిర్ కటింగ్ సెలూన్ యజమాని కె.కిరణ్ రాంనగర్‌కు చెందిన పి.దయాకర్, వి.ప్రవీణ్, ఎం. క్రాంతి, డి.సాయినాథ్, దేవేందర్ నగర్ బోడుప్పల్‌కు చెందిన వై.లక్ష్మణ్, నాచారం వీఎస్టీ కాలనీకి చెందిన దామెర బాలకృష్ణను గేమింగ్ యాక్ట్ సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేసినట్టు తెలిపార.

మాజీ ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనం చెల్లించాలి

ముషీరాబాద్ : ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసిన స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వాలని మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకట స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతినెల రూ.12000 చొప్పున జీవితకాలం గౌరవ వేతనం చెల్లించాలన్నారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు గ్రామాలు పురపాలికల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు సామాజిక సేవలు అందించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు నేడు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి రాయితీ రుణాలు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో గ్రామా, నగర మాజీ ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలన్నారు. అందులో 30 గదులతో భవన నిర్మాణం చేపట్టి కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

నైపుణ్యత శిక్షణా తరగతులకు విశేష స్పందన

నవతెలంగాణ-సిటీబ్యూరో

నైపుణ్యత శిక్షణా తరగతులకు విశేష స్పందన లభిస్తోంది. జీహెచ్ఎంసీ సహకారంతో హైదరాబాద్‌లో మొదటిసారిగా లైట్ హౌస్ సంస్థ ద్వారా చందానగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించిన విషయం తెలిసిందే. నైపుణ్యత శిక్షణ కోసం నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి విశేష స్పందన వస్తోంది. ఏడాదికి 600 మంది యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నైపుణ్యత శిక్షణను అందిస్తారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే 75 మందికి శిక్షణా తరగతులు ప్రారంభించారు. లైట్ హౌస్ సంస్థ పూణెలో నైపుణ్యత శిక్షణ కేంద్రం ద్వారా చాలా మందికి ఉపాధి కల్పించింది. ప్రిన్సిపాల్ గ్లోబల్ సంస్థ యువతకు వివిధ ట్రేడ్‌లలో శిక్షణ కల్పించేందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, శిక్షణకు సంబంధించిన పరికరాలు, సామగ్రి, ఇతర అవసరమైనవి సీ.ఎస్.ఆర్ ద్వారా లైట్ హౌస్‌కు సహాయ, సహకారం, ప్రోత్సాహం అందించడం మూలంగా పూణెలో 22 వేల మంది యువకులు శిక్షణ కోసం నమోదు చేసుకోగా అందులో 16,600 మంది శిక్షణ కల్పించింది. వారిలో 11,500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఉన్నత చదువు కోసం వెళ్లేందుకు ప్రోత్సాహాన్ని అందించారు.

జీహెచ్ఎంసీ ప్రొత్సాహంతో ముందడుగు

హైదరాబాద్‌లో ప్రిన్సిపాల్ గ్లోబల్ సంస్థ సహకారం,



జీహెచ్ఎంసీ ప్రోత్సాహంతో లైట్ హౌజ్ సంస్థ చందానగర్ సర్కిల్ హుడా కాలనీలో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించింది. ఏప్రిల్ 10 స్కిల్ సెంటర్‌ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు.

ప్రతి బ్యాచ్‌కు 25 మంది..

శేరిలింగంపల్లి జోన్‌లోని పలు కాలనీలో గల తక్కువ ఆదాయం గల యువతను గుర్తించి 3 బ్యాచ్‌లకు ఒక్కక్క బ్యాచ్‌కు 25 చొప్పున 75 మంది యువతకు శిక్షణ కల్పిస్తున్నారు. ఐదు గదులతోపాటు ఒక వీడియో కాన్ఫరెన్స్ హాల్‌ను ఏర్పాటు చేశారు. భవనంను ప్రారంభించక ముందు హైదరాబాద్ లో 160 మంది రిజిస్టర్ చేసుకోగా అందులో 56 శిక్షణకు నమోదు అయిన వారిలో 38 మందికి ప్లేస్ మెంట్ కల్పించారు.

నైపుణ్యత, శిక్షణ కోర్సులు..

హాస్పిటల్ ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్, అకౌంట్స్, ఆటోమొబైల్స్ సేల్స్, కస్టమర్ కేర్, రిటైల్ ఎగ్జిక్యూటివ్స్, డిజిటల్ మార్కెటింగ్, ఫార్మసీ అసిస్టెంట్, బ్యూటీ అండ్ వెల్నెస్ ఫ్యాషన్ డిజైనింగ్, హార్డ్వేర్, నెట్వర్కింగ్ డెవలపర్ (జావా పైతాన్ డాట్ నెట్ సప్) ఆటో క్యాడ్ జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (గ్రాఫిక్ డిజైనర్ కోర్సుల్లో నైపుణ్యత శిక్షణ ఇవ్వనున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : జీహెచ్ఎంసీ కమిషనర్

18 ఏండ్ల నుంచి 35 ఏండ్ల వయస్సు గల యువతీ యువకులు అర్హులు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యంగా పర్సనల్ డెవలప్మెంట్, డిజిటల్ లిటరసీ, స్పోకెన్ ఇంగ్లీష్, కెరీర్ కౌన్సెలింగ్, ఒకేషనల్ స్కిల్లింగ్ కోర్స్/కౌన్సిలింగ్, తదుపరి ప్లేస్ మెంట్ కల్పిస్తారు. గ్లోబల్ సర్వీస్ గ్లోబల్ హెడ్ అయిన జాన్ కౌచర్‌తో కలిసి కమిషనర్ శిక్షణా సెంటర్‌ను సందర్శించారు. విద్యార్థులతో సంభాషించి ట్రైనింగ్ వివరాలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తామనీ, లైట్ హౌస్ సి.ఈ.ఓ రుచి మాథుర్ తెలిపారు. ఆసక్తి గల వారు స్కిల్ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు.

'మోడీ మోసాలకు దేశ ప్రజలందరూ బాధితులే'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

2014లో బీజేపీ కేంద్రంలో అధికారం వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రధాని మోడీ దుర్మార్గపు పనులకు, తప్పుడు వాగ్దానాలకు, అత్యున్నత మోసాలకు దేశ ప్రజలందరూ బాదితులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ అన్నారు. బీజేపీ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలను 'బీజేపీ హటావ్-దేశ్ బచావ్' నినాదంతో సోమవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని విఠల్‌వాడి, గాంధీ కుటీర్, నారాయణగూడ, దత్తనగర్, పలు బస్తీల్లో ఇంటింటికీ సందర్శించి బీజేపీ ప్రభుత్వం తిరోగమన విధానాలు, మోసాలను ప్రజలకు వివరించి, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఈటి.నరసింహ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మించిన మోసగాడు, అబద్ధాల కోరు ప్రపంచంలోనే మరొకరు లేరన్నారు. స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తీసుకువచ్చి దేశంలోని ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని హామీనిచ్చారనీ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనీ, ప్రతి ఏడాదీ నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనీ, 2022 నాటికి ప్రతి భారతీయునికీ ఒక ఇల్లు, పట్టణ ప్రాంతాల్లో 54 లక్షల గృహాలు నిర్మిస్తామనీ, 2024 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రధాని మోడీ దేశ ప్రజలను దగా చేశారన్నారు. ప్రశ్నించే గొంతుకలను సాక్ష్యలు లేకుండా నకిలీ కేసులు పెట్టి సీబీఐ వేధించడం, ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసినట్టు తగినన్ని సాక్ష్యలు ఉన్న ప్రధాని నరేంద్ర మోడీపై కేసులు నమోదు చేసి 'పంజరంలో చిలుక' సీబీఐ కాదని నిరూపించుకోవాలన్నారు. ఎల్ఐసి, ఎస్‌బిఐ, ప్రభుత్వ రంగ సంస్థల డబ్బులు భారీ నష్టాలకు దారి తీసిన అదానీ కంపెనీల్లో పెట్టుబడులుగా మోడీ పెట్టించడం వల్ల కోట్లాది మంది పేద, మధ్య తరగతి ప్రజల కష్టార్జితానికి భద్రత లేకుండా పోయిందన్నారు. దేశ సంపదను అమ్ముకోవడంతో పాటు దేశ ప్రజలను మోసం చేసేందుకు బీజేపీ యంత్రాంగం భారీ వ్యూహం పన్నిందనీ, దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. బీజేపీ మతం, కులం, భాష ప్రాతిపదికన దేశ ప్రజలను విభజిస్తుందనీ, దళితులు, గిరిజనులు, మైనార్టీల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలంతా ఏకమై వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, కార్యవర్గ సభ్యులు నెర్ల కంటి శ్రీకాంత్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార నరేష్, సీపీఐ నేతలు ఆరుట్ల రాజ్ కుమార్, జె.కుమార్, సురేందర్, సిహెచ్.శ్రీనివాస్, బైరగోని రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్‌లో సరికొత్త షోరూం జోయా లుక్కాస్



నవతెలంగాణ-హైదరాబాద్

వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెల్లర్ రీటైల్ బ్రాండ్, జోయా లుక్కాస్, భారతదేశం వ్యాప్తంగా తమ జ్యువెల్లరీ షాప్స్ విస్తరణ కొనసాగిస్తోంది. అందులో భాగంగానే పాతబస్తీ చార్మినార్ సమీపంలో సరికొత్త హంగులతో నూతన షోరూం సోమవారం ప్రారంభమైంది. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పాల్గొని ప్రారంభించారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్‌తో కలిసి షాప్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఆధునిక సిగ్నేచర్ జోయాలుక్కాస్ డిజైన్‌తో పెట్టడం అభినందనీయం అన్నారు. ఫాదర్ వస్తే ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారన్నారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జ్యువెల్లరీ అభిమానుల ప్రోత్సాహంతో జ్యువెల్లరీ బ్రాండ్ జోయాలుక్కాస్ ముందుకెళ్తుందని చెప్పారు. ప్రతి షోరూం అన్ని రకాల ప్రెషస్ జ్యువెల్లరీ గోల్డ్, డైమండ్స్, ప్లాటినమ్, జెమ్ స్టోన్స్, పెరల్, వెండితో తయారైన డిజైన్స్‌ను ప్రదర్శించారన్నారు. పాతబస్తీ ప్రజలకు చెరువలోకి రావడం సంతోషకరమన్నారు. నగరంలోనే కాక రాష్ట్ర నలుమూలల నుంచి కూడా ప్రజలు వస్తుంటారన్నారు. జాయ్ అలూకాస్, జోయాలుక్కాస్ గ్రూప్ సీఎండీ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా బంగారాన్ని అభిమానించే వారికి సాటిలేని జ్యువెల్లరీ షాపింగ్ అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో భారీ సంఖ్యలో కస్టమర్స్ ఉండటం వల్ల ఈ నగరం తమకు ప్రత్యేకమైనది అన్నారు. జ్యువెల్లరీ షాపింగ్‌ను మరింత సౌకర్యవంతం చేయడానికి కొత్త ప్రదేశాలకు విస్తరిస్తున్నామని తెలిపారు. అన్ని రకాల జ్యువెల్లరీలు, ఉత్తమమైన, విస్తృత శ్రేణి జ్యువెల్లరీని మా ప్రతి షోరూం అందిస్తుందన్నారు. ప్రదర్శించబడిన డిజైన్స్ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలు నుంచి సేకరించిన సంప్రదాయబద్ధమైన, సమ కాలీన, సాంస్కృతిక - జ్యువెల్లరీలో విస్తృత శ్రేణిని అందిస్తామన్నారు. కస్టమర్స్ ఇంతకు ముందు లేని విధంగా సాటిలేని జ్యువెల్లరీ షాపింగ్ అనుభవాన్ని పొందవచ్చని చెప్పారు.

ఉచిత గిఫ్ట్ వోచర్స్..

ఈ కొత్త షోరూంల ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్స్ కొనుగోళ్లు చేసినప్పుడు ఉచిత గిఫ్ట్ వోచర్స్ వంటి ప్రత్యేకమైన ఆఫర్స్‌ను పెట్టారు. రూ.10,000ల కంటే ఎక్కువ విలువ గల సిల్వర్ జ్యువెలరీ కొనుగోలుపై రూ. 500 గిఫ్ట్ వోచర్స్, రూ.50,000 కంటే ఎక్కువ విలువ గల గోల్డ్ జ్యువెలరీ కొనుగోలుపై రూ.1000 గిఫ్ట్ వోచర్స్, రూ.50,000 కంటే ఎక్కువ విలువ గల డైమండ్స్, అన్ కట్ డైమండ్స్, ప్రెషస్ జ్యువెలరీ కొనుగోళ్లపై రూ.2000 గిఫ్ట్ వోచర్స్ పొందవచ్చు.

పీహెచ్‌డీ ఫీజులు తగ్గించాలని వినతి

నవతెలంగాణ-ఓయూ



హేతుబద్ధత లేకుండా ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల పెంచిన పీహెచ్‌డీ కోర్సు ఫీజులు పెంచడం దారుణమని ఓయూ పీహెచ్‌డీ విద్యార్థులు మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ మంత్రి వీసీతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని విద్యార్థులకు హామీనిచ్చారు. హేతుబద్ధత లేకుండా ఉస్మానియా యూనివర్సిటీలో పెంచిన పీహెచ్‌డీ కోర్స్ ఫీజులు వెంటనే తగ్గించాలని ఓయూ రీసెర్చ్ స్కాలర్స్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అత్యంత కఠిన నియమాలతో కూడిన పీహెచ్‌డీ నియామక ప్రక్రియ ఈ సంవత్సరం జరిగిందన్నారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన తాము అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచి అడ్మిషన్‌లు పొందామని గుర్తు చేశారు. మూలుగుతున్న నక్కపై తాటికాయ పడ్డట్టు యూనివర్సిటీ అధికారులు పీహెచ్‌డీ ఫీజును పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ నిర్ణయించిన అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి నాలుగు రోజుల పరిమిత సమయం అనే నిబంధనను కొత్తగా తీసుకొచ్చారని తెలిపారు. పరిమిత సమయంలో ఫీజు చెల్లించకుంటే అభ్యర్థులకు ఎలాంటి సమాచారం అందించకుండానే అడ్మిషన్‌ను రద్దు చేస్తామని నిబంధనలు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ నిబంధనలకు భయపడి అప్పులు చేసి ఫీజును చెల్లించామని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రూ. 2000 ఉండే యూనివర్సిటీ పీహెచ్‌డీ ఫీజులను రూ.20వేలకు పెంచారన్నారు. సోషల్ సైన్సెస్, ఆర్ట్స్, మేనేజ్మెంట్, కామర్స్, ఎడ్యుకేషన్, ఓరియెంటెల్, లాంగ్వేజెస్, విభాగాలలో సంవత్సరానికి రూ. 20,000కు పెంచారని, ఇక పీహెచ్‌డీ కోర్సు పూర్తయ్యే వరకు రూ.1,00,000 అవుతుందన్నారు. అలాగే సైన్సెస్, ఇంజనీరింగ్, టెక్నాలజీ విభాగాల్లో సంవత్సరానికి 25,000 రూపాయలుండగా, పీహెచ్‌డీ కోర్సు పూర్తయ్యే సరికి 1,25,000 రూపాయలను ట్యూషన్ ఫీజుగా నిర్ణయించారని తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోకూడా ఇంతలా ఫీజులు లేవన్నారు. విద్య ఆర్థిక భారం కాకూడదనే మేము ప్రభుత్వ విశ్వవిద్యాలయాలపై మొగ్గు చూపుతున్నామని, కానీ యూనివర్సిటీ పాలక వర్గం తీసుకున్న నిర్ణయాలతో మేము ప్రభుత్వ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ నెల్లి సత్య, ఫిలాసఫీ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్స్ మహేష్, కిరణ్ ఉన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



స్వాతంత్ర సమరయోధులు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను దొడ్డి కొమరయ్య శిలా ఫలకం వద్ద ఘనంగా నిర్వహించినట్టు దొడ్డి కొమురయ్య కుమారుడు, దొడ్డి కొమురయ్య సేవా సమితి చైర్మన్ దొడ్డి నరహరి సోమవారం బషీర్ బాగ్‌లో విలేకరులకు తెలిపారు. ఈ నెల 15వ తేదీన తన తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం, పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసినట్టు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తులో హాజరై విజయవంతం చేసిన చేర్యాల మున్సిపల్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి దంపతులు, దొడ్డి కొమురయ్య అభిమానులు, స్థానిక యువకులు, మేధావులు, ప్రజలకు ఈ సందర్భంగా నరహరి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి దొడ్డి కొమురయ్య భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్‌తో కలసి ప్రాణాలకు తెగించి పోరాటం చేశారనీ, ఆ క్రమంలో బుల్లెట్, రైఫిల్ దెబ్బలు, జైలు జీవితం అనుభవించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి గోపికృష్ణ, దొడ్డి ప్రేమ్‌కుమార్, దొడ్డి శ్రీనివాస్, దొడ్డి దినేష్, కె.ఏడుకొండలు, సురేందర్ బెనర్జీ, న్యాయవాది కె.సురేష్, అరికంటి శ్రీనివాస్, సుద్దాల పద్మ, ఆవుల ఇందిర, సాయి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జి కింద వ్యాపారస్తుల వాహనాల పార్కింగ్ కోసం అనుమతి ఇవ్వాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

స్టీల్ బ్రిడ్జి కింద వ్యాపారస్తుల వాహనాల పార్కింగ్ కోసం అనుమతి ఇవ్వాలి అని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచి అశోక్ నగర్ వరకు నిర్మితం అవుతున్న స్టీల్ బ్రిడ్జి వల్ల వ్యాపారాలకు అంతరాయం ఏర్పడి, ఆర్థికంగా నష్టపోయామనీ, ప్రస్తుతం బ్రిడ్జి పనులు పూర్తి కావస్తున్న సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలలని వ్యాపారస్తుల వినతి మేరకు కార్పొరేటర్ సంబంధిత అధికారులను కలిసి స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను సందర్శించారు. వ్యాపారస్తుల కోరిక మేరకు తప్పకుండా పార్కింగ్ స్థలం ఏర్పాటుకు కృషి చేస్తామని స్థానికులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీకాంత్, ఆకుల సురేందర్, సత్తిరెడ్డి, నవీన్ కుమార్, రాజేందర్, శ్రీనివాస్, స్థానిక దుకాణాల యజమానులు రమేశ్, మహవీర్ జైన్, రమేశ్ జైన్, అంజయ్య, రవి, రాములు, బద్రి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ డీఐ శ్రీనివాస్‌కు రివార్డు అందించిన సీపీ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బీ.శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.నర్సింగరావు, హెచ్.జీ సురేష్‌లకు క్యాష్ రివార్డుతోపాటు సర్టిఫికెట్స్‌ను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అందించారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి హిల్స్ రోడ్ నెంబర్ 10లో వెంకటేష్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై వెనుక నుండి వచ్చిన దుండగులు అతని మెడలోని 10తులాల బంగారు చైన్ను లాక్కెళ్లారు. అప్రమత్తమైన బాధితుడు వెంటనే డయాల్ 100కు ఫోన్ చేయడంతో డీఐ శ్రీనివాస్ తన బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుని నుంచి వివరాలు సేకరించిన డీఐ 100 మొబైల్ కారులో నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. రహమత్‌నగర్‌లో నివాసముంటూ కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రంజిత్, వెంకటగిరిలో నివాసముంటు టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న షేక్ షబీబుద్దీన్‌గా గుర్తించారు. కేవలం 20 నిమిషాల్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ డీఐతోపాటు తన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. బంజారాహిల్స్‌లోని సీపీ కార్యాలయంలో డీఐ బీ. శ్రీనివాస్‌తోపాటు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.నర్సింగరావు, హెచ్.జీ సురేష్‌లకు క్యాష్ రివార్డుతోపాటు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. సీపీ చేతుల మీదుగా క్యాష్ రివార్డు తీసుకోవడం ఎంతో ఆనంధంగా ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మేబిలిన్‌కు ముగ్గురు కొత్త బ్రాండ్ అంబాసిడర్లు

నవతెలంగాణ-హైదరాబాద్

మేబిలిన్ న్యూయార్క్ భారతదేశంలో ముగ్గురు కొత్త బ్రాండ్ అంబాసిడర్లను నియమించుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ బ్రాండ్ సుహానా ఖాన్, అనన్య బిర్లా, తక్లా సుబ్బాను చేర్చుకోగా, క్రీడాకారిణి పీవీ సింధుతో తన పూర్వ బ్రాండ్ ప్రయోజన అనుబంధాన్ని విస్తరించుకుంది. ప్రపంచం లోనే నం.1 మేకప్ బ్రాండ్ ఈ క్యాంపెయిన్ ను ప్రారంభించడం ద్వారా అందం, యూత్ కనెక్ట్ విజేతగా మరోసారి రుజువు చేసుకుంది. తన కొత్త ప్రచారకర్తల ద్వారా, భారతదేశంలోని మేబిన్ బ్రాండ్ యువ శక్తి, ఎడ్జ్, శైలి, న్యూయార్క్ వీధుల్లో తాజా పోకడలను ప్రదర్శిస్తుంది. భారతదేశంలోని జెన్ జీ వినియోగదా రుతో ధృఢమైన అనుబంధాన్ని సంబంధాన్ని ఏర్పరచుకోగలమన్న నమ్మకాన్ని సొంతం చేసుకుంది. ఈ వివరాలను మెబిలిన్ న్యూయార్క్ బ్రాండ్ జనరల్ మేనేజర్ జీనియా బస్రానీ తెలిపారు.

ఫోన్ పేతో మీ లోన్ ఈఎంఐని ఇలా పే చేయొచ్చు

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలోని అతిపెద్ద పేమెంట్స్ యాప్ అయిన ఫోన్ పే వినియోగదారులు, మర్చంట్లు లాంటి వారికి డిజిటల్ పేమెంట్ల సౌకర్యాన్ని అందిస్తోంది. నగదు బదిలీల నుండి రీఛార్జీలు, అలాగే విద్యుత్, ఇతర వినియోగ బిల్లులను చెల్లించడం, ఇన్సూరెన్స్ కొనడం, మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి పెట్టడం వరకు అనేక రకాల సేవలను అందిస్తోంది. ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు ఫోన్ పేను విశ్వసిస్తున్నారు. మీ లోన్ ఈఎంఐ పే చేయాలనుకుంటున్నారా? ఫోన్ పే దీని సౌకర్యవంతంగా, సులభంగా చేసింది. మీరు చేయాల్సింది : 1వ దశ .. ఫోన్ పే యాప్ తెరవండి. హోరీమ్ పేజీలో రీఛార్జ్ అండ్ పే బిల్స్, బిల్లులు చెల్లించు'కు వెళ్లండి. ఆర్థిక సేవ అండ్ పన్నుల కింద లోన్ రీ పేమెంట్ ఆప్షన్ను క్లిక్ చేయండి. 2వ దశలో... మీ లోన్ బిల్లర్ను ఎంచుకోండి. 3వ దశలో మీ లోన్ ఖాతా నెంబర్ను ప్రవేశపెట్టండి. 4వ దశలో మీకు నచ్చిన పేమెంట్ పద్ధతితో పేమెంట్ను పూర్తి చేయవచ్చని ఆ సంస్థ తెలిపింది.

మంత్రి కేటీఆర్ చెప్తేనే విడుదల..

- కొందరు కావాలనే అరెస్టు చేయించారు
- ప్రముఖ పాల వ్యాపారి మధుయాదవ్

నవతెలంగాణ-బంజారాహిల్స్



మంత్రి కేటీఆర్ చెప్తేనే తనను జైలు నుంచి విడుదల చేశారని, కొందరు కావాలనే తనను మారణాయుధాల కేసులో ఇరికించి అరెస్టు చేయించారని ప్రముఖ పాల వ్యాపారి మధు యాదవ్ అన్నారు. ఇటీవల ఖైరతాబాద్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణలో ఆయన ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బందితో పాటు మారణాయుధాలతో రావడంపై పోలీసులు ఆయుధాల సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం సన్నిహితులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి కేటీఆర్ చెప్తేనే తనను విడుదల చేశారని, 100 మంది ఎమ్మెల్యేలకు ఫోన్ చేసినా స్పందించలేదని అన్నారు. తాను ఏ రాజకీయ పార్టీలో లేనని, రానని చెప్పారు. తనను రాజకీయాల్లోకి రమ్మని కొన్ని జాతీయ పార్టీల నాయకులు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రాజకీయ నాయకులు కావాలని మారణాయుధుల కేసులో ఇరికించి అన్యాయంగా అరెస్టు చేయించారని చెప్పారు. కొందరి నుంచి తనకు ప్రాణహాని ఉందని, తాను ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బందిని పెట్టుకోవడానికి కారణం అదేనని చెప్పారు. వారికి ఆలిండియా లైసెన్స్ కూడా ఉందని, అయినా తనను అన్యాయంగా అరెస్టు చేశారని, తాను నలుగురికి సాయండే వ్యక్తినే కానీ ఎవరినీ ఇబ్బంది పెట్టే వాడిని కానన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్‌పై సీఎం స్పందించాలి



నవతెలంగాణ-ఓయూ

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ అంశంపై ముఖ్యమంత్రి స్పందించాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలంటూ తదితర డిమాండ్ల సాధనకై అఖిలపక్షం ఆధ్వర్యంలో దీక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరుద్యోగ దీక్షకు తరలి రావాలంటూ ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ ఎదుట విద్యార్థులతో కలిసి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దీక్ష పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సభలో తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రో. కోదండరాం, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్, సీపీఐ ఎం.ఎల్ ప్రజా పంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధా కర్, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జే.వి.చలపతి రావు, రియాజ్ తదితరులు ప్రసంగిచారు. తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన సమయంలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధివున్నా తక్షణమే పేపర్ లీకేజీ మీద సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నాయ్యం చేసేవరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతూనే ఉంటదని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, నిరుద్యోగులు అందరూ దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నేతలు దయాకర్ చనగాని, సర్దార్ వినోద్ కుమార్, ఎస్.నాగేశ్వర రావు, సలీం పాషా, ప్రదీప్, వెంకటేష్ చౌహాన్, అరున్, రమేష్, రామకష్ణ, మహేష్, సుమంత్ పరుశురాం, అరుణ క్వీన్, బాల లక్ష్మి, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేదానికి అంతం లేదు : చెన్నుబట్ల మూర్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్



వందల సంవత్సరల క్రితం మన దేశంలో ఆయుర్వేదానికి ఎంత ప్రాముఖ్యత ఉందో కాలక్రమేణ అది తగ్గుతూ వచ్చిందని కానీ ప్రస్తుతం మళ్ళీ ఆయుర్వేద వైద్య రంగానికి మంచి ఆదరణ లభిస్తుందని ఆయుర్‌మేఘా ఆస్పత్రి ఫౌండర్ చెన్నుబట్ల మూర్తి అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం12లో ఆయుర్‌మేఘ వార్షికోత్సవం సందర్భంగా ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇతర వైద్య రంగాల మాదిరిగానే ప్రస్తుతం ఆయుర్వేద వైద్యులు కూడా టెక్నాలజీని వాడుతున్నారని అత్యాధునిక వైద్య పరికరాల సహాయంతో సహజసిద్ధమైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. పాశ్చాత్య దేశాల్లో సైతం ప్రస్తుతం భారత దేశం ఆయుర్వేదానికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ఆయుర్వేదంతో లింక్ చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాధారణ వ్యాధులతో పాటు క్యాన్సర్, గుండె, మెదడు సంబంధిత వ్యాధులకు కూడా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని మందులు ఆయుర్వేదంలో లభిస్తున్నాయని, ఎంతో మందిని భయంకరమైన వ్యాధుల నుంచి సురక్షితులను చేస్తున్నామని తెలిపారు. ఆయుర్వేదంలోని 8 విభాగాల్లో అత్యున్నత వైద్య అందుతుందని అన్నారు. నగరంలో కూడా మోడ్రన్ తరహాలో మరిన్ని ఆయుర్వేద వెల్‌నెస్‌సెంటర్లు ఏర్పాటు చేయడం సంతోషించే విషయమని అన్నారు. దీనికి తోడు తాజాగా టెలీమెడిసన్ సేవలను కూడా తాము అందిస్తున్నామని ప్రతి రోగి డాటాను డేటా ఇంటిగ్రేటెడ్ ద్వారా నిక్షిప్తం చేస్తున్నామని అన్నారు. ప్రపంచంలోని ఏ దేశంలోని వ్యక్తి ఫోన్ చేసినా అక్కడ దగ్గరగా ఉండే ఆయుర్వేద వైద్యులు వారి సమస్యను పరిష్కరించేలా ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఆస్పత్రికి వచ్చిన రోగికి రెండు నిమిషాల్లోనే స్టెతస్కోప్‌తో గుండె పనితీరుతో పాటు 2డీ ఇకో రిపోర్ట్‌ను కూడా అందిస్తున్నామని బ్లడ్ ప్రెషర్, నాడీ స్పందనలు ఇలా ప్రతి విషయంలో టెక్నాలజీకి అనుసంధానం చేసి ఆయుర్వేద వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఫౌండర్ యామిని నాయర్, డాక్టర్ మునీబ్ అహ్మద్, ప్రేమ్ నాయర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-ఓయూ



మాణికేశ్వరి నగర్‌లో భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామని రిలే నిరాహార దీక్షలకు సోమవారం ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రెసిడెంట్ రాజు దర్శించి సంఘీభావం తెలిపారు. వారికి పక్షం ఆధ్వర్యంలో హాస్పిటల్ నిర్మాణానికి సహకరించాలని వినతి పత్రం అందజేశారు. 13వ రోజు నిరాహార దీక్షలో పాల్గొంటున్న మానికేశ్వరి నగర్ కంప్రెషర్ బండ్ల సంఘం వాళ్ళు దీక్ష లో కూర్చున్నారు రిలే నిరాహార దీక్ష లోకూర్చున్న సభ్యులు మాట్లాడుతూ. రేపు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఇళ్లను ముట్టడిస్తామని సంఘ అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్ హెచ్చరించారు,దీక్ష ఈరోజు 13వ రోజుకు చేరడం చేరినది అయినా ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే గాని స్థానిక ఎంపీ గాని ఇంతవరకు స్పందించలేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. త్వరగా ఎమ్మెల్యే ఎంపీలు స్పందించి ఈ సమస్యను తీర్చకపోతే ఖచ్చితంగా ఎమ్మెల్యే, ఎంపీల ఇల్లు ముట్టడించి మా నిరసన తెలుపుతామని శ్రీనివాస చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, శంకర్, రమేష్, మైసయ్య రవి, సంతోష్, శ్రీను, యాదగిరి వాసు, పాల్గొన్నారు.

బీ ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-చంద్రాయణగుట్ట



బి ఫార్మసీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఛత్రినక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివారిలా ఉన్నాయి ఛత్రినక పోలీస్ స్టేషన్ స్ఐ త్రిమూర్ వివరాల ప్రకారం ఉప్పుగూడ సాయి బాబానగర్‌కి చెందిన విష్ణుకు కుమార్తె ఏ.స్వప్న (20) గురుకుల్ హాస్టల్‌లో ఉంటూ బొడుప్పల్‌లోని జ్ఞాన జ్యోతి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో 3వ సంవత్సరం చదువుతుంది.ఈ నెల 14న సాయి బాబా నగర్ లోని తన నివాసానికి వచ్చింది. సోమవారం తెల్లవారుజామున ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్సై త్రిమూర్తులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. స్వప్న మృతికి గల కరణాలను దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండాలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు 6 నెలల వేతనాలు ఇవ్వాలని సోమవారం తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎస్ ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులు మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌గూడలో రెండు నెలలు, ఉద్దేమర్రి గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలు, లక్ష్మాపూర్‌లో నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. వేతనాల్లేకుండా కార్మికులు ఎలా బతకుతారని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్మిక శాఖ మంత్రి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదనీ, వెంటనే కార్మికులకు వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెరిగిన జీతం 30శాతం పీఆర్సీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వై అశోక్‌కు సన్మానం



నవతెలంగాణ-మేడ్చల్

ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై అశోక్ కు దళితుల అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల నగంలోని రవీంద్రభారతిలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వం కళారత్న అవార్డును ప్రధానం చేసింది. సోమవారం మేడ్చల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పరశురాం మాదిగ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఎన్ వై అశోక్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరుశురాం మాదిగ మాట్లాడుతూ నిరంతరం దళిత జాతి కోసం కష్టపడుతూ వారి అభివృద్ధికి కృషి చేస్తు న్నారని తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట ఉద్యమాన్ని తన భుజాలపై వేసుకుని ఆట పాటలతో నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలనర్సింహ, నల్ల బాలకృష్ణ, శివకుమార్, రామకృష్ణ, నరేందర్, కుండ భానుచందర్, మహేష్, నాగరాజు, ఎల్లం, రాజు, రవి, సుధాకర్, జర్జు, మల్లేష్, బాలకృష్ణ, లక్ష్మణ్, గిరి, జార్జి కిరణ్‌పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు అనుగుణంగా అభివృద్ధి

- మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-దుండిగల్

ప్రజా అవసరాలకు అనుగుణంగా.. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించే దిశగా పనిచేస్తున్నామని మంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి చౌరస్తా నుంచి బహదూర్‌పల్లి చౌరస్తా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. మంత్రి మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్ హాజరై శంకుస్థాపన చేశారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.25 కోట్లతో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న 100 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం దూలపల్లిలో అపర్ణ పామ్ గ్రూప్స్ సెప్టిక్ ట్యాంక్ నుంచి దూలపల్లి కల్వర్టు అశోక అలా మైసన్ వరకు రూ.2.88 కోట్లతో చేపడుతున్న ఆర్సీసీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ ప్రతిపాదించిన 25 కోట్ల నిధులను మంత్రి కేటీఆర్ మంజూరు చేసి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎన్‌డీపీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సుమారు రూ.4 కోట్లతో త్వరలోనే దూలపల్లి కల్వర్టు పనిని ప్రారంభిస్తామన్నారు. అపర్ణ పామ్ గ్రూప్స్‌లో సుమారు 10 కాలనీలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, అందు కు శాశ్వత పరిష్కారంగా నేడు పనులను ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని చెప్పారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రెండు నెలల్లో పనులు పూర్తి చేసేలా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, వైస్ చైర్మెన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు, పాక్స్ చైర్మెన్, డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లు అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంజాన్ పవిత్ర పర్వదినాన్ని ప్రతి ముస్లిం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఖైరతాబాద్ జోన్ ప్రేమ్‌నగర్ మజీద్ ఈ కుతుబ్ షాహీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సోమవారం గిఫ్ట్ ప్యాక్‌లను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడారు. రంజాన్ మాసంలో ఉపవాసం దీక్షతో భక్తిశ్రద్ధలతో అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగకు, క్రిస్మస్ వేడుకలకు, రంజాన్ పండుగకు, పేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రజలందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మజీద్ కమిటీ సభ్యులు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ 131వ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131వ డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్ర"లో భాగంగా 46వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా బాపునగర్ , వికాస్ సెక్షన్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి పాదయాత్ర చేస్తూ దాదాపు పూర్తి చేసిన అన్ని సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు తెలుసుకుని త్వరలోనే వాటిని పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, రమణారెడ్డి, శంకర్ ముదిరాజ్,



పోచయ్య, సుబ్బారావు, సుధాకర్ రెడ్డి, జగదీష్ గౌడ్, కృష్ణ, పెంటయ్య, నాని, దేవేందర్, ప్రభాకర్ రెడ్డి, మచెందర్, శ్రావ్య, వాణి, తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రంజాన్ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఎస్ఏసీ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి, కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతికి నెలవనీ, ఈ మాసంలో ఎక్కువగా వారు నిరుపేదలకు దానధర్మాలు చేస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.లోకనాథం మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిరుపేదగా ఉన్న ముస్లింలను ఒకరి ఒకరి ఆదుకుంటూ అందరూ సమానమే అనే విలువలను సమాజానికి అందిస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ముస్లిం విద్యార్థులందరూ కలిసి చేసిన నాట్య దృశ్య రూప ప్రదర్శనల ద్వారా రంజాన్ విశిష్టతను విద్యార్థులందరికీ తెలియజేశారు. కళాశాలలో విద్యార్థులందరూ కలిసి ఎస్ఏసి ఆధ్వర్యంలో వస్తురూపేనా, ధనరూపేనా, చందాలు వేసి అనాధాశ్రమాల విద్యార్థులను ఆదుకుంటున్నామని కళాశాల డీన్ డా.టియల్ రామ్ దాస్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె.త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఏ.మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, పలు విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌కు దళిత రత్న అవార్డు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సీహెచ్ ప్రశాంత్‌కు దళిత రత్న అవార్డును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా అందుకున్నారు. ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని దళిత జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన సందర్భంగా ఆయనకు ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన దళితులను, యువకులను చైతన్యం చేస్తూ దళిత జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రతి కాలనీ, ప్రతి బస్తీకి అందించాలని కోరారు. ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందనీ, సక్రమంగా నిర్వహిస్తూ మునుముందుకు తాగుతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక సలహాదారుడు కె.కిషన్ రావు, గౌరవ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, అధ్యక్షుడు గట్టు అశోక్, కోశాధికారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

లేక్‌వ్యూ బంజారా గార్డెన్‌లో ఇఫ్తార్

నవతెలంగాణ-బంజారాహిల్స్



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌లోనీ లేక్‌వ్యూ బంజారా గార్డెన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మైనార్టీ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

దేశ సంపదను అదానీకి అమ్ముతున్న మోడీ సర్కార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ సంపదనను అదానీకి అమ్ముతున్న మోదీ సర్కారుకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధ చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వెంకటేశ్, నగర సహాయ కార్యదర్శి కమతం యాదగిరి ప్రజలకు పిలుపునిచ్చారు. 'బీజేపీ హటావో దేశ బచావో' పేరుతో సీపీఐ రాష్ట్ర కమిటీ ప్రచారోద్యమం చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం ఆ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి బి.వెంకట్ స్వామిగౌడ్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి, సుందరయ్య పార్క్, తదితర ప్రాంతాల్లో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు ప్రజలు తెలిపేందుకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ తన



ఆప్తమిత్రుడు అదానీకి అప్పగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవవర్గం సహాయ కార్యదర్శి సురేందర్, సీహెచ్ శ్రీనివాస్, ఉపేందర్, రాములు, శేఖర్, రవి, రాజేందర్, ఆనంద్ పాల్గొన్నారు.

త్వరగా సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వీలైనంత తొందరలో సమస్యలను పరిష్కరించాలని, ఏ శాఖలో ఉన్న సమస్యలను ఆయా శాఖకు అప్పగించి ఎప్పటికప్పుడూ సమీక్షించాలని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అధికారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే విప్‌అరికెపూడి గాంధీ సూచనల మేరకు, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎమ్‌సీ, విద్యుత్, జలమండలి, పోలీసు శాఖ మరియు వివిధ ప్రభుత్వ అధికారులతో కలిసి నిర్వహించారు. కాలనీల కాంట్రాక్ట్ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్, ప్రజలతో వివిధ సమస్యలపై చర్చించారు. ఏ శాఖకు సంబంధించిన సమస్యలను ఆయా శాఖకు అప్పగించిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పలు సమస్యలను నిఖితపూర్వకంగా రాసి ఆయా విభాగాల అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఒహెచ్ మమత, జీహెచ్ఎమ్‌సీ సిబ్బంది , ఏఈ ఆశ, వినయ్ కాంత్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, ఏఈ శరత్ బాబు, చారి, జలమండలి సిబ్బంది నాగరాజు, సత్యనారాయణ, పోలీసు శాఖ సిబ్బంది పాండురంగ చారి, టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సాయి, ఎస్ఎఫ్ఏ రవికుమార్, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, కాలనీ అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూతాడి నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, వార్డు సభ్యులు పద్మావతి, సింగన్నగూడెం బిక్షపతి, కృష్ణవేణి, మాలోత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని వినాయకనగర్ పోచమ్మ గుడి సమీపంలో సోమవారం జెండా ఎగరవేసి అయోధ్యనగర్, బీరప్ప నగర్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి, గడప గడపకు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. కరపత్రాలు అందజేస్తూ.. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వంద్వనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణలో రూ.500 కే గ్యాస్ సిలిండర్, సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి రూ.5 లక్షల రుణం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేకు శ్రీనివాస్, నర్సింగ్, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, కిరణ్, మోహన్, రాజు, నర్సింహ, ఎండి ఆజాద్, గురుమూర్తి, శివ, రాహుల్, మహిళా నాయకులు పల్లవి, కృష్ణవేణి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసీ




నవతెలంగాణ-కూకట్‌పల్లి

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఆపరేషన్ కోసం ప్రభుత్వం నుంచి సహాయంగా రూ.2 లక్షల లెటర్‌ను గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు సోమవారం అందించారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెం చెందిన బోయిన రాజశేఖర్ కొంతకాలంగా కూకట్‌పల్లి భరత్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. రాజశేఖర్ తండ్రి బోయిన రాజయ్య బ్రెయిన్ ట్యూమర్‌తో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజయ్యకు ఆపరేషన్ చేయాలని డాక్టర్ సూచించడంతో.. రాజశేఖర్, అతని సోదరి కూకట్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావును కలిశారు. సహాయం చేయాలని కోరారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ.2 లక్షలు మంజూరు చేయించారు. ఆ లెటర్‌ని రాజశేఖర్‌కి కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు అందించారు.

అక్సామజీద్ ప్రారంభోత్సవానికి రండి

నవతెలంగాణ-దుండిగల్



అక్సా మజీద్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్‌రెడ్డిని 12వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డితో ముస్లిం మైనారిటీ సభ్యులు సోమవారం కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2లో ఈనెల 18వ తేదీన ఇఫ్తార్ విందు కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు. వారి వెంట మజీద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ మున్నా,వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్, ట్రెజరర్ బుర్హాన్, సెక్రటరీ ఎండీ ఇస్మాయిల్, జనరల్ సెక్రటరీ మెహబూబ్, ఫైజుద్దిన్, ఆర్గనైజర్ ఇస్మాయిల్, ఎండీ అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 12 ఆటలు
హైదరాబాద్ మంగళవారం 18 ఏప్రిల్ 2023

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X ముంబయి
వేదిక : ఉప్పల్
సమయం : రాత్రి 7.30
స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో..

హ్యాట్రిక్ కొట్టేదెవరు?

ఐపీఎల్16లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ ప్రస్థానం ఒకేలా సాగుతోంది!. తొలి రెండు మ్యాచుల్లో ఇరు జట్లు దారుణ పరాజయాలు చవిచూసింది. ఆ తర్వాత రెండు మ్యాచుల్లోనూ ప్రత్యర్థులపై సాధికారిక విజయాలు నమోదు చేశాయి. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లు ఇరు జట్లు గాడిలో పడేందుకు ఫామ్‌లోకి వచ్చారు. ఇప్పుడు హైదరాబాద్, ముంబయి హ్యాట్రిక్ విజయం ముంగిట నిలువగా.. ముఖాముఖి సమరానికి సిద్ధమయ్యాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఆతిథ్య సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబయి ఇండియన్స్ నేడు తలపడనుంది.

- విజయంపై ఇరు జట్ల ఫోకస్
- హైదరాబాద్, ముంబయి పోరు నేడు



నవతెలంగాణ-హైదరాబాద్

జోరు కొనసాగేనా..

సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తుంది. కెప్టెన్ ఎడెన్ మార్క్‌రామ్ సహా స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఫామ్‌లోకి వచ్చారు. స్పిన్నర్లపై మార్క్‌రామ్, పేసర్ల బ్రూక్ దంచికొట్టడంతో హైదరాబాద్ బ్యాటింగ్ కష్టాలు తీరిపోయాయి!. ఈ ఇద్దరు బ్యాటర్లకు తోడుగా మయాంక్ అగర్వాల్, రాహుల్ త్రిపాఠి, హెన్రిచ్ క్లాసెన్‌లు సైతం చెలరేగితే హైదరాబాద్‌కు తిరుగుండదు. టాప్ ఆర్డర్‌లో మయాంక్ అగర్వాల్ నిలకడగా నిరాశపరుస్తున్నాడు. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్‌లోనైనా అతడు పరుగులు రాబడుతాడని సన్‌రైజర్స్ శిబిరం ఆశిస్తోంది. బంతితో మార్కో జాన్సెన్, భువనేశ్వర్ కుమార్‌లు పేస్ బాధ్యతలు పంచుకుంటున్నారు. కానీ యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్ ధారాళంగా పరుగులు ఇవ్వటం ఆందోళన కలిగిస్తోంది. టి. నటరాజన్ నేడు తుది జట్టులో నిలిచే అవకాశం ఉంది. స్పిన్నర్ మయాంక్ మార్కండె, వాషింగ్టన్ సుందర్‌లు ముంబయి మాయ చేసేందుకు ఎదురు చూస్తున్నారు.

తిలక్‌పైనే చూపులు

తెలుగు తేజం తిలక్ వర్మపై నేడు ప్రత్యేక ఫోకస్. హైదరాబాదీ యువ క్రికెటర్ ముంబయి ఇండియన్స్ తరఫున నిలకడగా రాణిస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో ముంబయికి కీలకంగా మారాడు. సొంత మైదానంలో తిలక్ వర్మ ప్రదర్శనపై ఇక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై తిలక్ వర్మ స్పెషల్ ఇన్నింగ్స్ నమోదు చేస్తాడేమో చూడాలి. ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ సైతం తెలుగు వాడే కావటంతో.. నేడు తెలుగు రాష్ట్రాల ఐపీఎల్ జట్టుపై తెలుగు క్రికెటర్లు ధనాధన్ మోతకు సిద్ధమవుతున్నారని చెప్పవచ్చు!. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్‌లతో పాటు టిమ్ డెవిడ్, కామెరూన్ గ్రీన్‌లు కీలకం కానున్నారు. ఇక సఫారీ కవల సోదరులు మార్కో జాన్సెన్ (హైదరాబాద్), డ్యుయన్ జాన్సెన్ (ముంబయి) నేడు పేస్ పోరుకు సై అంటున్నారు.

చెన్నైలో ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ

2008 తర్వాత ఇదే తొలిసారి

చెన్నై: ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీకి చెన్నై వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని హాకీ ఇండియా(హెచ్ఐ) సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దీంతో 15ఏళ్ల తర్వాత ఓ అంతర్జాతీయ హాకీ టోర్నీకి చెన్నై ఆతిథ్యమివ్వనుండగా.. చివరిసారిగా 2008లో ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. ప్రభుజ్యోతి సింగ్, రాజ్‌పాల్ సింగ్ మరియు శివేంద్రసింగ్ త్రయం ఆతిథ్య హోదాలో దుర్భేధ్యఫామ్‌తో ఆకట్టుకుంది. మొత్తం ఏడు మ్యాచుల్లో 55గోల్స్ చేయడంతో పాటు ఫైనల్లో దక్షిణ కొరియాపై 7-2గోల్స్ తేడాతో గెలిచి టైటిల్ విజేతగా నిలిచింది. అప్పట్లో బెల్జియం పటిష్టజట్టుగా మారలేదు. ఆ తర్వాత చెన్నై వేదికగా జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 4-1తో ఆ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఇప్పటివరకు చెన్నై వేదికలో అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లు జరిగిన సందర్భాలు లేవు. ఆ తర్వాత న్యూఢిల్లీ, ఒడిషాలకు మారింది. ఆతిథ్య భారత్‌తోపాటు జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, చైనా, పాకిస్తాన్‌లు బరిలోకి దిగనుండగా.. టోర్నీ ఆగస్టు 3నుంచి 13వరకు చెన్నైలోని మేయర్ రాధాకృష్ణన్ హాకీ స్టేడియంలో జరగనుంది.



చెన్నై సూపర్ హిట్

చిన్నస్వామిలో చెన్నై సూపర్‌కింగ్స్ చెలరేగింది. డెవాన్ కాన్వే (83), శివం దూబె (52) అర్థ సెంచరీలతో బెంగళూర్ బౌలర్లపై విరుచుకుపడగా చెన్నై సూపర్‌కింగ్స్ 226/6 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారీ ఛేదనలో గ్లెన్ మాక్స్‌వెల్ (76), డుప్లెసిస్ (62) దంచికొట్టినా.. బెంగళూర్‌పై చెన్నై 8 పరుగుల తేడాతో విజయం సాధించింది.

- బెంగళూర్‌పై ధోనీసేన గెలుపు
- మాక్స్‌వెల్, డుప్లెసిస్ పోరాటం వృథా

కాన్వే, శివం దూబె అర్థ సెంచరీలు



నవతెలంగాణ-బెంగళూర్

సొంతగడ్డపై బెంగళూర్‌కు మరో ఓటమి. 229 పరుగుల రికార్డు ఛేదనలో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ పోరాడి ఓడింది. గ్లెన్ మాక్స్‌వెల్ (76, 36 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సులు), డుప్లెసిస్ (62, 33 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు) ధనాధన్ మోత మోగించినా.. ఆ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 218 పరుగులే చేసింది. 8 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. విరాట్ కోహ్లి (6), మహిపాల్ (0), షాబాజ్ (12) నిరాశపరిచారు. దినేశ్ కార్తీక్ (28, 14 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) చివరి వరకు వికెట్ కాపాడుకోలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 228 పరుగుల భారీ స్కోరు చేసింది. డెవాన్ కాన్వే (83, 45 బంతుల్లో 6 ఫోర్లు 6 సిక్స్‌లు), శివం దూబె (52, 27 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. అజింక్య రహానె (37, 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), మోయిన్ అలీ (19 నాటౌట్, 9 బంతుల్లో 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో మెరిశారు.



కాన్వే, దూబె ధనాధన్ : టాస్ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పవర్‌ప్లే ఆరంభంలోనే ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ (3) వికెట్ పడగొట్టిన బెంగళూర్.. మంచి బ్రేక్ సాధించింది. కానీ చెన్నై సూపర్‌కింగ్స్ ఓపెనర్ వికెట్‌తో వెనకడుగు వేయలేదు. ఓపెనర్ డెవాన్ కాన్వే (83)తో కలిసి నం.3 బ్యాటర్ అజింక్య రహానె (37) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఆరంభంలో డెవాన్ కాన్వే కాస్త నెమ్మదించినా.. అజింక్య రహానె ఎదురుదాడి చేశాడు. మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో రన్‌రేట్‌ను పెంచాడు. పవర్‌ప్లే అనంతరం చెన్నై సూపర్‌కింగ్స్ 53/1తో మెరుగైన స్థితిలో నిలిచింది. కాన్వే, రహానె జోడీ రెండో వికెట్‌కు వేగంగా 74 పరుగులు జోడించింది. ప్రథమార్థంలో సూపర్‌కింగ్స్ భారీ స్కోరుకు గట్టి పునాది వేసింది. రహానె నిష్క్రమించినా.. శివం దూబె (52) ఇన్నింగ్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. రెండు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 32 బంతుల్లోనే డెవాన్ కాన్వే అర్థ సెంచరీ సాధించగా.. రెండు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 25 బంతుల్లోనే శివం దూబె అర్థ సెంచరీ కొట్టాడు. కాన్వే, దూబె జోడీ మూడో వికెట్‌కు 80 పరుగులు జోడించింది. చివరి ఓవర్లలో అంబటి రాయుడు (14, 6 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), మోయిన్ అలీ (19 నాటౌట్, 9 బంతుల్లో 2 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (10, 8 బంతుల్లో 1 సిక్స్) మెరిశారు. ఇన్నింగ్స్ 20వ ఓవర్లో హర్షల్ పటేల్ రెండు హై నోబాల్స్ సంధించటంతో.. ఆ ఓవర్లో చివరి నాలుగు బంతులను మాక్స్‌వెల్ పూర్తి చేశాడు.

స్కోరు వివరాలు :

చెన్నై సూపర్‌కింగ్స్ : 228/6 (డెవాన్ కాన్వే 83, శివం దూబె 52, సిరాజ్ 1/30, హసరంగ 1/21)

రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ : 218/8 (మాక్స్‌వెల్ 76, డుప్లెసిస్ 62, పతీరణ 2/42, తుషార్ 3/42)

శ్రీలంక భారీస్కోర్

- ఐర్లాండ్ 117/7



గాలే: రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఐర్లాండ్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టు పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక జట్టు తొలి 6వికెట్ల నష్టానికి 591పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. కెప్టెన్ కరుణరత్నే(179), కుశాల్ మెండీస్(140), ఛండీమాల్(102), సమరవిక్రమ(104) సెంచరీలతో కదం తొక్కారు. ఐర్లాండ్ బౌలర్లు క్యాంపెర్‌కు రెండు, మార్క్ అడైర్, మెక్‌బ్రినే, వైట్, డాక్రెల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 7వికెట్ల నష్టానికి 117పరుగులు చేసింది. మెక్‌కొల్లామ్(35), టెక్టర్(34) టాప్ స్కోరర్స్. సోమవారం ఆట ముగిసే సమయానికి టక్కర్(21), మెక్‌రబినే(5) క్రీజ్‌లో ఉన్నారు. ప్రభాత్ జయసూరియకు ఐదు, ఫెర్నాండోకు రెండు వికెట్లు దక్కాయి.

ప్రమోద్ - సుకాంత్‌కు స్వర్ణం

- పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్



బ్రెసిలియ(బ్రెజిల్): ఇక్కడ జరుగుతున్న పారా బాడ్మింటన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. పురుషుల డబుల్స్ ఫైనల్లో పారా ఒలింపిక్స్ ఛాంపియన్ ప్రమోద్ భగత్(ఎస్ఎల్-3)-సుకాంత్ కదమ్(ఎస్ఎల్-4) జోడీ 22-20, 21-19తో కొరియాకు చెందిన జో డోంగ్-షిన్ క్యుంగ్‌లపై గెలిచారు. ఇక సింగిల్స్‌లో ప్రమోద్(ఎస్ఎల్-3)లో ఫైనల్లో 12-21, 13-21తో భారత్‌కే చెందిన నితేష్ చేతిలో ఓడి రజిత పతకానికే పరిమితమయ్యాడు.

రూ.78.90కోట్లు మాఫీ: బిసిసిఐ



ముంబయి: స్టార్ ఇండియాకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) రూ.78.90కోట్ల రుణమాఫీ చేసింది. 2018-2023 మార్చి 31వరకు ఐదేళ్ల కాలానికి స్వదేశంలో జరిగే దేశవాళీ టోర్నీలకు సంబంధించి బిసిసిఐ-స్టార్ మధ్య మీడియా ఒప్పందం ప్రకారం మొత్తం 103 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. కానీ బిసిసిఐ 102 మ్యాచ్‌లను మాత్రమే నిర్వహించగలిగింది. దీంతో ఒక్క మ్యాచ్ తగ్గింపుకు గాను స్టార్ మాఫీని కోరడంతో ఆ మ్యాచ్ ఫీజుకు సంబంధించి 78.90కోట్లను బిసిసిఐ మాఫీ చేసింది. 2018-2023 మార్చి 31వరకు స్వదేశంలో జరిగే క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి స్టార్ 6,138.1కోట్లకు బిసిసిఐతో ఒప్పందం కుదుర్చుకుంది.



టీజీ విశ్వప్రసాద్

లక్ష్యం, లౌక్యం స్థాయిలోనే రామబాణం హిట్ ఖాయం

'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ సినిమాల తరువాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న చిత్రం 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 5న ఈ చిత్రం భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సోమవారం నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

దర్శకుడు శ్రీవాస్ ఈ కథ చెప్పినప్పుడు ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని ఫీలయ్యాను. 'లక్ష్యం, లౌక్యం' తర్వాత గోపీచంద్-శ్రీవాస్ కాంబోలోవస్తున్న సినిమా కావడంతో అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. వాటిని అందుకునేలా ఉంటుంది. బ్రదర్ సెంటిమెంట్ మీద రన్ అయ్యే సినిమా ఇది. 'లక్ష్యం, లౌక్యం' మాదిరిగానే యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ సెంటిమెట్ కూడా ఉంటుంది.

ఈ సినిమా కోసం కొన్ని టైటిల్స్‌ని పరిశీలించాం. హీరో బాలకృష్ణగారు 'రామబాణం' టైటిల్‌ని సూచించారు. ఇది అన్నదమ్ముల కథ కావడంతో, టైటిల్ సరిగ్గా సరిపోతుందన్న ఉద్దేశ్యంతో ఆ టైటిల్‌నే ఖరారు చేశాం. సినిమా అవుట్ పుట్ పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. ఒక్కమాటలో చెప్పాలంటే 'లక్ష్యం', 'లౌక్యం' స్థాయిలోనే హిట్ ఖాయం.

గోపీచంద్, జగపతిబాబు గురించి వేరే చెప్పక్కర్లేదు. ఈ సినిమాతో మరోమారు హిట్ బ్రదర్స్‌గా నిలుస్తారు. ఇందులో ఖుష్బూ పాత్ర చాలా బాగుంటుంది. దర్శకుడు శ్రీవాస్ ఎంతో అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆయనకి ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుంది. మా సంస్థ నుంచి మరో హిట్ సినిమా రాబోతోందనే నమ్మకంతో మేమంతా ఉన్నాం.

మా అబ్బాయి వ్యాపారం చూసుకుంటున్నాడు. మా అమ్మాయికి మాత్రం సినిమాపై ఆసక్తి ఉంది. ప్రస్తుతం శర్వానంద్‌తో చేస్తున్న ఒక సినిమాలో ఆమె ప్రమేయం ఉంది. వెన్నెల కిషోర్ హోస్ట్‌గా 'అలా మొదలైంది' షో మంచి ఆదరణ పొందుతోంది. మా సంస్థ ప్రారంభంలోనే టీవీ రంగంలోకి పెట్టి, ఈటీవీలో మూడు సంవత్సరాల పాటు 'పాడుతా తీయగా' కార్యక్రమం చేసింది. అప్పటి నుంచే టీవీ షోలపై ఆసక్తి ఉంది. ఇప్పుడు మళ్లీ కొత్తగా ప్రయాణం మొదలుపెట్టాం. సినిమానే నాకు స్ఫూర్తి. ఇతర నిర్మాణ సంస్థల కంటే ప్రత్యేకతను చాటుకోవడమే మా లక్ష్యం.

ఒకేసారి 3 సినిమాలు

రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ ప్రై.లి. ప్రొడక్షన్ హౌస్ నిర్మించబోయే మూడు సినిమాల పూజా కార్యక్రమాలు సోమవారం రామానాయుడు స్టూడియోస్‌లో జరిగాయి. రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ కథతో ప్రొడక్షన్ నెం.1గా తెరకెక్కిస్తున్న సినిమా 'సోషల్ వర్కర్స్'. ప్రసాద్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో ఎనిమిది మంది హీరోయిన్లు ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. మహేందర్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ మిత్ర మూవీస్ భాగస్వామ్యంతో నిర్మిస్తున్న సినిమా 'కోబలి'. ఇందులో మిత్ర ప్రధాన పాత్రధారి అంతేకాదు ఈ చిత్రానికి సహ నిర్మాత. ఈ సినిమాల పూజా కార్యక్రమాలు అనంతరం ముహూర్తపు సన్నివేశానికి బాబు మోహన్ క్లాప్ ఇచ్చారు. ఈ రెండు సినిమాలతో పాటు 'హ్యాపీ విమెన్స్ డే' సినిమాను రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ సంస్థ ప్రకటించింది. 'దైవశక్తికి, క్షుద్రశక్తికి మధ్య జరిగే యుద్ధంతో తీస్తున్న చిత్రం 'కోబలి'. మే లేదా జూన్ నెలలో తూర్పు గోదావరి జిల్లాలో చిత్రీకరణ చేస్తాం. సినిమా ఇండస్ట్రీ నేపథ్యంలో 'సోషల్ వర్కర్స్' కథ ఉంటుంది. ఎనిమిది మంది హీరోయిన్లు ఉంటారు' అని రెడ్డీస్ మల్టీప్లెక్స్ మూవీస్ అధినేత విజయ్ రెడ్డి చెప్పారు.




విజయ్ రెడ్డి, మిత్ర, బాబు మోహన్

నవచిత్రం

కేజీఎఫ్ కార్మికుల కోసం..

విక్రమ్ తాజాగా నటిస్తున్న సినిమా 'తంగలాన్'. పా.రంజిత్ దర్శకుడు. విక్రమ్ బర్త్ డే స్పెషల్‌గా ఈ సినిమా నుంచి ఓ మేకింగ్ వీడియో గ్లింప్స్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. కోలార్ గోల్డ్ ఫీల్డ్(కేజీఎఫ్) నేపథ్యంలో కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా.. కంప్లీట్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రంజిత్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ కోసం విక్రమ్ ఇంతకు ముందెప్పుడూ కనిపించని గెటప్‌లో కనిపిస్తున్నారు. ఈ తరహా చిత్రాల్లో విక్రమ్ ఎప్పుడూ ది బెస్ట్ ఇస్తారని వేరే చెప్పక్కర్లేదు. అది మరోసారి ఈ సినిమాతో నిరూపితం కానుంది. పాన్ ఇండియా సినిమాగా బహుభాషల్లో విడుదల కాబోతున్న ఈ చిత్రంలో విక్రమ్‌తో పాటు ఫీమేల్ లీడ్స్‌లో పార్వతి, మాళవిక మోహనన్ నటిస్తుండగా, ఓ కీలక పాత్ర కోసం హాలీవుడ్ నటుడు డేనియల్ కాల్టాగిరోన్‌ను ఎంపిక చేశారు. పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై, ప్రీతికరణ్, ముత్తుకుమార్‌తో పాటు అనేకమంది ఇతర ప్రముఖులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ - కె.ఇ. జ్ఞానవేల్ రాజా, పా.రంజిత్ యొక్క నీలం ప్రొడక్షన్స్, యాపీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి.



విక్రమ్



సిద్ధార్థ్, దివ్యాంశ కౌశిక్

ప్రేమ ఉందా ?

సిద్ధార్థ్ 'టక్కర్' సినిమాతో అలరించ బోతున్నారు. కార్తీక్ జి. క్రిష్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. దివ్యాంశ కౌశిక్ కథానాయిక. మే 26న తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో థియేటర్లలో ఈ చిత్రం విడుదల కానుంది. సోమవారం సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా 'టక్కర్' మూవీ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ టీజర్ ఎంతగానో ఆకట్టుకుంటోంది. అసలు ప్రేమ అనేదే లేదని నమ్మే యువతికి ఓ యువకుడు దగ్గరవ్వడం, ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో రూపొందిన టీజర్ ఆసక్తికరంగా సాగింది.



బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, సుకుమార్, సాయిధరమ్ తేజ్, సంయుక్త మీనన్, కార్తీక్‌దండు, బాపినీడు

ఎన్నిసార్లు చూసినా.. కొత్తగా ఉండే సినిమా


సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. సంయుక్తమీనన్ కథానాయిక. కార్తీక్ దండు దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి.సమర్పణలో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుకుమార్ ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే అందించారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈనెల 21న ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సీఆర్ రెడ్డి కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ,' ఈనెల 21న రాబోతున్న ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. మిమ్మల్ని అలరించాలని ఈ సినిమా చేశాం. తేజ్ నీ కోసం మంచి కథ పంపిస్తాను విను అని సుకుమార్ అన్నారు. మంచి లవ్ స్టోరీ పంపిస్తారని అనుకున్నాను. కానీ భయపెట్టే కథను పంపించారు. అసలే హర్రర్ సినిమా అంటే నాకు భయం. అద్భుతంగా నెరెట్ చేశాడు కార్తిక్. అలాగే సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు. మా నిర్మాతలు నాకు అండగా నిలబడ్డారు. శ్యాం లైటింగ్ అద్భుతంగా ఉంది. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర సెట్‌లు చూస్తే ఆడియెన్స్ భయపడతారు. అజనీష్ ఆర్ఆర్ అద్భుతంగా ఉంది' అని తెలిపారు.

'దర్శకుడు కార్తీక్ లైఫ్ చాలా క్రిటికల్ కండీషన్‌లో నా వద్దకు వచ్చాడు. మెడికల్ ప్రాబ్లం నుంచి బయట పడి.. ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు. స్టెరాయిడ్స్ ఎక్కితే గానీ కార్తీక్ ప్లేట్ లెట్స్ పెరగవు. అయినప్పటికీ ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. ఇండస్ట్రీలో మంచి దర్శకుడు అవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తేజ్‌కి నటుడిగానూ పునర్జన్మలాంటిది' అని దర్శకుడు సుకుమార్ అన్నారు.

నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, 'ఇదే గ్రౌండ్‌లో ఆటలు ఆడాం. నేను ఇక్కడే చదువుకున్నాను. సుకుమార్‌తో కలిసి ఈ సినిమాను నిర్మించడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. ఇది మంచి చిత్రం అవుతుంది' అని చెప్పారు. డైరెక్టర్ కార్తిక్ దండు మాట్లాడుతూ, 'ఎన్టీఆర్ వాయిస్ వల్ల ఈ సినిమాకు పవర్ వచ్చింది. సినిమా టీజర్‌ను చూసి పవర్ స్టార్ మెచ్చుకున్నారు. సుకుమార్ ఈ కథ విని.. స్క్రీన్ ప్లే చేస్తాను, ప్రొడ్యూస్ చేస్తాను అని అన్నారు. అయితే ఇంకా పెద్ద స్థాయిలో సినిమాను తీయాలని బీవీఎస్ఎన్ ప్రసాద్‌కి చెప్పారు. సాయితేజ్‌కి ఈ సినిమా కెరీర్ పాథ్ బ్రేకింగ్ సినిమా అవుతుంది. ఈ సినిమాను ఇంత గొప్పగా నిర్మించిన బాపీ, ప్రసాద్‌కి థ్యాంక్స్. ఇందులో నటీనటులు కాకుండా నేను సృష్టించిన పాత్రలే కనిపిస్తాయి. నాకు హర్రర్ సినిమాలంటే ఇష్టం. నేను ఈ సినిమాతో హర్రర్ జోనర్ రుణం తీర్చుకున్నాను' అని తెలిపారు.

800.. ముత్తయ్య మురళీధరన్ జీవితం

16 అరుదైన ప్రపంచ రికార్డులతో వరల్డ్ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న లెజెండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్. ఈ స్పిన్ మాంత్రికుడు 2002లో విస్డెన్స్ క్రికెటర్స్ అల్మానాక్‌తో అత్యుత్తమ టెస్ట్ మ్యాచ్ బౌలర్‌గా పేరు పొందారు. 2017లో ఐసిసి క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించిన మొదటి శ్రీలంక క్రికెటర్ కూడా. ఈ లెజెండరీ స్పిన్నర్‌పై రూపొందుతున్న బయోపిక్ '800'. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ఎం.ఎస్. శ్రీపతి. స్లమ్‌డాగ్ మిలియనీర్ మధుర్ మిట్టల్ స్పిన్ మాంత్రికుడి పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. కెరీర్‌లో 800 టెస్ట్ వికెట్స్ తీసిన ఏకైక ఆఫ్ స్పిన్నర్ బౌలర్‌గా అరుదైన రికార్డు మురళీధరన్ ఖాతాలో ఉంది. అందుకే ఈ చిత్రానికి '800' అనే టైటిల్‌ను పెట్టారు. సోమవారం మురళీధరన్ పుట్టినరోజు. ఆయనకు బర్త్‌డే కానుకగా మేకర్స్ స్టంప్స్‌తో ఉన్న పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ స్పోర్ట్స్ డ్రామా సివిల్ వార్ నడుమ మురళీధరన్ చేసిన ప్రయాణానికి ప్రతిబింబంగా ఉంటుంది.



మధుర్ మిట్టల్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.